ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM గుంటూరు : fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
7-8-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 188 పేజీలు: 12 వెల: 6.50

**నీట్‌లో పెన్, పేపర్‌కు స్వస్తి!: కేంద్రం కసరత్తు**

**తెహల్కా మాజీ ఎడిటర్ తేజ్‌పాల్‌కు పదేళ్ల జైలు**

9లో

# అమరావతిలో ట్విన్ టవర్స్

**ఒక్కొక్కటి 47 అంతస్తులతో నిర్మాణం**

**పాదచారుల భద్రత పాలసీకి కేబినెట్ ఆమోదం**

**విశాఖ వెలంపేట మురికివాడవాసులకు కొత్త భవనాలు**

**గోదావరి పుష్కరఘాట్‌లకు రూ. 210 కోట్లు**

**సిఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు**



గురువారం అమరావతిలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్రమంత్రివర్గ సమావేశం దృశ్యం

**విజయవాడ.ఆగస్టు 6,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి నిర్మాణం, పారిశ్రామికాభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన భేటీలో 34 అజెండా అంశాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ యాక్ట్-2026, ఎపి పిపిపి పాలసీ2026 ముసాయిదాలను ఆమోదించింది. ఎపి దిశా బిల్లు- 2019, ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు-2024లను ఉపసంహరించి, కొత్త కఠినచట్టాలను తీసుకురావాలని నిర్ణయించింది. విశాఖ వెలంపేట మురికివాడ పేదలకు 28కోట్ల 44 లక్షలతో బహుళ అంతస్తుల భవనాలను మంజూరుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది .రాజధాని అమరావతి పునర్నిర్మాణంలో భాగంగా అమరావతి క్వాంటమ్‌వ్యాలీ ట్విన్‌టవర్స్ పనులను రూ. వేయి కోట్లతో ఎల్ అండ్ టీ సంస్థకు అప్పగించి రుణం సమీకరించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అసెంబ్లీ, హైకోర్టు అదనపు డిజైన్ల వ్యయాన్ని 206 కోట్లకు పెంచుతూ సవరించిన అనుమతులు మంజూరుచేశారు. రైతుల యాన్యుటీ చెల్లింపుల కోసం తీసుకున్న 300 కోట్ల రుణానికి, అమరావతి ఐ ప్రాజెక్టు రీటెండర్లకు పచ్చజెండా ఊపారు. వైకుంఠపురం ఇనాం భూముల వివాదాన్ని 122 కోట్లరూపాయల పరిహారంతో శాశ్వతంగా పరిష్కరించేలా నిర్ణయం తీసుకున్నారు. కుప్పం ఎయిర్‌పోర్ట్ బాధితులకు ఎకరాకు 12 లక్షల 44వేల రూపాయల పరిహారం, >>2

**17 నుంచి 4 రోజులు అసెంబ్లీ సమావేశాలు** 2లో



## స్థానిక ఎన్నికలకు సమాయత్తం కండి

**మంత్రి లోకేష్ పిలుపు**

**మెజారిటీ స్థానాలు కూటమికే రావాలి: మంత్రి**

**విజయవాడ, ఆగస్టు6, ప్రభాతవార్తప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని మంత్రులకు విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. గురువారం కేబినెట్ సమావేశానికి ముందు మంత్రులతో లోకేష్ బ్రేక్ ఫాస్ట్ సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల్లో మెజారిటీ స్థానాలను కూటమి అభ్యర్థులు కైవసం చేసుకోవాలన్నారు. ఈ ఎన్నికలు అనుకున్న సమయానికే జరుగుతాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసం, కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టిన తీరును అందరికీ తెలియాలని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసం, దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థను కూటమి ప్రభుత్వం ఎంతగా శ్రమించి గాడిలో పెట్టిందో ప్రజలకు వివరించాలని లోకేష్ స్పష్టం చేశారు. 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంట్లో కనీసం 3 నిమిషాల సమయం గడిపి, ప్రభుత్వం అందిస్తున్న లబ్ధిని వివరిస్తూ కుటుంబాలతో ఎమోషనల్ బాండింగ్ ఏర్పరుచుకోవాలని మార్గనిర్దేశం చేశారు. సర్ డ్రాఫ్ట్ నివేదిక వచ్చాక అర్హులెవరైనా ఓట్లు కోల్పోయి ఉంటే తిరిగి చేర్పించడంపై నేతలు దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీలో చర్చించాల్సిన అంశాలపై లోకేష్ వద్ద మంత్రులు చర్చించారు. ఎల్‌నినో పరిస్థితులను ప్రజలకు అసెంబ్లీ వేదికగా వివరిద్దామని మంత్రి తెలిపారు. జలాశయాల్లోకి వరద రావడం కాస్త ఊరటనిచ్చే అంశమని చెప్పుకొచ్చారు. తొలి ప్రాధాన్యం తాగునీరు, ద్వితీయ ప్రాధాన్యం పశుగ్రాసానికి ఇవ్వాలని సూచించారు. ప్రజా సమస్యలపై చర్చించి పరిష్కారానికి అసెంబ్లీని వేదిక చేసుకుందామని మంత్రులకు లోకేష్ వివరించారు. >>2

# చేనేతకు మరింత చేయూత

● 'నేతన్నల సేవలో' కింద ఒక్కో కుటుంబానికి రూ. 25 వేలు ● రూ. 179 కోట్లతో 71,536 చేనేత కుటుంబాలకు లబ్ధి ● నేడు చీరాలలో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం

**విజయవాడ, ఆగస్టు 6, ప్రభాతవార్తప్రతినిధి:** నేతన్నల కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఇప్పటికే ఉచిత విద్యుత్, రాయితీలు, 50 యేళ్లకే పింఛన్ అందిస్తూ దన్నుగా ప్రభుత్వం ఉంటోంది. ఈ క్రమంలో తాజాగా వారి సంక్షేమానికి మరో అడుగు ముందుకేసింది. నేతన్న సేవలో పథకం కింద ఒక్కో చేనేత కుటుంబానికి రూ.25 వేల చొప్పున ప్రభుత్వం జమ చేయనుంది. 7వ తేదీన '12వ జాతీయ చేనేత దినోత్సవం'ను పురస్కరించుకుని 'నేతన్న సేవలో' పథకాన్ని సిఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. ఈ పథకంలో భాగంగా అర్హత కలిగిన ప్రతి నేతన్న కుటుంబానికి రూ.25 వేల సాయం దక్కనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 71,536 కుటుంబాలకు రూ.179 కోట్లను ప్రభుత్వం అందించనుంది. మేనిఫెస్టోలో హామీ ఇవ్వకపోయినా చేనేతల సంక్షేమాన్ని, వృత్తి వారసత్వాన్ని పరిరక్షించే లక్ష్యంతో సర్కారు సాయం అందిస్తోంది.

**చేనేత రంగం బలోపేతం దిశగా....**

తాజాగా ప్రవేశపెడుతోన్న నేతన్న సేవలో పథకమే కాకుండా ఇప్పటికే అనేక విధాలుగా ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తోంది. చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌కు 500 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తోంది. దీంతో 62,541 చేనేత కుటుంబాలు, 10,032 పవర్‌లూమ్ యూనిట్లకు ప్రయోజనం కల్పిస్తోంది. దీనికి యేటా రూ.150 కోట్లు ఖర్చు కానుంది. అంతేకాకుండా 50 ఏళ్లు నిండిన 85 వేల మంది చేనేతలకు రూ.4 వేల చొప్పున యేడాదికి రూ.420 కోట్లు ఖర్చు చేస్తోంది. 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ ద్వారా రూ.79 కోట్లు అందించింది. ఉప్పాడలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు, మంగళగిరిలో హ్యాండ్లూమ్ పార్కుతో పాటు అమరావతిలోని శాఖమూరులో చేనేత, హస్తకళల మ్యూజియం కూడా ఏర్పాటు చేస్తోంది. విశాఖపట్నంలో రూ.4,200 కోట్ల పెట్టుబడితో సుస్థిర టెక్స్‌టైల్ రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు కానుంది.

ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం చీరాల నియోజకవర్గంలో పర్య >>2



రాట్నం వడుకుతున్న సిఎం చంద్రబాబు

# పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుకు బ్రేక్!

**పర్యావరణ అనుమతుల ప్రతిపాదన వెనక్కి!**

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతిపాదించిన పోలవరం - బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం కొర్రీ పెట్టింది. ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణ అనుమతుల ప్రతిపాదనను కేంద్ర పర్యావరణ, అడవులు, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వెనక్కి పంపింది. ఈ విషయాన్ని కేంద్ర పర్యావరణ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ లిఖిత పూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు. కేంద్ర పర్యావరణ శాఖలోని ఎన్విరాన్‌మెంట్ అసెస్‌మెంట్ కమిటీ (ఇఎసి) నివేదికల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. 1980 గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ తీర్పుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన, నీటి వినియోగ ప్రతిపాదనలు విరుద్ధంగా ఉన్నాయనే అభ్యంతరాలు వచ్చినట్లు వెల్లడించారు. అలాగే తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రయోజనాలపై ప్రభావం పడే అవకాశం ఉందనే అంశాన్ని కూడా ఇఎసి పరిగణనలోకి >>2




## సుప్రీంకోర్టు, ఇడి ఢిల్లీ పోలీసు పేరిట భారీ సైబర్ మోసం

**రూ. 1.43 కోట్లు కొట్టేసిన మోసగాళ్లు**

**మచిలీపట్నం / విజయవాడ, ఆగస్టు 6 (ప్రభాతవార్త):** కృష్ణా జిల్లాలో భారీ సైబర్ మోసం వెలుగుచూసింది.ఢిల్లీ పోలీసు, ఈడీ అధికారులు, సుప్రీంకోర్టు పేర్లను ఉపయోగించి ఓ మహిళను భయభ్రాంతులకు గురిచేసిన సైబర్ నేరగాళ్లు ఆమె నుంచి రూ.1.43 కోట్లకు పైగా కాజేశారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. గురువారం మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ శ్రీనివాస్ కేసు వివరాలు తెలిపారు. మచిలీపట్నంలోని పరాసుపేటకు చెందిన వెంపటి అలవేలు మంగమ్మకు జూన్ 10న గుర్తు తెలియని వ్యక్తుల నుంచి ఫోన్ వచ్చింది. ఆమె పేరుతో మనీ లాండరింగ్ కేసు నమోదైందని, ఢిల్లీలోని కెనరా బ్యాంకు ఖాతా ద్వారా అక్రమ లావాదేవీలు జరిగాయని, ఆమెపై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ అయిందని నమ్మించారు. తర్వాత వాట్సాప్ వీడియో కాల్స్ ద్వారా సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోందని చెబుతూ, న్యాయమూర్తి >>2

**అమెరికా వీసా మరింత కఠినం**

**ఎయిర్ పోర్టుల్లోనే అదుపులోకి తీసుకొంటున్న యుఎస్ ఐసి అధికారులు** 2లో




గురువారం విజయవాడలో జరిగిన ప్రభుత్వ ఆయుర్వేద, హోమియో, యునాని, సిద్ధ వైద్యుల రాష్ట్ర స్థాయి సదస్సులో ప్రసంగిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

## రూ.210 కోట్లతో ధర్మవరం, పిఠాపురంలో ఆయుర్వేద వైద్య కళాశాలలు

**ప్రొద్దుటూరులో యునాని కళాశాల ఏర్పాటుకు స్థల సేకరణ పూర్తి**

**వైద్యుల సదస్సులో మంత్రి సత్యకుమార్ యాదవ్**

**విజయవాడ,ఆగస్టు 6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆయుష్ వైద్య సేవల విస్తృతికి అత్యంత ప్రాధాన్యత నిస్తున్నామని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. ఈ క్రమంలోనే ఆయుష్ సేవల అభివృద్ధి కోసం 2026- 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.257 కోట్లు మంజూరు చేయాలని వార్షిక ప్రణాళిక కింద నేషన్ ఆయుష్ మిషన్‌కు ప్రతిపాదన పంపించామని తెలిపారు. అలాగే వైద్యారోగ్య శాఖలో మాదిరిగానే ఆయుష్, ఫుడ్ సేఫ్టీ శాఖల్లో జీరో వేకేన్సీ కింద నియామకాలు >>2

## రాజమండ్రిలో దారుణం యువ వైద్యురాలిపై దూసుకెళ్లిన కారు

**డాక్టర్ ప్రియాంక బ్రెయిన్‌డెడ్, మెడికోల ఆగ్రహం**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, ఆగస్టు6,ప్రభాతవార్త:** తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి నగరంలో యువ వైద్యురాలిపై కారు దూసుకెళ్లిన ఘటన తీవ్ర సంచలనం రేపింది. ఇద్దరు యువకులు మద్యం మత్తులో నిర్లక్ష్యంతో కారు నడపడంతో ఓయువ వైద్యురాలు బలైంది. ఆసమయంలో మధ్యంమత్తులో ఆయువకులున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. స్థానిక ఎవి అప్పారావు రోడ్డులోని ప్రసాదిత్యా మాల్ వద్ద జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు జిఎస్‌ఎల్ మెడికల్ కాలేజీలో డెర్మటాలజీ పీజీ చదువుతున్న 28 యేళ్ల డాక్టర్ ప్రియాంక ఈ దుర్ఘటనలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ బ్రెయిన్‌డెడ్‌గా ప్రకటించబడినట్లు వైద్య వర్గాలు తెలిపాయి. ఈనెల మూడో తేదీన నామవరంకు చెందిన ఇద్దరు యువకులు సురవరపు దాస్వంత్, ఆంధ్రు జోసఫ్ మద్యం సేవించి సినిమాకు వచ్చారు. మద్యం సేవించి ఉండటంతో వీరిద్దరని గేటు వద్ద సెక్యూరిటీ గార్డ్ అడ్డుకున్నారు. దీంతో గొడవకు దిగారు. దీంతో కోపంగా ఆయువకులు కారుతో బయటికి వస్తుండగా స్కూటీపై వెళ్తున్న వైద్య విద్యార్థిని >>2

7-8pg2exHMNWJQE_7-8pg2exHMNWJQE.qxd 06/Aug/26 11:57 PM Page 1





గురువారం న్యూఢిల్లీలో మాజీ లోక్‌సభ స్పీకర్ గుర్దియాల్ సింగ్ ధిల్లాన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న స్పీకర్ ఓం బిర్లా

# పంచాయతీ,మున్సిపల్ సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సమీక్ష

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేతా సంబంధిత ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాల అందుబాటు, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల సామగ్రి, వార్డుల విభజన తదితర వివిధ అంశాలపై చర్చించారు. స్థానిక పోరులో అత్యంత కీలకమైన బిసి రిజర్వేషన్ల వ్యవహారంపై డెడికేటెడ్ కమిషన్ సమర్పించే నివేదికను జులై 31 నాటికి సమర్పించాల్సి ఉంది. అయితే మరో నెలరోజులపాటు నివేదిక సమర్పణకు సమయం పొడిగించింది. ఆగస్టు 31 నాటికి ఈ కమిషన్ నివేదిక రానుంది. ఆ తర్వాతే బిసి రిజర్వేషన్ల అంశం నిర్ణయానికి రానున్నట్లు తెలుస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 13,291 పంచాయతీలకు సంబంధించి ఇప్పటికే ఓటర్ల జాబితాలు సిద్ధమయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో పోలింగ్ కోసం ఏకంగా 1.36 లక్షల కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. మున్సిపల్ ఎన్నికలకోసం 123 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో జనాభా ప్రాతిపదికన డివిజన్లు, వార్డుల పునర్విభజన ప్రక్రియ చురుగ్గా కొనసాగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో కొన్ని కోర్టు వ్యాజ్యాలు కూడా ఉన్నాయి. వీటి అన్నింటిపైనా సంబంధిత అధికారులు సమీక్ష సమావేశంలో ఎన్నికల సంఘందృష్టికి తీసుకొచ్చారు. ఎప్పుడు ఎన్నికలు నిర్వహించినా అందుకు అంతా సిద్ధంగా ఉండేలా యంత్రాంగాన్ని సమాయత్తం కావాలని ఎన్నికల సంఘం సూచించింది. రాష్ట్రంలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, నగర పంచాయతీలన్నిటికీ ఒకేసారి ఎన్నికల నిర్వహణకు ప్రతిబంధకంగా ఉన్న చట్టంనంబరు 5ను ఉపసంహరించుకునే విషయాన్ని ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాలు పరిశీలిస్తున్నాయి. ఇందుకోసం న్యాయ నిపుణుల సలహాలు తీసుకుంటున్నాయి. చట్టాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పెండింగ్ లోని కేసుల పరిష్కారానికి ఉపసంహరణే సరైన పరిష్కారమని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖపై సిఎం చంద్రబాబు ఇటీవల నిర్వహించిన సమీక్షలో 123 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, నగర పంచాయతీలకూ ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కోర్టు కేసుల కారణంగా 2021మార్చిలో వంద చోట్లే ఎన్నికలు నిర్వహించారు.

# 'దిశ' బిల్లు ఉపసంహరణకు ప్రభుత్వం నిర్ణయం

**విజయవాడ.ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ దిశ బిల్లు క్రిమినల్ లా (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు-2019ను ఉపసంహరించాలని ఎపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఎపి సమాచార, పౌరసంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. గురువారం ఆయన పబ్లిషిటి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రిమండలిలో దిశ బిల్లు ఉపసంహరణ చేసిన చేసిన ప్రతిపాదనకు ఆమోదం లభించిందిన్నారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలపై వేగవంతమైన దర్యాప్తు, విచారణ కోసం ఉద్దేశించిన 'ఆంధ్రప్రదేశ్ దిశ బిల్లు క్రిమినల్ లా (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు, 2019'ను రాష్ట్రపతి ఆమోదం కోసం గతంలో పంపిన ఈ బిల్లును పరిశీలించిన కేంద్ర హోం మంత్రిత్వ శాఖ.. పలు నిబంధనలపై వివరణలు కోరడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ శాఖల సూచనలు పొందుపరిచి కొత్త బిల్లును సమర్పించేలా ప్రస్తుత బిల్లును వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది.పాత ఐపిసి (ఐపిసి 1860).సిఆర్‌పిసి (సిఆర్‌పిసి 1973) చట్టాలస్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహిత 2023భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 2023 చట్టాలు 01.07.2024 నుండి దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చాయి.

# అమెరికా వీసా మరింత కఠినం

**వాషింగ్టన్, ఆగస్టు 6:** అమెరికాలో నివసిస్తున్న భారతీయులు, ముఖ్యంగా ఉద్యోగాలు చేసే హెచ్1బీ వీసాదారులు, చదువుకునే ఎఫ్1 వీసా విద్యార్థులు ఇప్పుడు దేశీయంగా ప్రయాణించాలన్నా హడలిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. యుఎస్ ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఎయిర్ పోర్టులలో సోదాలు తీవ్రతరంచేశారు. వీసాగడువు ముగిసిన వారిని, ఇతర ఇమ్మిగ్రేషన్ స్టేటస్ దరఖాస్తులు పరిశీలనలో ఉన్నవారిని లక్ష్యంగాచేసుకుని విమానాశ్రయాల్లోనే అదుపులోకి తీసుకుంటుండటంతో భయాలు పెరిగాయి. ప్రెసిడెంట్ ట్రంప్ సర్కార్ నిర్దేశించిన నగరాల నుంచి వెళ్లగొట్టే లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు ఈ తరహా ఆకస్మిక దాడులకు దిగుతుండటంతో భారతీయ నిపుణులు, విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. సీఐఎస్ రిపోర్ట్ శాన్ ఫ్రాన్సిస్కో, లాస్ ఏంజెల్స్, డెన్వర్, లాస్ వేగాస్, నాష్‌విల్లె వంటి బిజీ ఎయిర్‌పోర్టుల్లో చెకిన్ కౌంటర్లు, బోర్డింగ్ గేట్ల వద్దే ప్రయాణికులను ఆపి తనిఖీ చేస్తున్నారు. వీసా గడువు తీరినవారు, ఐ94 రికార్డు కాలపరిమితి పూర్తయినవారు, అలాగే అమెరికా పౌరులను పెళ్లి చేసుకుని ఇంకా గ్రీన్ కార్డ్ రాని వారిని కూడా విచారించి కస్టడీలోకి తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ ఆపరేషన్లు ముఖ్యంగా విమానాల్లో తరచూ ప్రయాణించే మన భారతీయులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

# అమరావతిలో ట్విన్ టవర్స్

>> విశాఖ వెలంపేట స్లమ్ పేదలకు 28కోట్ల 44 లక్షలతో బహుళ అంతస్తుల భవనాలను మంజూరు చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. పాదచారుల భద్రతా పాలసీ2026 అమల్లోకి తెస్తూ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గోదావరి పుష్కరాలు 2027 ఘాట్‌ల అభివృద్ధికి 210 కోట్ల రూపాయలు కేటాయించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. విద్యా వ్యవస్థ విస్తరణలో భాగంగా ఆర్‌విఎస్, ప్రగతి ప్రైవేట్ యూనివర్సిటీలతో పాటు కొత్త జిల్లాలకు 15 కొత్త డిఇఒ పోస్టులను మంత్రివర్గం ఆమోదించింది. పారిశ్రామిక విప్లవం కోసం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌యాక్ట్-2026, ఎపి పిపిపి పాలసీ 2026 ముసాయిదాలకు ఆమోదం తెలిపారు. పరిపాలనా, చట్టపరమైన సంస్కరణలలో భాగంగా ఎపి దిశా బిల్లు 2019, ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు 2024లను ఉపసంహరించి కొత్త కఠిన చట్టాలను తీసుకురావాలని నిర్ణయించారు. పారిశ్రామిక వేగానికి బల్క్‌డ్రగ్ పార్క్ కోసం హుడ్కో నుంచి 680 కోట్ల రూపాయల రుణం, ఆక్వా రంగానికి యూనిట్‌కు రూపాయిన్నర విద్యుత్ రాయితీని కొనసాగించనున్నారు. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల పునర్వ్యవస్థీకరణతో పాటు మున్సిపల్ భూముల లీజు గడువును 25 యేళ్లకు పైగా పెంచేలా చట్టసవరణలకు ఆమోదం తెలిపింది. డిఫామ్ లేని సాగుదారులకు ఎకరాకు రూ.12.44 లక్షల పరిహారం అందించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపింది. అమరావతిలో 47 అంతస్తుల ట్విన్ టవర్స్ నిర్మాణానికి ఆమోదం లభించిందని, ట్విన్ టవర్స్‌లో కార్పొరేట్, క్వాంటమ్ సంస్థలకు అవకాశం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. హైకోర్టు భవనం రీడిజైన్ ప్రతిపాదనకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది ఎపి పిపిపి పాలసీ 2026కు మంత్రిమండలి నుంచి ఆమోదం ముద్ర పడినట్లు చెప్పారు. పిపిపి ప్రాజెక్టులకు రూ.1,500 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం సమావేశంలో నిర్ణయించించారు భారీ పెట్టుబడుల ఆకర్షణే కొత్త పిపిపి పాలసీ లక్ష్యంగా సమావేశంలో సిఎం స్పష్టం చేసారు. మోతదకలో 2,344 ఎకరాల్లో ల్యాండ్ పూలింగ్‌కు ఆమోద ముద్ర పడిందన్నారు. హైస్పీడ్ రైలు, ఇన్నర్ రింగ్ రోడ్డుకు భూముల సమీకరణకు మంత్రివర్గం అంగీకారించింది.

# ఢిల్లీ పోలీసు పేరిట భారీ సైబర్ మోసం

>> పేరును ఉపయోగించి నకిలీ విచారణ నిర్వహించినట్లు బాధితురాలు పోలీసులకు తెలిపింది. కేసు నుంచి బయటపడాలంటే తన బ్యాంకు ఖాతాల్లోని నగదును తాత్కాలికంగాకోర్టుకు జమ చేయాలని, మూడు రోజుల్లో తిరిగి చెల్లిస్తామని మోసగాళ్లు నమ్మించారు.వారి సూచనల మేరకు బాధితురాలు జూన్ 15 నుంచి విడతల వారీగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎల్ఐసి, కోఆపరేటివ్ బ్యాంక్‌లలోని డిపాజిట్లను రద్దు చేసి, ఆర్‌టిజిఎస్ ద్వారా మొత్తం 1 కోటి 43లక్షల 50 వేల రూపాయలను వారు సూచించిన బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశారు.అనంతరం జులై చివర్లో మరో రూ.95 లక్షలు చెల్లించాలని, లేనిపక్షంలో ఆమె ఆస్తులన్నింటినీ సీజ్ చేస్తామని బెదిరించడంతో బాధితురాలికి అనుమానం వచ్చింది. వెంటనే అమెరికాలో ఉన్న తన కుమారుడికి విషయం చెప్పగా, ఇది సైబర్ మోసమని గుర్తించారు. అనంతరం స్నేహితుల సహాయంతో పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. మోసగాళ్లు మొత్తం వ్యవహారంలో వాట్సాప్ వీడియో కాల్స్, ఐఎంఓ యాప్ ద్వారానే మాట్లాడారని, ఎప్పుడూ తమ ముఖాలు చూపించలేదని బాధితురాలు తెలిపింది. విషయం బయటకు చెబితే కుటుంబ సభ్యులను చంపేస్తామని కూడా బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పర్యవేక్షణలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు డిఎస్పీ శ్రీనివాస్ తెలిపారు. పోలీసులు, సిబిఐ, ఇడి, కోర్టులు లేదా ఇతర ప్రభుత్వ సంస్థల పేరుతో ఎవరైనా ఫోన్ చేసి డబ్బు డిమాండ్ చేస్తే నమ్మవద్దని సూచించారు. అలాంటి కాల్స్ వస్తే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని, సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఆయుర్వేద వైద్య కళాశాలలు

>> చేపట్టేందుకు సిఎం చంద్రబాబు నాయుడుతో చర్చిస్తామని వెల్లడించారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో గురువారం ప్రభుత్వ ఆయుర్వేద, హోమియో, యునాని, సిద్ధ వైద్యులకు రాష్ట్ర స్థాయి సదస్సును నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ జాతీయ ఆయుష్ కమిషన్ నుంచి వార్షిక ప్రణాళిక కింద నిధులు పొందడంలో ఆనాటి గత వైకాపా ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. 2024-25లో రూ.85 కోట్లు, 2025-26లో రూ.166 కోట్లు చొప్పున కూటమి ప్రభుత్వానికి మంజూరయ్యాయన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ భారీగా కేంద్రం నుంచి నిధులు మంజూరయ్యే అవకాశం ఉందని చెప్పారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం రూ.100 కోట్లతో గుంటూరు సమీపంలో కేంద్ర యోగా, ప్రకృతి వైద్యానికి సంబంధించిన పరిశోధన సంస్థను ఏర్పాటు చేసేందుకు కూటమి ప్రభుత్వం 15 ఎకరాలను కేటాయించిందని చెప్పారు. గత ప్రభుత్వం ఈ సంస్థ ఏర్పాటు కోసం కేటాయించిన భూమిని ఇళ్ల స్థలాలకు మళ్లించడంతో తదుపరి చర్యలు స్తంభించాయని విమర్శించారు.

**అవగాహన కల్పించిన అనంతరమే ఆయుర్వేదలో శస్త్ర చికిత్సలు**

తిరుపతి, గిద్దలూరు, నందిగామ, తెనాలి, టెక్కలి, రంపచోడవరంలలో ఒక్కొక్కటి రూ. 15 కోట్లు చొప్పున వ్యయం చేసి సమగ్ర ఆయుష్ ఆసుపత్రులను ఏర్పాటు చేస్తామన్నారు. ధర్మవరం, పిఠాపురంలలో ఆయుర్వేద, ప్రొద్దుటూరులో యునాని వైద్య కళాశాలల ఏర్పాటుకు రూ.70 కోట్లు చొప్పున రూ.210 కోట్లు ఖర్చు చేయబోతున్నామని చెప్పారు. అలాగే విశాఖలోరూ.70 కోట్లతో తలపెట్టిన నేచురోపతి వైద్య కళాశాల నిర్మాణం పనులు ముగింపు దశకు చేరుకున్నాయని తెలిపారు. అలాగే ఆయుష్ ఆరోగ్య మందిరాలకు పూర్తిస్థాయిలో కొత్త భవనాలను నిర్మించే పనులు చివరిదశకు వచ్చాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు వివిధ హోదాల్లో కలిపి 216 మంది ఆయుష్ వైద్యులను నియమించిందన్నారు.

ఆయుర్వేదంలోని శల్యతంత్ర, శాకల్యతంత్ర విభాగాలకు సంబంధించి 58 రకాల శస్త్ర చికిత్సలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చిందని మంత్రి తెలిపారు. సంబంధిత వర్గాలతో చర్చించి, ఈ చికిత్స విధానాలపై పూర్తి అవగాహన కల్పించిన తర్వాత అమలు చేస్తామని చెప్పారు. ఆయుష్‌కు ప్రాధాన్యతనివ్వడమంటే అల్లోపతి వైద్యాన్ని తగ్గించడం కాదని మంత్రి స్పష్టం చేశారు. అత్యవసర చికిత్స, శస్త్ర చికిత్సల్లో అల్లోపతి వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఉందని చెప్పారు. ఆహారపు అలవాట్లు, జీవన శైలిలో మార్పులు చేసుకోవడం, యోగా, ప్రకృతి వైద్య విధానాలను అవలంబించడం వల్ల వ్యాధులకు దూరంగా ఉండొచ్చని చెప్పారు.

## వారం - వర్జ్యం

07-08-2026, శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, దక్షిణాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, ఆశ్లేషకార్తె
తి.నవమి సా.4.34 న.కృత్తిక సా.6.40
వ.ఉ.7.25-ఉ.8.55
దు.1. ఉ.8.23-ఉ.9.14
దు.2. మ.12.38-మ.1.29
రాహు. ఉ.10.30-మ.12.00 శుభ లేదు

## వారాఫలం

**మేషం :** రావలసిన మొత్తాలు, క్లైములు చెల్లించవలసిన పద్దులు పరిష్కారమవుతాయి. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**వృషభం :** మీ కృషి ఫలిస్తుంది. ఆత్మీయులతో విహారయాత్రలు చేస్తారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**మిథునం :** పిల్లల విద్యా, వివాహ, ఉద్యోగ విషయాలలో శుభ పరిణామాలు కనిపిస్తాయి. విందు వినోదాలలో పాల్గొంటారు.

**కర్కాటకం :** మీ ప్రవర్తనలో గానీ, వ్యవహారాలలో గాని దాపరికం, ఏకాంతత అవసరం. శుభవార్తలు వింటారు.

**సింహం :** ఒక వ్యవహారంలో మర్మంగా వ్యవహరిస్తారు. ఋణాలు ఇవ్వటం తీసుకోవటం వంటి లావాదేవీలు జరుపకండి.

**కన్య :** సంతానం విషయంలో కొంత మానసిక ఆందోళనకు గురవుతారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**తుల :** మీ కుటుంబ వ్యవహారాలలో అతిగా జోక్యం చేసుకునే వారిని ఆదిలోనే తృంచి వేయండి.

**వృశ్చికం :** తామరాకు మీద నీటి బిందువులా ఉండటం వలన లాభ పడతారు. వస్తులాభం. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**ధనుస్సు :** కారణం లేని చికాకులు మానసిక ప్రశాంతతకు భంగం కలిగిస్తాయి. సోదరుల కలయిక. స్వల్ప ధనలాభం పొందుతారు.

**మకరం :** ముఖ్యమైన పనుల విషయములో ఓర్పు వహించుట చాలా అవసరము. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కుంభం :** విదేశీ వస్తువుల ఆకర్షణ నుండి బయట పడుటకు జాగ్రత్తను వహించండి. జీవిత భాగస్వామి నుండి ధనలాభం.

**మీనం :** వినోదమును సౌకర్యమును కలిగించే వస్తువులకు, పూజలకు దాన ధర్మములకు కాలమును వెచ్చిస్తారు.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



గురువారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రులు, ప్రజాప్రతినిధులు

# తెలుగు ఎంపీల భేటీ

## ఢిల్లీలోని కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ నివాసంలో ఆత్మీయ సమ్మేళనం

**విజయవాడ ఆగస్టు 6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఢిల్లీలోని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ నివాసం వద్ద ఏర్పాటు చేసిన రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్‌డిఏ ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అభివృద్ధి, ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంకు కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, గంగాపురం కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, ఎంపీలు దగ్గుబాటి పురందరేశ్వరి, ఎం. శ్రీభరత్, గంటి హరీష్ మాధుర్, కేశినేని శివనాథ్, బైరెడ్డి శబరి, ఈటెల రాజేందర్, డికె అరుణ, బీదా మస్తాన్ రావు (బిఎంఆర్), కలిశెట్టి అప్పలనాయుడు, పాక సత్యనారాయణ, భాష్యం రామకృష్ణ,సానా సతీష్ బాబు, చింతకాయల విజయ్, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, సీనియర్ బిజెపి నాయకులు బంగారు లక్ష్మణ్, అలాగే పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కూడా ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులకు కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆత్మీయ విందును ఏర్పాటు చేశారు. పార్లమెంట్ సమావేశాల బిజీ షెడ్యూల్ మధ్య రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్‌డిఏ ప్రజాప్రతినిధులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఈ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించినందుకు భూపతిరాజు శ్రీనివాస వర్మను పలువురు నేతలు అభినందించారు. రాష్ట్రాల అభివృద్ధి, ప్రజా ప్రయోజనాల సాధన కోసం ఇలాంటి సమన్వయ సమావేశాలు భవిష్యత్తులో కూడా తరచుగా నిర్వహించాలని సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు.

# యువ వైద్యురాలిపై దూసుకెళ్లిన కారు

>> కారుతో ఢీ కొట్టారు. దీనిపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేయగా, అనంతరం జరిగిన ఘటనలో ఆమె కారు కిందపడి తీవ్రంగా గాయపడింది. ఈ ఘటనలో ఇద్దరు యువకుల పాత్రపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.మొదట రాజమండ్రిలోని స్వతంత్ర ఆసుపత్రిలో చికిత్స అందించిన వైద్యులు, అనంతరం ఆమెను బ్రెయిన్‌డెడ్‌గా ప్రకటించినట్లు సమాచారం. చివరి ప్రయత్నంగా కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తరలించారు. ఈ ఘటనపై రాజమండ్రి వైద్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసనకు సిద్ధమవుతున్నారు. ఘటనకు సంబంధించి నామవరం ప్రాంతానికి చెందిన ఆ ఇద్దరు యువకులను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. రాజమండ్రి ప్రకాష్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# స్థానిక ఎన్నికలకు సమాయత్తం కండి

>> వర్షాభావం, ఎల్‌నినో పరిస్థితులు, తాగునీటి ఎద్దడి నివారణ, పశుగ్రాస కొరత రాకుండా చూడటం వంటి అంశాలకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ అసెంబ్లీ వేదికగా ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని లోకేష్ మంత్రులకు పిలుపునిచ్చారు.ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.ఇక ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, సూపర్ సిక్స్ హామీల అమలు గురించి ప్రజలకు వివరిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇంటింటికీ టిడిపి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని మంత్రులు వివరిస్తున్నారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకోవడం ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రులు పేర్కొంటు న్నారు. స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

# అనుసంధాన ప్రాజెక్టుకు బ్రేక్!

>> తీసుకుంది. ప్రాజెక్టుకు ముందు కేంద్ర జల సంఘం (సిడబ్ల్యుసి) ద్వారా వరద జలాల లభ్యతపై సమగ్ర అధ్యయనం చేయించాలని కేంద్రం సూచించింది. అంతర్రాష్ట్ర వివాదాలు పరిష్కరించిన తర్వాతే పర్యావరణ అనుమతుల కోసం మళ్లీ దరఖాస్తు చేయాలని స్పష్టం చేసింది. రూ.81,900 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి నుంచి 200 టిఎంసిల వరద జలాలను రాయలసీమకు తరలించాలని ఎపి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల సుమారు 80 లక్షల మందికి తాగునీరు, 3 లక్షల హెక్టార్లకు సాగునీరు అందుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. అయితే కేంద్రం తొలి దశలోనే ప్రతిపాదనను వెనక్కి పంపడంతో ప్రాజెక్టు ముందడుగు తాత్కాలికంగా

# చేనేతకు మరింత చేయూత

>> టిస్తున్నారు. శుక్ర వారం ఉదయం 10.30 గంటలకు క్యాంప్ కార్యా లయం నుంచి బయలుదేరి వేటపాలెం మండలం కొత్తపేట గ్రామానికి 10.50 గంటలకు చేరుకుం టారు. 11.05 గంటలకు ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 01.35 గంటలకు జాండ్రపేటలో చేనేతల వర్క్‌షాప్‌లో లబ్ధిదారులతో ముఖాముఖి అవుతారు. కొత్తపేటలో 04.10 గంటలకు టిడిపి శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 04.45 గంటలకు సిఎం క్యాంప్ కార్యాలయానికి చేరుకుంటారు.

# పార్టీ ముసుగులో క్రిమినల్స్ వస్తున్నారు..

**శాంతిభద్రతల సమస్యలు సృష్టిస్తున్నారు..**
**17 నుంచి 4 రోజులు అసెంబ్లీ సమావేశాలు**
**13న సీడ్ యాక్సెస్ రోడ్డు ప్రారంభం**
**మంత్రులతో సిఎం చంద్రబాబు భేటీ**

**విజయవాడ.ఆగస్టు6, ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయ పార్టీల ముసుగులో క్రిమినల్స్ తయారవుతున్నారని, ప్రశాంతంగా ఉండే జిల్లాల్లో శాంతి భద్రతల సమస్య సృష్టిస్తున్నారని సిఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసారు.ఇటువంటి అరాచక శక్తుల నిజస్వరూపం మంత్రులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు వివరించాలన్నారు.కేబినేట్ సమావేశం ముగిసిన అనంతరం మంత్రులతో పలు కీలక అంశాలపై సిఎం చంద్రబాబు చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యర్థిపార్టీ మీటింగ్ అంటే లైసెన్స్ ఇచ్చినట్లు మందు తాగించి తరలిస్తున్నారని, గంజాయి బ్యాచ్‌ని జెన్‌జీ అని చెప్పుకోవడం గొడ్డలి పార్టీకే చెల్లిందన్నారు. పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం చేస్తున్న లబ్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత తీసుకోవాలని మంత్రులకు సీఎం సూచించారు. ఎపి శాసనసభ సమావేశాలను ఈనెల 17, 18, 19, 20 తేదీల్లో 4 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు సిఎం చంద్రబాబు తెలిపారు. గత పాలకులు దిశ చట్టం పేరుతో ప్రజల్ని మోసగించి, కేవలం ఉత్తుత్తి పోలీస్ స్టేషన్లు, వాహనాలతో హంగామా చేశారని మహిళల భద్రతకు తీసుకున్న చర్యలు శూన్యమని మండిపడ్డారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే మహిళల భద్రత కోసం సమగ్రంగా చట్టసవరణ చేసి, మరింత పటిష్టంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఆక్వా రైతులకు ఆక్వా జోన్, నాన్ ఆక్వా జోన్ అనే తేడా లేకుండా రూ.11 వందల కోట్ల విద్యుత్ రాయితీలు ఇచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. డిఎస్సీని పారదర్శకంగా నిర్వహించామనే అసూయతోనే వైఎస్సార్సీపీ నేతలు కుట్రలు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసుల్ని న్యాయస్థానాలు కొట్టేసి చివాట్లు పెడుతున్నా బుద్ధి మార్చుకోవట్లేదన్నారు. ఈనెల 13న సీడ్ యాక్సిస్ రహదారి ప్రారంభిస్తామని సిఎం తెలిపారు. దుబాయ్ ఐవీల్ 250 మీటర్ల ఎత్తులో ప్రపంచంలో పెద్దదిగా ఉందని, అమరావతి ఐవీల్ అంతకంటే పెద్దదిగా ఉండాలన్నారు. ఈ నెల 13వతేదీన సీడ్‌యాక్సెస్ రోడ్డును ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. సీడ్ యాక్సెస్‌రోడ్డులో సిఎం కాన్వాయ్ ప్రయాణించి నేరుగా ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్దకు వస్తుందని వెల్లడించారు. అక్కడ వాటి తాళాలను ముఖ్యమంత్రికి అందజేస్తారని చెప్పారు. విజయదశమి నాటికి మంత్రుల క్వార్టర్స్‌ను సిద్ధం చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. దసరా పండుగ నాటికి మంత్రుల విల్లాలనిర్మాణంకూడా పూర్తవుతుందని ఈ సమావేశంలో మంత్రినారాయణ సిఎంకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన 2047 వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా, రాష్ట్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించాలని సిఎం చంద్రబాబు సూచించారు. ఈనెల చివర్లోనే వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభిస్తామని సిఎం చంద్రబాబు ప్రకటించారు. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటిని సమర్థంగా వినియోగించుకుంటూ మంచినీటి ఎద్దడిని అధిగమించాలని, ఆ తర్వాత ప్రాధాన్యతగా పశుగ్రాసం కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సిఎం దిశానిర్దేశం చేశారు.గత పాలకులు దిశ చట్టం పేరుతో ప్రజల్ని మోసగించి, కేవలం ఉత్తుత్తి పోలీస్ స్టేషన్లు, వాహనాలతో హంగామాచేశారని మహిళల భద్రతకు తీసుకున్నచర్యలు శూన్యమని మండిపడ్డారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే మహిళల భద్రత కోసం సమగ్రంగా చట్టసవరణచేసి, మరింత పటిష్టంగా అమలుచేస్తామని స్పష్టం చేశారు. తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లిలో బుధవారం అడవి పందులు పొలాల్ని నాశనం చేసిన తరహాలో గొడ్డలి పార్టీ శ్రేణులు వ్యవహరించారని సీఎం ధ్వజమె త్తారు. ఓ మహిళ చిరు వ్యాపారి పొట్ట గొట్టడంతో పాటు హిందూ దేవుళ్ల చిత్రపటాలు పగలకొట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పొగాకు బేళ్లను తొక్కి నాశనం చేసి పరామర్శ ముసుగు తగిలించుకున్నారని మండిపడ్డారు.

**అగ్రిగోల్డ్ అంశంపై చర్చ..**

అగ్రిగోల్డ్ అంశంపై కేబినెట్ అనంతరం మంత్రులతో సిఎం చంద్రబాబు సుదీర్ఘంగా చర్చించారు. అగ్రిగోల్డ్ వ్యవహారంలో కేబినెట్ సబ్ కమిటీ చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అగ్రిగోల్డ్ బాధితులు 11 రాష్ట్రాల్లో ఉన్నారని చెప్పారు. అగ్రిగోల్డ్ బాధితులకు సాధ్యమైనంతవరకు త్వరగా పరిష్కారం చూపాలని ఆదేశించారు. భూములు వేలం వేయడంలో సరైన ధర రావాలని సూచించారు. బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వేలంతో పాటు ఇతర ప్రత్యామ్నాయాలుకూడా చూడాలని కేబినెట్ సబ్ కమిటీకు సూచించారు. ఇప్పటికే 15 యేళ్ల పూర్తి అయిందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. కేబినెట్ సబ్ కమిటీ ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సిఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# నీట్ విద్యార్థిని కానూరులో ఆత్మహత్య

## కుటుంబానికి దూరంగా ఉండలేక హాస్టల్ గదిలో ఉరివేసుకున్న హైదరాబాద్ యువతి

**విజయవాడ.ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లాకానూరులోని ఓ కళాశాలలో నీట్ శిక్షణ పొందుతున్న హైదరాబాద్‌లోని బేగంపేటకు చెందిన విద్యార్థిని కంతేటి వైష్ణవి (19) ఓ కళాశాల వసతిగృహంలో ఆత్మహత్యకు పాల్పడింది.ఇటీవల రెండు రోజుల పాటు ఇంటికి వెళ్లి తిరిగి హాస్టల్‌కు వచ్చిన వైష్ణవి.. కుటుంబానికి దూరంగా ఉండటం తన వల్ల కావడం లేదని, ఇంత దూరంలో ఉండి చదవడం కష్టంగా ఉందని పలుమార్లు తల్లిదండ్రులకు ఫోన్‌లో తన ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. అయితే ఆమె భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు ధైర్యం చెబుతూ చదువుపై దృష్టి పెట్టాలని సూచించినట్లు తెలుస్తోంది. ఈ నెల 4వ తేదీన ఆరోగ్యం బాగోలేదని చెప్పి వైష్ణవి తరగతులకు హాజరుకాకుండా హాస్టల్ గదిలోనే ఉండిపోయింది. రాత్రి సమయంలో గదిలో ఉన్న ఇతర విద్యార్థినులు తిరిగి వచ్చి తలుపు తట్టినా స్పందన లేకపోవడంతో కళాశాల సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సిబ్బంది కిటికీ నుంచి పరిశీలించగా వైష్ణవి ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని వేలాడుతూ కనిపించింది. వెంటనే తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లి చూడగా ఆమె అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థిని మృతి వార్త అందుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన కానూరుకు చేరుకున్నారు. చదువు కోసం పంపించిన కుమార్తె విగతజీవిగా కనిపించడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. వైష్ణవి మృతికి గల కారణాలు ఏమిటనే అంశంపై విచారణ కొనసాగుతోంది.

7-8Pg3fBPGOL_7-8Pg3fBPGOL.qxd 07/Aug/26 12:22 AM Page 1



## రాష్ట్ర పండుగగా నేడు పొన్నమండ లక్ష్మణస్వామి జయంతి



**విజయవాడ, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** అగ్ని కుల క్షత్రియుల జాతిపిత పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ జయంతిని నేడు (శుక్రవారం) రాష్ట్ర పండుగగా నిర్వహించనున్నట్లు మంత్రి ఎస్.సవిత తెలిపారు. పొనమ్మండ లక్ష్మణస్వామివర్మ రాష్ట్ర స్థాయి జయంతిని కాకినాడ జిల్లా కోరింగలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. అగ్నికులక్షత్రియ సామాజిక వర్గం అభివృద్ధికి పొన్నమండ లక్ష్మణస్వామి విశేష కృషి చేశారన్నారు. తన సామాజిక వర్గంతో పాటు పేదల అభ్యున్నతికి విశేష కృషిన సమాజ సంస్కర్త అని కొనియాడారు. 1890లో కాకినాడ సమీపంలోని కోరంగి గ్రామంలో అగ్నికుల క్షత్రియుల ప్రప్రథమ రాష్ట్రస్థాయి మహాసభను నిర్వహించి, ఆ సామాజిక వర్గీయులను ఒక తాటిపైకి తీసుకొచ్చారన్నారు. ఆయుర్వేద వైద్య రంగంలోనూ పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ విశేష సేవలు అందించారన్నారు. 120 రకాల ఔషధాలను తయారు చేసి దేశ విదేశాలకు పంపిణీ చేసిన మహనీయుడని కొనియాడారు. అగ్నికుల క్షత్రియ సమాజానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఆయన కృషి ఫలితంగానే 1927లో జీవో నెం. 271 ద్వారా అగ్నికుల క్షత్రియులు అనే అధికారిక గుర్తింపు లభించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతిని అధికారిక రాష్ట్ర పండుగగా నిర్వహించాలని నిర్ణయించడం సమాజానికి దక్కిన గొప్ప గౌరవమని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు

# అమరావతిలో మళ్లీ భూ సమీకరణ

### • మోతడకలో 2,340 ఎకరాలు తీసుకోవాలని నిర్ణయం



**విజయవాడ, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలో మళ్లీ భూ సమీకరణను సిఆర్‌డిఎ (క్రడా) చేపడుతుంది. రెండోవిడతలో 20,494 ఎకరాలు తీసుకుంటున్న ప్రభుత్వం తాజాగా మూడోవిడత కూడా చేపట్టనుంది. దీనిలో భాగంగా తొలిదశలో మోతడక గ్రామంలో సమీకరణ కోసం 2,340 ఎకరాలు తీసుకోవాలని నిర్ణయించింది. రైల్వే ప్రాజెక్టు కోసం దీన్ని తీసుకుంటున్నామని, గ్రామస్తుల కోరిక మేరకే ఈ ప్రక్రియ చేపట్టామని ప్రభుత్వం చెబుతున్నా వాస్తవంగా గతంలోనే ఈ ప్రాంతంలో సమీకరణకు వీలుగా గ్రామసభలను పూర్తి చేయడం గమనార్హం. తాడికొండ మండలంలోని మోతడకలో మొత్తం 2, 376 ఎకరాల భూమి ఉండగా మొత్తం సమీకరణ పథకం కింద తీసుకోవాలని నిర్ణయించారు. గ్రామంలో మొత్తం 972 నివాసాలు ఉండగా 3,200 మంది నివాసం ఉంటున్నారు.


తాడికొండ మండలం మొత్తంలో 48,500 ఎకరాల భూమి ఉంది. గతంలో ఈ మండలం పరిధిలోని గ్రామాల్లో భూ సమీకరణకు వీలుగా గ్రామసభలు నిర్వహించారు. 12 రెవెన్యూ గ్రామాల్లో సభలు పూర్తి చేశారు. వాటిల్లో తాడికొండ పరిధిలోని పాములపాడు, బండారుపల్లె, పొన్నెకల్లు, రావెల, లామ్, బేజాత్పురం, దామరపల్లె గ్రామాలు కూడా ఉన్నాయి. గతంలో ఉన్న అనుభవాల దృష్ట్యా ఈసారి మొత్తం గ్రామాలు ఒకేసారి కాకుండా గ్రామసభలు నిర్వహించి, వారి కోరిన తరువాతే భూ సమీకరణ పథకానికి వెళ్లాలని నిర్ణయించి దానిలో భాగంగా భూ సమీకరణ పథకాన్ని అమలు చేస్తున్నారు. ముఖ్యంగా రైల్వేలైను ఏర్పాటు కోసం భూ సమీకరణ చేస్తున్నామని చెబుతున్నా వాస్తవంగా అంతకుముందే ఈ గ్రామాలను రాజధానిలో కలపాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం మోతడకలో 2340 ఎకరాలు తీసుకుంటున్నారు.

### గ్రామసభల్లో పూలింగ్ కోసం తీర్మానం

కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తుళ్లూరు మండలంలో మిగిలిన గ్రామాలతోపాటు అమరావతి, తాడికొండ, పెదకూరపాడు మండలాల పరిధిలోని పలు చోట్ల గ్రామసభలు నిర్వహించారు. దీనిలో తాడికొండలో 5179 హెక్టార్లు, బందరుపల్లిలో 1930, పాములపాడులో 1694, పొన్నెకల్లులో 1546, కంతేరులో 1486, బేజాత్పురంలో 1342, దామరపల్లెలో 1168 హెక్టార్ల భూమిని సమీకరణ కింద ఇచ్చేలా ఎమ్మెల్యే తదితరులు గ్రామసభల్లో తీర్మానం చేయించారు. అయితే నిడుముక్కల గ్రామంలో 815 హెక్టార్లు తీసుకోవాలని తీర్మానం చేసినా రెండో విడత జరిగిన గ్రామసభలో అక్కడి ప్రజలు వ్యతిరేకించారు. తాము పూలింగుకు ఇవ్వబోమని అభ్యంతరం తెలిపారు.

### రెండోదశ మాస్టర్ ప్లానుకు సిద్ధం

రెండోదశలో సమీకరించిన భూమికి మాస్టర్ ప్లాను తయారు చేసే బాధ్యతను సింగపూరుకు చెందిన సుర్బానాకు అప్పగించారు. దీనికి సంబంధించిన సమగ్ర సమాచారం సీఆర్డిఏ సుర్బానాకు అందిస్తోంది. త్వరలోనే ప్లాను పూర్తి చేసే అవకాశం ఉందని తెలిసింది. ప్రాథమిక అంచనాలు పూర్తయినా సమగ్ర ప్లాను తీసుకొచ్చేదిశగా ఏర్పాట్లు చేస్తున్నారు.



గ్లాస్గో కామన్వెల్త్ క్రీడల్లో వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో రజత పతకం సాధించిన వల్లూరి అజయ్‌బాబు, ఆయన కుటుంబసభ్యులతో మంత్రి నారా లోకేష్

## అజయ్.. దేశానికి గర్వకారణంగా నిలిచారు

### • కామన్వెల్త్ గేమ్స్ పతక విజేతను అభినందించిన మంత్రి లోకేష్

**విజయవాడ, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిష్టాత్మక గ్లాస్గో కామన్వెల్త్ క్రీడల్లో వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో రజత పతకం సాధించిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వల్లూరి అజయ్ బాబు, కుటుంబ సభ్యులతో కలిసి గురువారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను ఉండవల్లి నివాసంలో కలిశారు. ఇటీవల గ్లాస్గోలో జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో విజయనగరం జిల్లా కొండవెలగాడ గ్రామానికి చెందిన అజయ్ బాబు వెయిట్ లిఫ్టింగ్ 79 కేజీల విభాగంలో రజత పతకాన్ని కైవసం చేసుకుని చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. కామన్వెల్త్ క్రీడల్లో అద్భుత ప్రదర్శన కనబరచిన వల్లూరి అజయ్ బాబును ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అభినందించారు. రజత పతకం సాధించి దేశానికి, రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. 2010లో ఢిల్లీలో జరిగిన కామన్వెల్త్ గేమ్స్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో తండ్రి కాంస్య పతకం సాధించగా కుమారుడు 16యేళ్ల తర్వాత రజత పతకం సాధించి రికార్డ్ సృష్టించారని ప్రశంసించారు. వచ్చే ఒలింపిక్స్‌లో పతకం సాధించడమే లక్ష్యంగా అజయ్ బాబు ముందుకు సాగాలని మంత్రి ఆకాంక్షించారు. అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం అజయ్ బాబును మంత్రి శాలువాతో సత్కరించి, ప్రత్యేక జ్ఞాపికను బహూకరించారు.

ఈ కార్యక్రమంలో శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, ఎండి ఎస్.భరణి పాల్గొన్నారు.

**వెయిట్‌లిఫ్టర్‌కు సన్మానం:** కామన్వెల్త్ గేమ్స్ రజత పతక విజేత వల్లూరి అజయ్ బాబుకు విజయవాడ శాప్ కార్యాలయంలో ఘన సన్మానం జరిగింది. శాప్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో శాప్ ఛైర్మన్ రవినాయుడు, విసి, ఎండి భరణి పాల్గొని ఆయనను దుశ్శాలువాతో సత్కరించారు. అజయ్‌బాబు మరిన్ని విజయాలు సాధించాలని రవినాయుడు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టం తన పని తాను చేస్తుంది

### • హోంమంత్రి వంగలపూడి అనిత



**సచివాలయం, ఆగస్టు 6 ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి రెండేళ్ళు పూర్తవుతున్న తరుణంలో రాష్ట్రంలో జరిగిన మంచి–చెడులను, గత పాలనకు ప్రస్తుత పాలనకు ఉన్న తేడాను ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఒక ప్రజాప్రతినిధిగా, ఒక మహిళగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను రెండు కోణాల్లోనూ చూస్తున్నానని పేర్కొన్నారు. అమరావతి రాష్ట్ర సచివాలయంలో మీడియ సమావేశంలో హోంమంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు 75ఏళ్ళు దాటిన వయస్సులోనూ రోజుకు దాదాపు 18గంటలు రాష్ట్రం కోసం శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగాలు తీసుకురావాలనే లక్ష్యంతో దేశ విదేశాల్లో పర్యటిస్తూ పెట్టుబడిదారులతో సమావేశమవుతున్నారన్నారు. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందిస్తుండగా, మంత్రి నారా లోకేష్ పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాల కల్పన కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఒకవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం శ్రమిస్తుంటే.. మరోవైపు జగన్ బయటకు వచ్చిన ప్రతిసారీ ఏదో ఒక వివాదం, ఉద్రిక్తత ఎందుకు ఏర్పడుతోంది? పరామర్శ పేరుతో వెళ్ళిన చోట ప్రజలకు భరోసా కల్పించేలా అలజడి సృష్టించాలా? అని హోంమంత్రి ప్రశ్నించారు.

**పరామర్శకు వెళ్తున్నారా... రాజకీయ ఉద్రిక్తతలకు వెళ్తున్నారా?:** మిర్చి, పొగాకు, మామిడి రైతుల పరామర్శ పేరుతో నిర్వహించిన పర్యటనల్లో చోటుచేసుకున్న ఘటనలపై జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలని హోంమంత్రి డిమాండ్ చేశారు. రైతులకు అండగా నిలబడాల్సిన సందర్భాలను రాజకీయ ప్రదర్శనలుగా మార్చడం వల్ల రైతులకు మేలు జరుగుతుందా అని ప్రశ్నించారు. "రైతు కంటతడి తుడవడానికి వెళ్తున్నారు? రాజకీయ ఉద్రిక్తతలు సృష్టించడానికి వెళ్తున్నారా? రైతులు పేరుతో నిర్వహించే కార్యక్రమాల్లో రైతులకే నష్టం జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారు" అని ప్రశ్నించారు. పొగాకు రైతుల పరామర్శ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో రాళ్ళు, చెప్పులు విసిరిన ఘటనలు, మహిళా పోలీసుల విధులకు ఆటంకం కలిగించినట్లు వచ్చిన ఆరోపణలను జగన్ ఖండించారా అని ప్రశ్నించారు. మహిళల గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు చేసిన వారిని పరామర్శించడం ద్వారా సమాజానికి ఎలాంటి సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. మహిళల భద్రత గురించి మాట్లాడే నాయకులు ముందుగా మహిళా పోలీసులకు, సాధారణ మహిళలకు గౌరవం ఇవ్వాలని సూచించారు. రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేసిన కఠిన చర్యలు చేపడుతోందని హోంమంత్రి అనిత తెలిపారు. యువతను మాదకద్రవ్యాల నుంచి కాపాడేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్న సమయంలో, నేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల పరామర్శల ద్వారా సమాజానికి ఎలాంటి సంకేతం ఇస్తున్నారో జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు. "జెన్ జి నా వెనుక ఉందని చెప్పడం కాదు.. ఆ జెన్ జి భవిష్యత్తును కాపాడాలి. యువత చేతిలో గంజాయి కాదు.. ఉద్యోగం ఉండాలి.. మాదకద్రవ్యాలు కాదు.. నైపుణ్యం ఉండాలి. అదే మా ప్రభుత్వ లక్ష్యం" అని మంత్రి అనిత పేర్కొన్నారు. చివరిగా రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి మంత్రి అనిత మాట్లాడుతూ "గతపాలనను చూశారు.. ఈ రెండేళ్ళ కూటమి పాలనను చూస్తున్నారు. ఎవరు అభివృద్ధి చేస్తున్నారు? ఎవరు పెట్టుబడులు తెస్తున్నారు? ఎవరు ఉద్యోగాల కోసం శ్రమిస్తున్నారు? ఎవరి పర్యటనలతో ఉద్రిక్తతలు వస్తున్నాయి? అన్నది ప్రజలే ఆలోచించాలి. మాది అభివృద్ధి రాజకీయమైతే.. అరాచక రాజకీయాలకు ప్రజలే సమాధానం చెప్పాలి" అని పేర్కొన్నారు.



# భక్తులతో తిరుమలకొండ కిటకిట

**తిరుమల, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** వరుససెలవులు... ఆపై వారాంతం కలసి రావడంతో ఏడుకొండలు భక్తులతో నిండిపోయింది. గురువారం ఉదయానికి భక్తుల లైన్లు శిలాతోరణం వరకు చేరాయి. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమంది వరకు భక్తులు తిరుమలకు చేరుకోవడంతో గురువారం ఉదయానికి కొండ కిటకిటలాడుతోంది. వారాంతం శుక్ర, శని, ఆదివారాలు, తెలంగాణలో సోమవారం కూడా సెలవు కలసి రావడంతో ఉదయం 6గంటలకే తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం–2 క్యూకాంప్లెక్స్ నిండిపోయి భక్తుల క్యూలైన్లు వెలుపలకు చేరాయి. వెలుపల లైన్లలో భక్తులు వేలాదిమంది బారులుతీరి నిలబడ్డారు. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 20గంటలు సమయం పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో ఆరేడుగంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. దీంతో టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్దంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలు అందిస్తున్నారు. వైకుంఠం కంపార్టుమెంట్లలో, క్యూలైన్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, టీ శ్రీవారి సేవకులు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 55వేల మంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

## కృష్ణా డెల్టా, హంద్రీనీవా, కెసి కెనాల్‌కు తక్షణమే నీరు వదలాలి

**విజయవాడ, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కృష్ణా డెల్టా, హంద్రీనీవా మరియు కేసీ కెనాల్‌కు వెంటనే సాగునీటిని విడుదల చేయాలని పలు రైతు సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జమలయ్య, రైతు సంఘం సీనియర్ నాయకులు వై. కేశవరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్నీడి యలమందారావు, అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు ఎస్.వి.వి. సత్యనారాయణ, రైతు సంఘం రాష్ట్ర నాయకులు అనుమోలు సురేంద్రనాథ్ బెనర్జి తదితరులు కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని సమర్పించారు. కృష్ణా డెల్టా సంప్రాదాయకంగా వరి, చెరకు పంటలపై ఆధారపడి ఉందని బాపట్ల, గుంటూరు, కృష్ణా, ఏలూరు, ప్రకాశం జిల్లాల్లో దాదాపు 13 లక్షల ఎకరాల్లో వరి పంటే ప్రధాన జీవనాధారమని, సాగునీరు ఇవ్వకపోతే రైతాంగం తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడటమే కాకుండా, లక్షలాది మంది వ్యవసాయ కార్మికులు ఉపాధి కోల్పోతారని విన్నవించారు.

## ఎల్‌నినోతో పాడిపరిశ్రమపై పెనుప్రభావం

### • ఎస్వీ వెటర్నరీ వర్సిటీలో వెబినార్‌లో పలువురు వక్తలు



**తిరుపతి(విద్య), ఆగస్టు 6 ప్రభాతవార్త:** పశుసంపద, కోళ్ల ఉత్పత్తిపై ఎల్‌నినో చూపే ప్రతికూల ప్రభావాలను ఎదుర్కొనేందుకు వీలుగా శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం (ఎస్వీవీయూ) ఆధ్వర్యంలో రెండు రోజుల ఆన్‌లైన్ వెబినార్ గురువారం ఘనంగా ప్రారంభమైంది. పశుసంపద, కోళ్లపై ఎల్‌నినో ప్రభావాలను ఎదుర్కొనే వ్యూహాలు అనే అంశంపై నిర్వహిస్తున్న ఈ సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయి పశువైద్యులు, పశుసంవర్ధక శాఖ అధికారులు, వర్సిటీ అధ్యాపకులు, ప్రగతిశీల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విస్తరణ సంచాలకులు డాక్టర్ బి. శోభామణి స్వాగత ప్రసంగం చేస్తూ పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడే ఎల్‌నినో వల్ల దేశంలో నైరుతి రుతుపవనాలు బలహీనపడతాయని వివరించారు. దీని ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరిగి, ముఖ్యంగా అధిక పాలదిగుబడి ఇచ్చే పశువులు తీవ్ర వేడి ఒత్తిడికి (హీట్ స్ట్రెస్) గురవుతాయని తెలిపారు. వేడి ఒత్తిడి వల్ల కేవలం పాల దిగుబడి తగ్గడమే కాకుండా పాలలో కొవ్వు శాతం పడిపోవడం, సంతానోత్పత్తి సామర్థ్యం తగ్గడం, గర్భస్రావాలు కావడం, తక్కువ బరువుతో దూడలు పుట్టడం వంటి దీర్ఘకాలిక సమస్యలు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. వర్సిటీ గౌరవ ఉపకులపతి డాక్టర్ జె.వి. రమణ మాట్లాడుతూ ఎల్‌నినో తీవ్రత వల్ల పచ్చిమేత, పొడి మేత, దాణా కొరత ఏర్పడి, వాటి ధరలు విపరీతంగా పెరుగుతాయని పేర్కొన్నారు. బలహీనమైన రుతుపవనాల వల్ల ఇప్పటికే ఉన్న మేత కొరత మరింత తీవ్రమై రైతులపై ఆర్థిక భారం పడుతుందని వివరించారు. అనంతరం పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ టి. దామోదర్ నాయుడు మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావాలను తగ్గించి పశుసంపదను కాపాడుకునేందుకు అవసరమైన శాస్త్రీయ పద్ధతులను రైతుల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. సదస్సులో వర్సిటీ ప్రముఖ అధ్యాపకులు పశువులు, పౌల్ట్రీ పరిశ్రమలో ఆశ్రయ నిర్వహణ, మేత మేనేజ్‌మెంట్, వ్యాధుల నియంత్రణ వంటి కీలక అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా వివరించారు. ఈ వెబినార్ కార్యక్రమం శుక్రవారం కూడా కొనసాగుతుందని, మొదటి రోజు సదస్సుకు విశేష స్పందన లభించిందని విస్తరణ సంచాలకులు డాక్టర్ బి.శోభామణి వెల్లడించారు.

## మరో రెండు ఎయిమ్స్ ఇవ్వండి

### కేంద్ర మంత్రి జెపి నడ్డాకు ఎంపి లింగమనేని రమేశ్ వినతి

**విజయవాడ, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు మరో రెండు కొత్త ఎయిమ్స్ (ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) మంజూరు చేయాలని, జనసేన పార్టీ రాజ్యసభ సభ్యుడు లింగమనేని రమేశ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రస్తుతం సేవలందిస్తున్న మంగళగిరి ఎయిమ్స్‌ను పూర్తిస్థాయి జాతీయ స్థాయి అత్యుత్తమ వైద్య కేంద్రంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ మేరకు ఆయన కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి. నడ్డాకు గురువారం వినతిపత్రాన్ని సమర్పించారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు ఐదు కోట్ల జనాభాకు ఒకే ఒక ఎయిమ్స్ సరిపోవడం లేదని ఎంపీ లింగమనేని రమేష్ వివరించారు. భౌగోళిక విస్తృతిని, ప్రాంతీయ అవసరాలను పరిగణనలోకి తీసుకుని రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో ఒక్కొక్కటి చొప్పున ఎయిమ్స్ మంజూరు చేయాలని ఆయన కోరారు. గుండె జబ్బులు, క్యాన్సర్, న్యూరో, అవయవ మార్పిడి, అత్యవసర ట్రామా కేర్ వంటి వైద్య సేవల కోసం ఈ ప్రాంత ప్రజలు వందల కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోందని, ఈ ఇబ్బందులను తొలగించాలంటే ఆయా ప్రాంతాల్లో కొత్త ఆస్పత్రుల నిర్మాణం అవసరమని పేర్కొన్నారు. గతంలో జమ్మూ కశ్మీర్, బిహార్ వంటి చోట్ల ఒకటికి మించి ఎయిమ్స్ సంస్థలను కేంద్రం మంజూరు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఎపికి కూడా అదే ప్రాతిపదికన మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఉన్న మంగళగిరి ఎయిమ్స్‌ను మరింత విస్తరించి కాంప్రహెన్సివ్ క్యాన్సర్ సెంటర్, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ ఇన్‌స్టిట్యూట్, న్యూరోసైన్సెస్, అడ్వాన్స్‌డ్ కార్డియాక్ కేర్ సెంటర్‌లతోపాటు మరిన్ని పడకలు, బోధనా సిబ్బందిని కేటాయించాలని కోరారు.

# దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో 70 స్టేషన్ల అభివృద్ధి పనులు

### దక్షిణ తీర రైల్వే రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్



**గుంతకల్ రైల్వే, ఆగస్టు 4 ప్రభాతవార్త:** దక్షిణ కోస్తా రైల్వే జోన్ జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్ మీడియాతో మాట్లాడుతూ, జూన్–2026 నుండి జోన్ పనితీరుపై వివరాలు వెల్లడించారు. 2026 జూన్ 1 నుంచి కార్యకలాపాలు ప్రారంభించిన దక్షి ణ తీర రైల్వే కొత్త రైల్వే జోన్ ఏర్పాటుకు సంబంధించిన సవాళ్లను విజయవంతంగా కేవలం రెండు నెలల కార్యకలాపాల్లోనే విశేష విజయాలు సాధించిన అధిగమిస్తూ మౌలిక సదుపాయాల అభివృద్ధి, భద్రత, ప్రయాణికుల సేవలు, కార్యనిర్వహణలో విశేష పురోగతి సాధించింది. కొత్త జోన్ ఏర్పాటులో మౌలిక సదుపాయాల నిర్మాణం, సిబ్బంది నియామకం, ఆర్థిక వ్యవస్థ ఏర్పాటు, బడ్జెట్ కేటాయింపు, ప్రాజెక్టుల పునర్విభజన, నియంత్రణ వ్యవస్థల ఏర్పాటు, కార్యాచరణ నియమావళి అమలు వంటి అనేక కీలక పనులు చేపట్టబడ్డాయి. ప్రస్తుతం ఈ జోన్‌లో నాలుగు డివిజన్లు ఉండగా, మొత్తం 3,532 రూట్ కిలోమీటర్లు, 6,455 ట్రాక్ కిలోమీటర్లు (టికెయం) పరిధిలో సేవలు అందిస్తోంది. వార్షిక మూల ఆదాయం సుమారు రూ.15,500 కోట్లు, సరుకు రవాణా 100 మిలియన్ టన్నులకు పైగా ఉండనుంది. ఈ జోన్ పరిధిలో 7 లోకో షెడ్లు, 3 వర్క్‌షాప్‌లు, 7 కోచింగ్ డిపోలు, 4 ఫ్రైట్ డిపోలు, నాలుగు ప్రధాన నౌకాశ్రయాలు ఉన్నాయి. జోన్ ఏర్పడిన నాటి నుంచే భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చారు. గత రెండు నెలల్లో సీనియర్ అధికారులు సుమారు 1,700 రూట్ కిలోమీటర్లు (3,000 ట్రాక్ కిలోమీటర్లు) పరిశీలించి, మౌలిక సదుపాయాలు, ప్రజల అవసరాలు, కొనసాగుతున్న పనులు, భద్రతా ప్రమాణాలను సమీక్షి ంచారు. ప్రస్తుతం 5 కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టులు, 24 మల్టీట్రాకింగ్ పనులు సుమారు రూ.54,479 కోట్ల వ్యయంతో అమలులో ఉన్నాయి. అదనంగా రూ.70,865 కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రణాళిక దశలో ఉన్నాయి. అలాగే భద్రత, రహదారి అనుసంధానాన్ని మెరుగుపరచేందుకు 300కు పైగా రోడ్ ఓవర్ బ్రిడ్జిలు (ఆర్‌ఒబి), అండర్ బ్రిడ్జి(ఆర్‌యుబి)లు నిర్మాణంలో ఉన్నాయి. రాజమహేంద్రవరంలో జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా రైల్వే ఏర్పాట్లపై ప్రత్యేక సమీక్ష చేపట్టింది. కేవలం రెండు నెలల్లోనే విశాఖపట్నం యార్డ్ రీమోడలింగ్ ప్రాజెక్టుకు రూ.300 కోట్ల ఆమోదం లభించింది. ఇందులో అదనంగా ఆరు లైన్లు, 8 నుంచి 14 వరకు ఆరు కొత్త ప్లాట్‌ఫారాలు, ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్, ప్లాట్‌ఫారాల విస్తరణ వంటి పనులు ఉన్నాయి. అలాగే రూ.1,205 కోట్లతో గుంతకల్–బళ్లారి నాలుగు లైన్ల ప్రాజెక్టు, తిరుపతిలో రూ.20 కోట్ల విలువైన రద్దీ నిర్వహణ సదుపాయాలు కూడా ఆమోదం పొందాయన్నారు. నర్సాపూర్–విజయవాడ, గరుడబల్లి–విశాఖపట్నం యార్డ్ రీమోడలింగ్ పనులు పూర్తయ్యాయి. నెల్లూరు–తెలమంచి సెక్షన్‌లో ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ విస్తరించబడింది. దాదాపు 100 లోకోమోటివ్‌లలో 'కవచ్' భద్రతా వ్యవస్థ అమర్చగా, ఈ ఏడాది చివరి నాటికి తొలి 100 కిలోమీటర్ల కవచ్ సెక్షన్ ప్రారంభం కానుంది. ప్రయాణికుల సౌకర్యాల అభివృద్ధిలో భాగంగా రాయనపాడు, మంగళగిరి, కంభం అమృత్ భారత్ స్టేషన్లు ప్రారంభించబడ్డాయి. మరో 70 స్టేషన్ల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. విశాఖపట్నం, తిరుపతి ప్రాంతాల్లో రద్దీ తగ్గించేందుకు మూడో, నాలుగో రైల్వే లైన్లు, సింహాచలం నార్త్, రేణిగుంట యార్డ్‌ల అభివృద్ధి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 4 ట్రైన్‌ఆన్‌డిమాండ్ సేవలను రెగ్యులర్ రైళ్లుగా మార్చారు. 76 ప్రత్యేక రైళ్ల నడిపి దాదాపు 86 వేల మంది ప్రయాణికులకు సేవలందించారు. 408 అదనపు కోచ్‌లు జతచేయడంతో పాటు సింహాద్రి ఎక్స్‌ప్రెస్, గుంటూరు–వికారాబాద్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఐసీఎఫ్ కోచ్‌ల నుంచి ఆధునిక ఎల్‌హెచ్‌బీ కోచ్‌లుగా మార్చారు.

విజయవాడ రైల్వే స్టేషన్‌లో స్లీపింగ్ పాడ్స్, విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో "డెక్కన్ చాయ్" ప్రీమియం క్యాటరింగ్ సేవలు ప్రారంభించారు. రైల్వే రక్షణ దళం (ఆర్‌పిఎఫ్) మొదటి రెండు నెలల్లో 28ఎన్‌డిపిఎస్ కేసులను గుర్తించి, రూ.2.37 కోట్ల విలువైన మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకుంది. విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో విస్తృత పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు 5,152 మంది నిబంధనల ఉల్లంఘనదారులపై చర్యలు తీసుకుంది. కొత్త జోన్ ఏర్పాటు సవాళ్ల మధ్య కూడా దక్షిణ తీర రైల్వే రూ.671 కోట్ల ప్రయాణికుల ఆదాయం, 2.94 కోట్ల మంది ప్రయాణికులు, 3 శాతం వార్షిక వృద్ధి, మొత్తం రూ.2,493 కోట్ల ఆదాయం సాధించి దేశంలోని అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న రైల్వే జోన్లలో ఒకటిగా నిలిచింది. 'స్లిమ్ అండ్ స్మార్ట్ రైల్వే హెడ్‌క్వార్టర్స్' లక్ష ్యంతో తొలి రోజు నుంచే ఈ ఆఫీస్ విధానాన్ని అమలు చేసింది. రైల్వే మహిళా సంక్షేమ సంఘం, క్రీడా సంఘం, సాంస్కృతిక సంఘం, గుర్తింపు పొందిన కార్మిక సంఘాలను ఏర్పాటు చేసి ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చింది. అంతర్జాతీయ యోగా దినోత్సవం, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని మొక్కలు నాటి ఘనంగా నిర్వహిస్తూ పర్యావరణ పరిరక్షణపై తన నిబద్ధతను చాటుకుంద న్నారు. ఈ సమావేశంలో చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ వై.బాలాజీ కిరణ్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (కన్‌స్ట్రక్షన్) అంకుష్ గుప్తా, ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్ బీఎస్‌కే రాజ్‌కుమార్, ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ కె.సాంబశివరావు, ఐజీ ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ ఏ.కే. సిన్హా, చీఫ్ ప్యాసింజర్ ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ షిఫాలి కుమార్, ప్రిన్సిపల్ చీఫ్ సిగ్నల్ టెలికాం ఇంజనీర్ ఓ.వి. సురేష్ కుమార్, ప్రిన్సిపల్ ఫైనాన్షియల్ అడ్వైజర్ డా. పూడి హరిప్రసాద్


**KURNOOL MUNICIPAL CORPORATION**
e-Procurement Notice

Tender Notice No.13-1 to 13-6/General Funds/EE&SE/Knl/26-27, dt.04-08-2026 (3 Days Short Tender) & Tender Notice No.13-7 to 13-10/General Funds/EE&SE/Knl/26-27, dt.04-08-2026

| Name of the Scheme | General Funds (3 Days Short Tender) | General Funds |
|---|---|---|
| No. of Works | 06 | 04 |
| Bid document download starting date | 07/08/2026 at 5.30 P.M | 10/08/2026 at 5.30 P.M |
| Bid document download end date | 12/08/2026 at 4.00 P.M | 28/08/2026 at 4.00 P.M |
| Last Date & Time for receipt of Bids | 12/08/2026 at 5.00 P.M | 28/08/2026 at 5.00 P.M |
| Commercial Bid Opening Date | 12/08/2026 at 5.30 P.M | 28/08/2026 at 5.30 P.M |

Further details and Corrigendum can be seen @ e procurement market place at ww.tender.apeprocurement.gov.in Commissioner, Kurnool Municipal Corporation, Kurnool.
For Contact 9849908500, 9849908470.
-Commissioner, Kurnool Municipal Corporation, Kurnool.

7-8pg4_7-8pg4.qxd 06/Aug/26 11:09 PM Page 1



వార్త

అభిప్రాయాలను మార్చుకోలేని వ్యక్తి తన తప్పుల్ని సరిదిద్దుకోలేడు. నేటి కంటే రేపు ఎక్కువ వివేకం ప్రదర్శించాలనుకుంటే మనిషిలో మార్పు అవసరం.

న-తిరుక్కురళ్

# ప్రజారోగ్యాన్ని కాటేస్తున్న కాలుష్యం

కాలుష్య నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణ యోగ్యం కానీ విధానాలతో ప్రయోగాలు చేస్తూ రోజు రోజుకు సమస్యను మరింత జటిలం చేస్తున్నారు. అన్నిటి కంటే ముఖ్యంగా కాలుష్య నివారణకు రూపొందిస్తున్న నిబంధనలను, చట్టాలను త్రికరణశుద్ధిగా అమలు చేయక పోవడంతో పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. ఫలితంగా దేశవ్యాప్తంగా కోట్లాది మంది రకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. ఇందులో కొందరు దీర్ఘకాలిక వ్యాధుల బారినపడి మంచానికే పరిమితమై అసువులు బాస్తున్నారు. అంతకంతకు కాలుష్యమేఘాలు కమ్ముకోవడం ఆందోళన కలిగించే అంశం. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి ఎలా ఉన్నా నగరాల్లో పరిస్థితి మాత్రం దారుణంగా తయారవుతున్నది. వర్షాకాలం ముఖ్యంగా చలికాలంలో పరిస్థితి అదుపు తప్పిపోతున్నదని పర్యావరణ శాస్త్రవేత్తలు ఏనాటి నుంచో హెచ్చరిస్తూనే ఉన్నారు. భారత్‌లో ఢిల్లీతోసహా అనేక నగరాల పరిస్థితి యేడాది యేడాదికి దారుణంగా తయారవుతున్నది. ముఖ్యంగా దీపావళి పండుగ సందర్భంగా పాలకులు విధించే నిబంధనలను కొందరు పాటించకపోవడం, ఇష్టానుసారంగా దీపావళి మందులు కాల్చడంతో కాలుష్యం పరాకాష్ఠకు చేరుతుందనే చెప్పొచ్చు. గత నాలుగైదు ఏళ్లుగా ఢిల్లీ లాంటి నగరాల్లో పది రోజులకు పైగా పాఠశాలలకు సెలవులు ప్రకటించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇక కోల్‌కతా, ముంబయి నగరాలతో పాటు దక్షిణాది బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, వాయు నాణ్యత క్షీణిస్తున్నది. ఢిల్లీకి పొరుగునున్న యుపి, హర్యానా, పంజాబ్, రాజస్థాన్‌లలో కూడా రోగధూళి విస్తరిస్తున్నాయి. దేశంలో ఆరు మెట్రోనగరాలు బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, ముంబాయి, హైదరాబాద్, ఢిల్లీ, తదితర నగరాల్లో జరిపిన సర్వేల్లో విస్తుపోయే విషయాలు వెలుగు చూశాయి. నీటి, గాలి నాణ్యత వాతావరణ మార్పులు అటవీ విస్తీర్ణం, చెత్త నిర్వహణ, తదితర అంశాలపై జరిపిన ఆ సర్వేలో వాయుకాలుష్యం నగర జీవి ఊపిరితిత్తులకు పోట్లుపోడుస్తున్నదన్న విషయం వెలుగుచూసింది. కొన్ని నగరాల్లో వాయుకాలుష్యం తీవ్రంగా ఉన్నదని వెల్లడయింది. మరికొన్ని ప్రాంతాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్ నగరంలో నీటి, వాయు కాలుష్యంతోపాటు నిర్మాణ రంగం వల్ల వెలువడే గాలిలో ధూళికణాలు అధికంగా ఉన్నట్లు బయటపడింది. మరొకపక్క గ్రామాల నుండి నగరాలకు వలసలు పెరిగిపోవడం, ఒక పద్ధతి, ప్రణాళిక లేకుండా కాలనీలు వెలుస్తున్నాయి. మురికివాడల నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమం తీసుకుంటున్నా, మరొకపక్క వలసలతో అవి ఎక్కడికక్కడ పెరిగిపోతున్నాయి. కాలుష్యాన్ని తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా ఫలించడం లేదు. ఆరేడేళ్ల క్రితం భారత్‌లో ఎంపిక చేసిన 102 నగరాల్లో ధూళికణాల ముప్పును ఇరవై నుండి ముప్పైశాతం మేర తగ్గించేందుకు జాతీయ వాయుశుద్ధి కార్యక్రమాన్ని ఆరంభించారు. ఆతర్వాతక్రమేపీ మరో ముప్పైనగరాలకు పైగా విస్తరించారు. 2025-26 నాటికి సూక్ష్మకణాలను నలభైశాతానికి నియంత్రిస్తామంటూ లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాదాపు ఏడువేల కోట్ల రూపాయల వరకు వెచ్చించినా పరిస్థితుల్లో పెద్దగా మార్పురాలేదు. పశ్చిమ బెంగాల్, పంజాబ్, యుపి, మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల్లో నిబంధనలు పట్టించుకోవడం లేదు. అంతర్జాతీయంగా ప్రధానంగా చైనా, అమెరికా లాంటిదేశాలు వాయు కాలుష్యాన్ని నియంత్రించడంలో సఫలీకృతం అవుతున్నట్లు అనేక అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. కాలుష్యానికి మూలమైన దాదాపు ఐదువందలకుపైగా కారు మోడళ్లను నిషేధించి ప్రజారవాణా వ్యవస్థను కాలుష్యరహితంగా మార్చేందుకు చైనా తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి. బొగ్గు ఆధారిత విద్యుత్ కర్మాగారాల నిర్మాణానికి దాదాపు ఆయా దేశాలు ఫుల్‌స్టాప్ పెట్టాయి. కానీ మన దేశంలో నేటికీ వాటిని కొనసాగించడమేకాక కొత్త, కొత్త ప్రాజెక్టుల వైపు అడుగులు వేస్తున్నారు. అడవుల సంరక్షణకు ఎన్నో దేశాలు పటిష్టమైన చర్యలు తీసుకుంటూ కాపాడుకుంటున్నాయి. మనదేశంలో పరిస్థితి అందుకుభిన్నంగా ఉన్నదేమోననిపిస్తున్నది. రోజూ దాదాపు 330 హెక్టార్లకు పైగా అటవీ సంపద హరించుకుపోతున్నది. మరొకపక్క పర్యావరణాన్ని కాలుష్యం చేస్తూమోతాదుకు మించిన పొగను వదులుతున్న వాహనాలు భారత్‌లో కోట్ల సంఖ్యలో ఉండొచ్చు. వాటిని నియంత్రించేందుకు ఎన్నోచట్టాలు తీసుకువచ్చారు. నిబంధనలను విధించారు. జరిమానాలు వేస్తున్నారు. అన్నికాగితాలకే పరిమితమవుతున్నాయి. పెట్రోలు, డీజిల్‌లో జరుగుతున్న కల్తీ ఈకాలుష్యాన్ని మరింతపెంచుతున్నది. వాహన కల్తీని నిరోధించేందుకు అధికారగణం తీసుకుంటున్న చర్యలు ఫలితాలు ఇవ్వడం లేదు. మొత్తం మీద తీవ్రస్థాయిలో వెలువడుతున్న విషవాయువుల వల్ల పర్యావరణం విషతుల్యంగా మారి ప్రజారోగ్యాన్ని కాటేస్తున్నది. గతంలో పర్యావరణ పరిశోధన శాస్త్రజ్ఞులు చేసిన అధ్యయనంలో 132దేశాల కంటే భారత్ అట్టడుగునున్నట్లు వెలుగుచూసింది. ధూళికణాలు ఉండాల్సినస్థాయికన్నా ఐదు రెట్లు అధికంగా ఉండి శ్వాసకోశ సమస్యల నుంచి కేన్సర్‌దాకా అనేక వ్యాధులకు కారణమవుతున్నాయని ఆ నివేదిక వెల్లడించింది. ప్రత్యేకించి భావితరంబాలికలబతుకు దీపాలను ఈకాలుష్యం చిదిమేస్తున్న విషయం వెలుగుచూసింది. ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఈ కాలుష్య భూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమస్య తీవ్రతను గుర్తించి నివారణకు ఆచరణయోగ్యమైన విధానాలు ప్రకటించడమేకాదు, అమలుకు త్రికరణ శుద్ధిగా కృషిచేయాలి. అన్నిటికంటే ముఖ్యంగా పర్యావరణం పట్ల ప్రజల్లో అవగాహన పెంచేందుకు కృషి జరగాలి.



పేదరికం కారణంగా ఇంతవరకూ ఏ దేశం సమిసిపోలేదు. అవినీతి కారణంగానే దేశాలు నేలమట్టమయ్యాయి.

నానీ పాల్కీవాలా



ఇతరులు అనుసరించడానికి, తమనే ఉదాహరణగా తీసుకోవాలని తమకు తామే ఎవరైతే అనుకుంటారో వారు అభివృద్ధి చెందలేరు.

గోల్డ్‌స్మిత్

# ప్రజావాక్కు



### జనరిక్ ఔషధాలపై సుంకాలు

అమెరికా దిగుమతి చేసుకునే జనరిక్ ఔషధాలపై భారీగా సుంకాలు విధించే ప్రతిపాదన ఆందోళన కలిగించే పరిణామం. జాతీయ భద్రత పేరుతో ఇలాంటి చర్యలు తీసుకోవడం ఆరోగ్య రంగంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. అమెరికాలో ఉపయోగించే ప్రిస్క్రిప్షన్ ఔషధాల్లో పెద్దభాగం జనరిక్ మందులేకావడంతో, వాటి సరఫరాకు ఆటంకం ఏర్పడితే మధుమేహం, క్యాన్సర్, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న కోట్లాది మందిరోగులు ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉంది. ప్రపంచ ఔషధ రంగంలో భారత్‌కు ప్రత్యేక స్థానం ఉంది. తక్కువ ఖర్చుతో నాణ్యమైన జనరిక్ మందులను అందిస్తూభారత్ అనేక దేశాల అవసరాలను తీర్చుతోంది. ఔషధాల సరఫరాను అడ్డుకునే విధానాలు అమలు చేస్తే మందుల కొరతతో పాటువైద్య ఖర్చులుకూడా పెరిగే అవకాశంఉంది. దీని ప్రభావం ముఖ్యంగా సాధారణ ప్రజలు, తక్కువ ఆదాయ వర్గాలపై ఎక్కువగా పడుతుంది.

- హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అసెంబ్లీలో చోటు సంపాదించిన వ్యూహకర్త

ఎన్నికల వ్యూహకర్తగా దశాబ్దం పాటు వెలిగిన ప్రశాంత్ కిశోర్ బీహార్ అసెంబ్లీలోకి తన పార్టీ తరపున ఏకైక సభ్యునిగా అడుగిడుతున్నారు. 2014 ఎన్నికల్లో మొదటి సారిగా బీజేపీ తరపున వ్యూహకర్తగా పనిచేసి అందరి దృష్టిని ఆకర్షించిన ఆయన తరువాత దేశవ్యాప్తంగా పలు పార్టీల ఎన్నికలకు పనిచేశారు. 2024లో బీహార్ లో జనసురాజ్ పార్టీ స్థాపించారు. తన నాయకత్వంలో గత ఎన్నికల్లో ఆ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా పోటీ చేసినా విజయం నాస్తి. ఇప్పుడు మళ్లీ అదేబీజేపీ తననూతనజాతీయ అధ్యక్షుని స్థానం ఖాళీచెయ్యగా వచ్చిన ఉప ఎన్నికలో, దానికి ఎదురొడ్డిమొదటిసారిగా పోటీ చేసిన ఆయన విజయాన్ని అందుకున్నారు. ఆ స్థానం బీజేపీకి కంచుకోట.

- డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

### సర్ తప్పులకు అవకాశం

రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఓటరు ప్రక్షాళన జాబితాలో భాగంగా ఇదివరకే పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారంలో ఏవైనా తప్పులు ఉంటే సవరణలకు 10వతేదీ వరకు అవకాశం ఉంది. కావున ఇంకా ఎవరైనా ఫారాలు బూత్ లెవెల్ అధికారులకు ఇవ్వని వారు ఎవరైనా ఉంటే త్వరగా ఇవ్వాలని అధికారులు సూచిస్తున్నారు.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### దొంగబాబాలదే పెత్తనమా!

ఆకివీడు దగ్గర ప్రభుత్వ భూమిలో చర్చి ఉన్నదని ఆభూమిని స్వాధీనం చేసుకుంటున్నారు అక్కడి పోలీసులు. మరి రాష్ట్రంలో దొంగబాబాలు ఆక్రమించిన ప్రభుత్వ భూముల సంగతి ఏమిటి ? శాపాలు పెడతారని ప్రభుత్వానికి భయమా !మీకు ఆ భయంఅవసరం లేదు. హేతువాదులు ఉన్నారు. బాబాలకు విరుగుడు మందు మావద్ద ఉంది. నెహ్రూ ప్రధానిగా ఉన్నపుడు దేశంలో బాబాలు ఎక్కడ కనిపించేవాళ్ళు కాదు. ఒకవేళ ఉన్నా జనం ఉతికి ఆరేస్తారనీ భయం కావచ్చు. ఈరోజు సాక్షాత్తు పార్లమెంటు భవన ప్రారంభానికి వందమంది బేతాళ మాంత్రికులు వచ్చారు. వారికి ప్రధాని సాష్టాంగపడ్డాడు. అమరావతి కరకట్ట మీద నదీపరివాహిక సూత్రాలకు విరుద్ధంగా నిర్మించిన ఆశ్రమాల సంగతి ఏమిటి? నీళ్ల తాగితే రోగాలు పోతాయని చెప్పుకునే నీళ్ళరాజు ఆశ్రమం ఇవన్నీ అక్రమనిర్మాణాలే! వీటిని ఎందుకు కూల్చరు? మరి ఆకివీడులో చర్చిని కూలుస్తున్నట్లుగా రాష్ట్రంలో దొంగబాబాలు ఆక్రమించిన భూములను కూడా స్వాధీనం చేసుకోండి. అపుడు రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని నమ్ముతారు.

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### యువత జాగ్రత్త

యువత దేశ భవిష్యత్తుకు బలమైన పునాది. సిగరెట్, గుట్కా, మద్యం, మత్తు పదార్థాలు వంటి వ్యసనాలు శారీరక, మానసికఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. సోషల్ మీడియా, మొబైల్ ఆన్‌లైన్ గేమ్‌లను అతిగా ఉపయోగించడం కూడా హానికరమైన అలవాట్లే. ఈవ్యసనాలు చదువు, ఆరోగ్యం, కుటుంబ ఆనందంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. ప్రతిరోజూ వ్యాయామం, యోగా, ధ్యానం చేయడం మంచిది. పుస్తకాలు చదవడం, కొత్తనైపుణ్యాలు నేర్చుకోవడం అలవాటు చేసుకోవాలి. సమస్యలు ఎదురైనప్పుడు కుటుంబ సభ్యులు లేదా ఉపాధ్యాయులతో మాట్లాడాలి. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ లక్ష్యసాధనకు కృషిచేయాలి. చెడు వ్యసనాలకు దూరం గా ఉండి ఆదర్శ యువతగా సమాజానికి స్ఫూర్తిగా నిలవాలి.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### తెరముందు కథ

తెరలేపారు. తెరదించారు వెనుక విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయంటే అతిశయోక్తికాదు. వెండితెర, బుల్లితెర, బుజ్జితెర పలువిధాలుగా మార్పుచెందింది. ఒకప్పుడు సినిమా హాల్లో, సిల్వర్ స్క్రీన్‌కు రక్షణగా తెరుండడం చాలా మందికి తెలిసే ఉంటుంది. ఇక దోమ తెర ఆరోగ్యానికి చిహ్నం. ప్రేక్షక రారాజులకు పరదాకు అవినాభావ సంబంధం ఉంది.

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన వి ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు
మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# జీవకళ కోల్పోతున్న 'చేనేత'!

**భారత ప్రభుత్వం చేనేత దినోత్సవాన్ని ప్రకటించి దశాబ్ద కాలం గడిచినా ప్రధానమంత్రి దేశ విదేశాలలో తరచుగా మాట్లాడుతూ విశ్వగురు పాత్ర పోషించే అవకాశం కేవలం చేనేత రంగానికే ఉందని చెబుతున్నా చేనేతకు సంబంధించిన అన్నిరకాల వస్త్ర ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం ఎన్నడు లేని విధంగా టెక్స్‌టైల్స్‌తో సమానంగా చేనేతకు జిఎస్టిని విధించింది. అంగట్లో అన్నీఉన్నా అల్లునినోట్లో శనిఅన్నట్టు బడ్జెట్ కాగితాల్లో వేలకోట్లు కనిపిస్తున్నా చేనేతకు అరకొర నిధులు కేటాయిస్తున్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి నిధుల కొరతతోకొట్టుమిట్టాడుతుంటే ప్రభుత్వాలు మాత్రం వందల కోట్లు ఖర్చుచేస్తూ పర్యటనలు ప్రచారాలతో హంగు ఆర్భాటాలతో వృధాఖర్చు చేస్తున్నారు. పాలకులకు చేనేత సంక్షేమంపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే ప్రచారాల ఆర్భాటాల వెనుక ఉన్న వృధా ఖర్చులను తక్షణమే అరికట్టి వందల కోట్లను నేరుగా చేనేత రంగానికి మళ్లిస్తేనే చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండుతాయి.**



డాక్టర్ చిక్కా దేవదాసు

చేనేత భారతదేశపు సాంస్కృతిక సుసంపన్నమైన వారసత్వానికి ప్రతీక. వేల సంవత్సరాలుగా భారతీయుల జీవన విధానంలో అంతర్భాగంగా బాసిల్లుతూ చేనేతకు ప్రత్యేక స్థానం ఉంది. దీనికి తోడు చేతితో నూలు వడకడం, చేనేత వస్త్ర ఉత్పత్తులలో వృత్తి నైపుణ్యంలో చేనేత కార్మికుడు ఎవరికి తీసిపోడు. స్వాతంత్ర్య పోరాట ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన రాట్నం నేడు రక్షణకు నోచుకోలేక విలవిలలాడుతుంది. విదేశీ వస్త్ర బహిష్కరణ ఆనాటి ఆంగ్లేయుల ప్రభుత్వాన్ని బెంబేలెత్తించింది. ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాదిమందికి అధిక సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న చేనేత పరిశ్రమ సాటిలేని పనితనం, వారసత్వ అనుభవం గల ఈ ప్రాచీన పరిశ్రమకు మన దేశపు చేనేత వస్త్రాల నైపుణ్యం, కళాత్మకత ప్రపంచమంతటా మన్ననలు పొందాయి. ఒకప్పుడు ఎంతో గర్వంగా దేశానికే ప్రతిష్టతెచ్చే విధంగా మనగలిగిన చేనేతకు, చేనేత కార్మికులకు స్వాతంత్ర్యనంతరం నుండి నేటివరకు వచ్చిన ప్రభుత్వాలు, పాలకులు చేనేత పరిశ్రమను రక్షి స్తామని, చేసేది గోరంత... చెప్పేది కొండంత అన్న చందాన గొప్పగానే చెబుతున్నా ఆచరణకు ఆమడ దూరంలో విధివిధానాలు రూపొందిస్తూ సరైన ప్రోత్సాహకం అందించక చేనేత కార్మికుల బతుకు లను భారంగా మారుస్తూ చేనేత పరిశ్రమను నేడు అంత రించే దశకు దిగజారుస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోచేనేత వస్త్ర ఉత్పత్తులకు, ముచ్చట గొలిపే పనితనానికి, కళాత్మక తతో తయారైన వస్త్రాలకు ఆదరణ లభించడానికి అందం ఒకటే ప్రధానం కాదు, నేసిన వస్త్రంలోని ప్రతి అంగుళం యంత్ర సహాయం లేకుండా చేనేత కళాకారుడు చూపగల కళా నైపుణ్యానికి ప్రత్యక్ష నిదర్శనం. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో చేనేత కార్మికులు అప్పుల బారిన పడి ఆకలి చావులు, ఆత్మహత్యలతో నిండునూరేళ్ళు బతకాల్సిన నేత న్నలు ప్రభుత్వ చేనేత పథకాలు, విధివిధానాలు వికటించి, పేదరికంతో అనారోగ్యంతో రోగాల బారినపడి, తిండి దొరకక మృత్యులోగిళ్లలోకి వెళుతున్నారు. ప్రభుత్వాల ఉదాసీన వైఖరి నిర్లక్ష్యం వల్ల ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన బతకలేక పూటగడవక బతుకు పోరుబాట పట్టలేక యాచక వృత్తి ఆశించలేక, ప్రభుత్వాన్ని నిలదీసే శక్తి లేక, పని భద్రత లేక, కనీసం వేతనాలు అందక, సౌకర్యాలు కరువై, భవిష్యత్తుపై భరోసా లభించక చేనేత కార్మికులు నేసే మగ్గం దారమే ఉరితాడుగా నిండు ప్రాణాలను బలి తీసుకుంటూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి డిక్లరేషన్ ఎన్నికల మేనిఫెస్టోలో చేనేత రంగానికి అనేక హామీలు ఇచ్చి అధికారంలోనికి రాగానే చేనేత కార్మికుల సంక్షేమం కోసం అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోకపోగా 45 మంది చేనేత కార్మికులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికులకు కొత్త పథకాలు అమలు చేయ కపోగా పాత పథకాలకి కోతలు విధిస్తూ నమ్మినచేనేతలను, చేనేత కార్మికులను నిట్ట నిలువునా మోసం చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదే. దశాబ్ద కాలంగా తెలంగాణ ప్రభుత్వం చేనేత సహకార సంఘాల వద్ద టెస్కో ద్వారా చేనేత వస్త్ర ఉత్పత్తులను చేనేత కార్మికులకు పని కల్పిం చాలనే ఉద్దేశంతో జీవో నెంబర్ 1 ద్వారా చేనేత సహకార సంఘాలలో ఉత్పత్తి అయిన వస్త్రాలను టెస్కో ద్వారా కొనుగోలు చేసి వాటిని గురుకుల



పాఠశాలలకు షర్టింగ్, షూటింగు, దుప్పట్లు, తువాళ్లు, కార్పెట్లు, ప్రభుత్వ ఆసు పత్రులు, కారాగారాలు, హాస్టళ్లకు సప్లైజరిగేది. అలా ఇప్పటి వరకు కొనసాగింది. కానీ నేటి తెలంగాణ ప్రభుత్వం దీనికి వ్యతిరేకంగా జీవో నెంబర్ 15 తీసుకొచ్చి టెస్కో ద్వారా కాకుండా బహిరంగ టెండర్ ద్వారా తీసుకోవాలని నిర్ణయిం చడం వలన నాలుగు నెలలుగా మగ్గాల ద్వారా ఉత్పత్తి అయిన వస్త్రాల కొనకపోవడం వలన మగ్గాలు మూతపడ్డా యి. చేనేత కార్మికులు రోడ్డున పడి అడుక్కుతినే పరిస్థితి ఏర్పడింది. ఈ ప్రభుత్వానికి కాంట్రాక్టులు, కమీషన్ల పైనే ఆసక్తి ఉంది తప్ప, చేనేత రంగ సమస్యలు మాత్రం పట్టిం చుకోకుండా మూలిగే నక్క మీద తాటికాయ పడ్డ చందాన కొత్తగా తెచ్చిన టెండర్ విధానం చేనేత రంగానికి, చేనేత కార్మికులకు తీవ్ర నష్టం జరగడమే కాకుండా సహకార సంఘాలను నిర్వీర్యం చేసేందుకే ప్రభుత్వం కుట్రచేస్తుంది. చేనేత నూతన టెండర్ విధానం తక్షణమే రద్దుచేసి పాత టెండర్ విధానాన్ని అమలు చేయాలి. చేనేత సహకార సంఘాలకు 13ఏళ్లుగా ఎన్నికలు నిర్వహించకుండా 15 దఫాలుగా చేనేత సహకార సంఘాలకుపర్సన్ ఇంఛార్జిలతో కొనసాగించి సంఘాలను తీవ్ర నష్టానికి గురి చేసిఎట్టకేలకు ఎన్నికలు నిర్వహించింది. కానీ వెంటనే టెస్కోకు పూర్తి పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి సహకార సంఘాలకు రక్షణగా నిలవాలి. 30నెలల కాంగ్రెస్ప్రభుత్వం సభల ద్వారా చేనేత రుణమాఫీ చేస్తామని పదేపదే చెప్పి అమలు చేయలేదు. కానీ చేనేత కార్మికుల పోరాటాలద్వారా ఎట్టకేలకు ఎంతో కాలంగా ఎదురుచూసిన చేనేత కార్మికుల చేనేతల రుణమాఫీ జరిగింది. చేనేత పొదుపు పథకం ఏప్రిల్ 25 నుండి అమలులో ఉన్నప్పటికీ చేనేత కార్మికులు 16 నెలలుగా క్రమంతప్పకుండా రికవరీ డిపాజిట్ బ్యాంక్ ఖాతాలో జమ చేయగా ప్రభుత్వవాటా మాత్రం కేవలం రెండునెలలు మాత్రమే జమ చేసింది. తక్షణమే ప్రభుత్వ వాటాను చేనేత కార్మికుల ఖాతాలో జమ చేయాలి. చేనేత భరోసా పథకం కార్మికులకు సంవత్సరానికి 18వేలు, అనుబంధ కార్మికునికి 6000 వేలు అందజేస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటికీ అమలుకు నోచుకోలేదు, వెంటనే అమలు చేయాలి. తెలంగాణ చేనేత సహకార సంఘాలకు ఇచ్చిన క్యాష్ క్రెడిట్ రుణాలు మాఫీచేస్తామని ఇప్పటికీ అమలుజరగలేదు. ఎలాంటి షరతులు లేకుండా చేనేత బీమా పథకంలో 60 సంవత్సరాలు పైబడినవారికి నష్టపరిహారం ప్రభుత్వం వద్ద 16 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయి. విడుదల చేయాలి. 28 నెలలుగా పావలా వడ్డీ పథకం ద్వారా చేనేత సహకార సంఘాలకు ఇవ్వాల్సిన పావలా వడ్డీ రుణాలు వెంటనే విడుదల చేయాలి. చేనేత సహకార సంఘాలకు ఇవ్వాల్సిన మార్కెటింగ్ ప్రోత్సాహకాలు 20శాతం రిబేట్ విడుదల చేయాలి. నకిలీ ప్రింటెడ్ వస్త్రాల అరికట్టి చేనేత రిజర్వేషన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి. రైతుల ధాన్యం కొనుగోలు చేసినట్లుగా చేనేత వస్త్రాలు, దేవతామూర్తులకు సమర్పించే వస్త్రాలు, భక్తులకు అందించే ఆశీర్వచన వస్త్రాలు చేనేతలో తయారైతే దైవ సేవతోపాటు సంప్రదాయ సంరక్షణ కూడా సాధ్యమవుతూ దేవాలయాలకు ప్రతి సంవత్సరం లక్షలాది వస్త్రాలు అవసరమవుతాయి కాబట్టి, ఈ అవసరాన్ని చేనేత రంగం ద్వారా తీర్చే విధానాన్ని ప్రభుత్వాలు అమలు చేస్తే వేలాదిమంది చేనేత కార్మికులకు స్థిరమైన ఉపాధిలభిస్తుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతూ అంతరించిపోతున్న సంప్రదాయ చేనేత వృత్తులకు పునర్జీవం లభిస్తుంది. భారత ప్రభుత్వం చేనేత దినోత్సవాన్ని ప్రకటించి దశాబ్ద కాలం గడిచినా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ విదేశాలలో తరచుగా మాట్లాడుతూ విశ్వగురు పాత్ర పోషించే అవకాశం కేవలం చేనేత రంగానికే ఉందని చెబుతున్నా చేనేతకు సంబంధించిన అన్ని రకాల వస్త్ర ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం ఎన్నడు లేని విధంగా టెక్స్‌టైల్స్‌తో సమానంగా చేనేతకు జిఎస్టిని విధించింది. అంగట్లో అన్నీ ఉన్నా అల్లునినోట్లో శని అన్నట్టు బడ్జెట్ కాగితాల్లో వేల కోట్లు కనిపిస్తున్నా చేనేతకు అరకొర నిధులు కేటాయిస్తున్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి నిధుల కొరతతో కొట్టుమిట్టాడుతుంటే ప్రభుత్వాలు మాత్రం వందల కోట్లు ఖర్చు చేస్తూ పర్యటనలు ప్రచారాలతో హంగు ఆర్భాటాలతో వృధా ఖర్చు చేస్తున్నారు. పాలకులకు చేనేత సంక్షేమంపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే ప్రచారాల ఆర్భాటాల వెనుక ఉన్న వృధా ఖర్చులను తక్షణమే అరికట్టి వందల కోట్లను

# చుక్కలనంటుతున్న ఎరువుల ధరలు

కామిడి సతీష్ రెడ్డి

ఎల్‌నినో ప్రభావంతో సరైన వర్షాలు లేక ఆందోళన చెందుతున్న రైతులకు ఎరువుల ధరలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలున్నాయి. దీనికి తోడు ప్రభుత్వం ధరలు పెంచడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం సాగు చేసిన పంటలకు యూరియా, సాగు చేయాల్సిన పంటలకు డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల అవసరం ఉంది. రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుంటున్న వ్యాపారులు ఎమ్మార్పీ కంటేఎడా, పెడా పెంచి సొమ్ము చేసుకుంటున్నారు. అన్ని జిల్లాల్లో వర్షాలు అంతంత మాత్రంగానే ఉండడంతో ఇప్పటి వరకు సగం మాత్రమే సాగు చేశారు. వర్షాలు కురిస్తే మిగతా పంటలు సాగు చేయాలని రైతులు ఎదురుచూస్తున్నారు. పశ్చిమాసియా యుద్ధ పరిస్థితులు, ఎరువుల తయారీకి అవసరమైన ముడిపదార్థాల దిగుమతి ఖర్చులు పెరగడం, సరఫరా నిలిపివోయిందని సాకులు చెప్పి మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీంతో పలుచోట్ల డీఏపీ, యూరియా నిల్వలు లేక రైతులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. డీఏపీ ఒక్కో బస్తాకు రూ.1,350 ఎమ్మార్పీ ఉంటే రూ. 1,700 నుంచి రూ.2,000 వరకు విక్రయిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. యూరియా బస్తా రూ.266కు అమ్మాల్సి ఉండగా రూ.400కు విక్రయిస్తున్నారు. కాంప్లెక్స్ ఎరువులు రకాలను బట్టి రూ.1,200 నుంచి రూ.2,000ల వరకు ధర ఉంది. కొన్ని రోజుల క్రితమే ప్రభుత్వ ధరలను పెంచింది. ఒక్కోబస్తాను రూ.125ల నుంచిరూ.650ల వరకు పెంచింది. కాంప్లెక్స్ ఎరువులు పెంచకముందు బస్తాకు రూ.400 నుంచి రూ.600 వరకు విక్రయిస్తున్నారు. అయితే ధరలు పెంచిన తర్వాత 20:20:0:13 రూ. 3వేలకు విక్రయిస్తున్నారని రైతులు వాపోతున్నారు. అన్ని జిల్లాల్లో అధిక ఎకరాల్లో పంటలు సాగుచేస్తారని అంచనా. అందుకు అన్ని రకాల ఎరువులు లక్షల టన్నుల ఎరువుల అవసరమని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. అయితే ఇప్పటి వరకు మార్కెట్‌లో 40శాతం ఎరువులు నిల్వలు కూడా లేవని కొందరు వ్యాపారులు చెబుతున్నారు. రైతులకు ఎరువులు కావాలంటే ముందు యాప్‌లో నమోదు చేసుకోవాలి. అలా అయితేనే ఎరువులు దొరుకుతున్న పరిస్థితి. ఇందులోనూ రాజకీయ నేతల ప్రభావం ఉన్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. రాజకీయ నాయకులు చెప్పిన సమయానికి యాప్‌లో నిల్వలు ఉంచి వారు బుకింగ్ చేసుకున్నతర్వాత మూసేస్తున్నారు. అప్పటికే ఆయా దుకాణాలకు కేటాయిం చిన ఎరువులు ఖాళీ అయిపోతున్నాయి. రైతులు బుక్ చేసుకుందామనే లోపే నిమిషాల వ్యవధిలో ఖాళీ కావడంతో ఎరువుల కోసం నానాఅవస్థలు పడుతున్నారు. సాగులో ఎరువుల వినియోగం ఏటేటా పెరుగుతోంది. ఎరువు బస్తా లేనిదే పంటలు పండవన్న భావనలో రైతులు ఉం టున్నారు. ఎకరాకు గతేడాది మూడు బస్తాలు వేస్తే, ఈసారి నాలుగు బస్తాలకు పెంచుతున్నారు. వానాకాలం ప్రారంభంలో కురిసిన వానలకు రైతులు పత్తి, కంది, మొక్క జొన్న ఇతర పంటలు సాగు చేశారు. తడిలేక మొలకలు ఎండిపోతున్నాయి. పంటలపై యూరియాను నీటిలో కలిపి పిచికారీ చేయాలని అధికారులే సూచిస్తున్నారు. అయితే మార్కెట్‌లో యూరియా దొరకని పరిస్థితి. కాంప్లెక్స్ ధరలు అధికంగా ఉండడంతో యూరియాపై ఎక్కువ దృష్టి సారిస్తున్నారు. ఒక్క బస్తా అవసరం ఉన్నచోట రెండు బస్తాలను వినియోగిస్తున్నారు. దీంతో యూరియా కొరత ఏర్పడుతోంది. రవాణా జాప్యం వల్ల కూడా కొంత సమస్యకు దారి తీస్తోందని చెబుతున్నారు. ●

# విద్య ఆశయాలు ఘనం, పంపిణీలో విలంబనం!

రామ కిష్టయ్య సంగన భట్ల

పాఠశాల పునఃప్రారంభమై నెలరోజులు దాటిపోతున్నా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందాల్సిన విద్యా కిట్లు పూర్తిస్థాయిలో చేరకపోవడం విద్యా పరిపాలనా యంత్రాంగపు ప్రణాళికారాహిత్యానికి, నిరంతర అలసత్వానికి నిదర్శనంగా నిలుస్తోంది. విద్యా సంవత్సరం తొలి రోజునుంచే సమాన అవకాశాలతో, నాణ్యమైన చదువును అందించడంతో పాటు పేద కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించాలనే ఉన్నతాశయంతో ప్రభుత్వం ఉచితంగా రెండు జతల యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్లు, నోట్ బుక్కు, పాఠశాల బ్యాగు, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, టైలతో కూడిన సమగ్ర విద్యా కిట్లను ప్రతి ఏటా పంపిణీ చేస్తోంది. తొలి రోజు నుంచే విద్యార్థులందరూ ఎలాంటి ఆత్మన్యూనతా భావానికి లోనుకాకుండా సమభావనతో, ఆత్మవిశ్వాసంతో తరగతి గదుల్లోకి అడుగు పెట్టాలన్న ఈ శ్రేయోరాజ్య ప్రాథమిక లక్ష్యానికి క్షేత్రస్థాయిలోని నిర్వహణ లోపాలు తీవ్ర విఘాతం కలిగిస్తున్నాయి. చిరిగిపోయిన, వర్ణం వెలిసిన పాత దుస్తులతోనే బడికి వస్తున్న పిల్లల దృశ్యాలు ఒకవైపు కాగా, కొనుగోలు శక్తి లేక తోటి విద్యార్థుల నుంచి కాగితాలు అడిగి తెచ్చుకుని నోట్లు రాసుకుంటున్న దృశ్యాలు మరొకవైపు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కనిపిస్తుండటం విద్యా వ్యవస్థ తీరుపై తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ప్రభుత్వ విద్యా సంక్షేమ పథకాల విస్తృతిని పరిశీలిస్తే, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలతో పాటు కేజీబీవీలు, మోడల్ పాఠశాలలు, గురుకులాల్లో అభ్యసిస్తున్న లక్షలాది మంది విద్యార్థులకు విద్యా సామగ్రిని ఉచితంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిసారీ బడ్జెట్‌లో వందల కోట్ల రూపాయలు కేటాయిస్తోంది. నేటి ఆర్థిక పరిస్థితుల్లో ఒక సగటు నిరుపేద శ్రామిక కుటుంబానికి ఇద్దరు పిల్లలు ఉంటే, వారి విద్యా సామగ్రి, నూతన దుస్తుల కొనుగోలుకే బహిరంగ మార్కెట్లో వేలాది రూపాయలు వెచ్చించాల్సివస్తుంది. అటువంటి ఆర్థిక భారాన్ని తగ్గించడమే కాకుండా, పాఠశాలల్లో నమోదు శాతాన్ని గరిష్ఠస్థాయికి పెంచడం, మధ్యలోనే బడి మానేసే ప్రవృత్తికి అడ్డుకట్ట వేయడం, ధనికపేద వ్యత్యాసాలు లేని సమ్మిళిత విద్యా వాతావరణాన్ని ప్రోత్సహించడంలో ఈ కిట్ల పంపిణీ కీలకంగా మారింది. అయితే, ఏడాది కేడాది పునరావృతమవుతున్న సరఫరా జాప్యాలు ఈ పథకవిస్తృత ఆశయాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ఈ జాప్యానికి అధికారుల వైపు నుంచి అనేక కారణాలు వ్యక్తమవుతున్నాయి. టెండర్లను ఖరారు చేయడంలో చోటుచేసుకునే సాంకేతిక, పరిపాలనా ఆలస్యాలు, తయారీ సంస్థలకు ఆర్డర్లు ఇవ్వడంలో జాప్యం, మార్కెట్‌లో వస్త్ర ముడిసరుకు ధరల అస్థిరత ప్రధాన అవరోధాలుగా నిలుస్తున్నాయి. దీనికితోడు వస్త్రాల నేత, కుట్టుపనులు, నాణ్యతా ప్రమాణాల పరిశీలనకు ఎక్కువ సమయం పట్టడం, రవాణా ఇబ్బందులు, జిల్లా స్థాయి గిడ్డంగుల నుండి మారుమూల పాఠశాలలకు సరఫరా చేయడంలో సమన్వయ లోపం ఉండటం సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి.



విద్యా సంవత్సరం ప్రారంభంలో సంభవించే కొత్త చేరికల ఆధారంగా అదనపు అవసరాలను ముందస్తుగా ఖచ్చితంగా అంచనా వేయలేకపోవడం కూడా ఈ లోపానికి తోడవుతోంది. కొన్ని వస్తువుల నాణ్యత ప్రమాణాల విషయంలో అధికారులు తీసుకుంటున్న అదనపు జాగ్రత్తల వల్ల పంపిణీ మరింత ఆలస్యమైందని వివరణ ఇస్తున్నప్పటికీ, సమయపాలన లేని నాణ్యత విద్యార్థుల సమయ నష్టానికి పరిహారం కాలేదు. సంక్షేమ పథకాలు కేవలం నిధుల కేటాయింపుతోనో, ప్రకటనలతోనో సంపూర్ణం కావు. వాటి అమలులోని సమయపాలన మాత్రమే నిజమైన విజయానికి కొలమానంగా నిలుస్తుంది. పాఠశాల తెరిచిన తొలిరోజే విద్యార్థి చేతికి కావలసిన పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్లు అందితేనే బోధనా అభ్యసన ప్రక్రియ నిరంతరాయంగా సాగుతుంది. తరగతి గదిలో విద్యార్థులందరూ ఒకే విధమైన దుస్తులు ధరించడం ద్వారా వారిలో సమానత్వ భావన, క్రమశిక్షణ పెంపొందుతాయి. సామాజిక శ్రేణులు, ఆర్థిక తారతమ్యాలను తుడిచిపెట్టే ఈ సమభావన సూత్రం, సామగ్రి సమయానికి అందకపోవడం వల్ల ఆటంకానికి గురవుతోంది. నెలరోజులు దాటినా నోట్‌బుక్కు, పుస్తకాలు చేతికి రాకపోవడంతో రోజువారీ పాఠ్యాంశాల అభ్యాసన వెనుకబడి, విద్యా సంవత్సరం ఆరంభంలోనే విద్యార్థులలో నిరాసక్తత చోటుచేసుకుంటోంది. ఈ పరిపాలనా అలసత్వం వల్ల అత్యంత ప్రతికూల ప్రభావానికి గురవుతున్నదిగ్రామీణ, గిరిజన ప్రాంతాల నిరుపేద విద్యార్థులే. కొన్ని ప్రాంతాల్లో ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు చొరవతీసుకుని తాత్కాలిక ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ, అది సంపూర్ణ పరిష్కారం కానేరదు. రాబోయే విద్యా సంవత్సరానికి కావలసిన పంపిణీ ప్రక్రియలను కనీసం మూడునుండి నాలుగు నెలల ముందే, అంటే విద్యా సంవత్సరం ముగిసే సమయానికే ప్రారంభించాలి. మార్చి మాసానికే టెండర్లను పూర్తి చేసి, మే నెలాఖరు నాటికి పంపిణీకి సిద్ధంగా ఉంచేలా కఠినమైన కాల పట్టికను నిర్దేశించుకోవాలి. కొనుగోలు, తయారీ, నాణ్యతా పరిశీలన, రవాణా ప్రక్రియల పర్యవేక్షణ కోసం డిజిటల్ ట్రాకింగ్ విధానాన్ని (జియోటాగింగ్, క్యూఆర్ కోడ్ ఆధారిత పర్యవేక్షణ) ప్రవేశపెట్టాలి. దీని ద్వారా ఏ వస్తువు ఏదశలో ఉందో సెంట్రల్ డాష్‌బోర్డ్ ద్వారా తక్షణమే గుర్తించి చర్యలు తీసుకోవడానికి వీలవుతుంది. అంతేకాకుండా, కేంద్రీకృత కొనుగోలు వ్యవస్థలపైనే ఆధారపడకుండా వికేంద్రీకరణ పద్ధతులను ప్రోత్సహించాలి. స్థానిక మహిళా స్వయం సహాయక బృందాలు (మెప్మా, సెర్ప్), చేనేత సహకార సంఘాలు, చిన్న తరహా పరిశ్రమలకు యూనిఫారాల కుట్టుపనులు, అనుబంధ విద్యా సామగ్రి తయారీ బాధ్యతలను అప్పగించడం ద్వారా సమయపాలన సాధ్యమవ్వడ మే కాకుండా, స్థానిక గ్రామీణ ఆర్థికవ్యవస్థకు ఊతం లభిస్తుంది. నాణ్యతలో లోపాలు రాకుండా కఠినమైన నిబంధనలు అమలు చేస్తూనే, సరఫరాదారులకు సమయానికిబిల్లుల చెల్లింపులు జరిగేలా పారదర్శకతను నెలకొల్పాలి. అత్యవసరంగా పెరిగే విద్యార్థులసంఖ్యకు ప్రతి జిల్లాస్థాయిలో అదనపునిల్వలను సిద్ధంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలి. విద్యారంగానికి ప్రభుత్వం చేసే ఖర్చు కేవలం సంక్షేమవ్యయం మాత్రమే కాదు, అది దేశ భవిష్యత్తు కోసంచేసే అత్యంత ప్రాధాన్యమైన మూలధన పెట్టుబడి. ●

గుంటూరు వార్త

## వైకాపా ఆధ్వర్యంలో ప్రారంభమైన రిలే నిరహార దీక్షలు

ప్రత్తిపాడు, ఆగస్టు 6, ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు డి.ఎస్.సి 2025 స్కాంపై సీబీఐ విచారణ చేయాలని, డియస్సీ లీకేజీ అక్రమాలకు బాధ్యత వహిస్తూ లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రత్తిపాడు నియోజకవర్గం, మండల కేంద్రంలో గురువారం వైసిపి పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సీపీ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ పాల్గొని రిలే ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అప్పగించి పేపర్ లీకేజీకి పునాది వేశారని చెప్పారు. ఫలితంగా టెట్ సోర్సింగ్ ఉద్యోగి పురమ నవీన్ సోషల్ స్టడీస్ లో కృష్ణా జిల్లా టాపర్, టీటీటీ తెలుగు పరీక్షలో జోన్ 2లో ఆరో ర్యాంకర్ గా నిలిచారని పేర్కొన్నారు. ప్రశ్నపత్రాల వ్యవస్థలో పనిచేసిన ఔట్సోర్సింగ్ వ్యక్తికే టాప్ ర్యాంకులు రావడం పేపర్ లీకేజీని నిర్ధారిస్తోందని తెలిపారు. క్రీడా సంఘాలన్నీ టీటీపీ నేత చేతుల్లోనే ఉన్నాయని, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆముదాలవలస టీటీపీ





నిరాహారదీక్షా శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ.. నియోజకవర్గ విద్యార్థి మరియు యువజన విభాగాల వారి ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు జరిగే రిలే నిరహార దీక్ష కార్యక్రమం ఈరోజు నుండి 9వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ఎన్నికల ముందు అర్హులైన టీడీపీ నేతలు తొలి సంతకం మెగా డీఎస్సీతోనే ఉంటుందని ప్రచారం చేసి, ఎన్నికల అనంతరం గెలుపొందిన తర్వాత చేపట్టిన టీచర్ల నియామకాల్లో అంతులేని అక్రమాలకు తెరతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీ 2025లో 16 వేలకుపైగా టీచర్ పోస్టుల భర్తీ చేపట్టగా, స్పోర్ట్స్ కోటా కింద 421 ఉపాధ్యాయ పోస్టులకు రాత పరీక్ష లేకుండా క్రీడా ప్రతిభ, సర్టిఫికెట్ల ఆధారంగా ఎంపిక చేశారని విమర్శించారు. అందుకోసం ప్రత్యేక జీఓలు జారీ చేసి, కనీసం డిగ్రీ లేకున్నా, టెట్ అర్హత సాధించకున్నా కేవలం శాప్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు ఇచ్చారన్నారు. ప్రశ్నల తయారీ, అప్లోడింగ్, డిజిటల్ నిర్వహణ వంటి అత్యంత గోప్యమైన పనులను ఎమ్మెల్యే కూన రవికుమార్, జూడో అసోసియేషన్ అధ్యక్షుడు లోకేష్ తోడల్లుడు, విశాఖపట్నం ఎంపి భరత్, జూడో నుంచి 39 మందికి, సాఫ్ట్బాల్ నుంచి 38 మందికి స్పోర్ట్స్ సర్టిఫికెట్లు ఇచ్చారని తెలియజేశారు. క్రీడా సంఘాలకు నాయకత్వం వహించేది అధికార పార్టీ నేతలేనని, సర్టిఫికెట్లు కూడా వారే ఇస్తుంటే ఇక పారదర్శకత ఎక్కడుందని నిలదీశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వరసగా మూడేళ్లు విద్యా దీవెన బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని, ఫీజుల మొత్తం కేవలం రూ.2,900 కోట్లని, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయి ఏకంగా రూ.6,200 కోట్లు, ఎన్నికల షెడ్యూల్ కారణంగా 2024 ఏప్రిల్లో చెల్లించాల్సిన వసతిదీవెన బకాయి రూ.1,100 కోట్లు కూడా చంద్రబాబు ఇవ్వలేదని వెల్లడించారు. ఆ తర్వాత రెండేళ్లు ఎగ్గొట్టారు. అంటే వరసగా మూడేళ్ల వసతి దీవెన బకాయిలు రూ.3,300 కోట్లు, అలానే విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు రెండూ కలిపి ఏకంగా రూ.9,500 కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన డీఈవో

గుంటూరు విద్య ఆగస్టు 6 ప్రభాతవార్త : గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాషా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనిగండ్ల, జిల్లా పరిషత్ ఎంత పాఠశాల కొప్పురావూరు, జిల్లా పరిషత్ లిఫ్ ఉన్నతపాఠశాల నిడమర్రులను తనిఖీ చేశారు ఆయా పాఠశాలలో విద్యార్థుల



సామర్థ్యాలను పరిశీలించి ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి నుండియే విద్యార్థులకు తమ తరగతులకు తగ్గ సామర్థ్యాలు కలిగి ఉండే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని ఆ దిశగా ప్రధానోపాధ్యాయులు నిరంతర పర్యవేక్షణ చేయాలని, పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనాన్ని పాఠశాల లోని అందరు విద్యార్థులు భుజించే విధంగా తల్లిదండ్రులలో చైతన్యం కలిగించాలని, మూడు రోజులకు మించి పాఠశాలకు గైర్హాజరైన విద్యార్థుల వివరాలను సంబంధిత తరగతి ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు తెలియజేసి వివరాలు తెలుసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పలు రైళ్లకు హాల్టింగు కల్పించాలి

పొన్నూరు ఆగస్టు 6 ప్రభాతవార్త: పొన్నూరు ప్రాంతానికి చెందిన ప్రజలు విజయవాడ, హైదరాబాద్, బెంగళూరు, తిరుపతి, చెన్నై వంటి ప్రధాన నగరాలకు ప్రయాణించే వేలాది మంది ప్రయాణికులకు నిడుబ్రోలు స్టేషన్లో రైళ్లు ఆగకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న తరుణంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యగా ఉన్న విక్రమ సింహపురి ఎక్స్ప్రెస్, సింహపురి ఎక్స్ప్రెస్, శేషాద్రి ఎక్స్ప్రెస్, నారాయణాద్రి ఎక్స్ప్రెస్, జనశతాబ్ది ఎక్స్ప్రెస్ రైళ్లు నిడుబ్రోలు రైల్వే స్టేషన్లో స్టాపేజ్ మంజూరు చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వి సోమన్నను ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పొన్నూరు నిడుబ్రోలు పరిసరాలు, నిడుబ్రోలు రైల్వే స్టేషన్ యొక్క ప్రాధాన్యతను ప్రాముఖ్యతను వివరించారు.



## ఈకేవైసీ చేయకుంటే గ్యాస్ కనెక్షన్ బ్లాక్

### సబ్సిడీ నిలిచిపోయే అవకాశం

బాపట్ల, ఆగస్టు06, ప్రభాతవార్త. ప్రతినిధి:



గృహ వినియోగ ఎల్పీజీ గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఈకేవైసీ పూర్తి చేయాలని చమురు మార్కెటింగ్ సంస్థలు సూచించాయని సివిల్ సప్లై డిటి ఫణికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేయని వినియోగదారుల గ్యాస్ సబ్సిడీ నిలిచిపోవడంతో పాటు కనెక్షన్లు బ్లాక్ అయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సబ్సిడీ సక్రమంగా అందించడంతో పాటు బోగస్ కనెక్షన్లను అరికట్టేందుకు ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాలను గ్యాస్ కనెక్షన్తో అనుసంధానించే ఈకేవైసీ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. వినియోగదారుల సౌకర్యార్థం మూడు విధానాల్లో ఈకేవైసీ చేసే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. సంబంధిత గ్యాస్ కంపెనీల అధికారిక మొబైల్ యాప్ల ద్వారా ఇంటి నుంచే నమోదు చేసుకోవచ్చునన్నారు. అలాగే గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి ఆధార్, గ్యాస్ పాస్బుక్తో బయోమెట్రిక్ నమోదు చేయించుకోవచ్చునన్నారు. ఇంటికి సిలిండర్ తీసుకొచ్చే డెలివరీ సిబ్బంది వద్ద ఉన్న బయోమెట్రిక్ పరికరం ద్వారా కూడా ఈకేవైసీ పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కేవైసీ పూర్తయితే ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాలు గ్యాస్ కనెక్షన్తో అనుసంధానమవుతాయని దీంతో సబ్సిడీ, సిలిండర్ బుకింగ్, డెలివరీ సేవల్లో ఎలాంటి అంతరాయం ఉండదన్నారు. వినియోగదారులు ఆలస్యం చేయకుండా వెంటనే ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు.

## సి.ఎం.ఏ ఫలితాలలో
## ఆల్ఇండియా ఫస్ట్ ర్యాంకు సాధించిన మాస్టర్మైండ్స్

గుంటూరు విద్య ఆగస్టు 6 ప్రభాతవార్త : ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్స్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా" ప్రకటించిన సీఎంఏ ఫలితాలలో ప్రముఖ విద్యాసంస్థ మాస్టర్మైండ్స్ విద్యార్థులు అఖిల భారత స్థాయిలో ప్రభంజనం సృష్టించారు. సి.ఎం.ఏ ఫైనల్ లో మెదటి 10 ర్యాంకులలో ఆల్ఇండియా ఫస్ట్




ర్యాంకు, థర్డ్ ర్యాంకు, సెవెన్త్ ర్యాంకు సాధించిన ముగ్గురు విదార్థులతో పాటు ఆల్ఇండియా 50 ర్యాంకులలోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు 26 మంది ఉన్నారని మాస్టర్మైండ్స్ అడ్మిన్ అడ్వైజర్ సి.ఏ మట్టుపల్లి మోహన్ తెలియజేసారు. సి.ఎం.ఏ ఇంటర్ లో మొదటి 10 ర్యాంకులలో ఆల్ఇండియా నాలుగవ ర్యాంకు, ఎనిమిదవ ర్యాంకు, తొమ్మిదవ ర్యాంకు సాధించిన ముగ్గురు విదార్థులతో పాటు ఆల్ఇండియా 50 ర్యాంకులలోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు 25 మంది ఉన్నారని మాస్టర్మైండ్స్ అడ్మిన్ అడ్వైజర్ సి.ఏ శ్రీ మట్టుపల్లి మోహన్ తెలియజేసారు. సి.ఎం.ఏ ఫైనల్ మరియు సి.ఎం.ఏ ఇంటర్ ఫలితాలలో ఆల్ఇండియా మొదటి 10 ర్యాంకులలో 6 ర్యాంకులు మాస్టర్మైండ్స్ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. సి.ఎం.ఏ ఫైనల్ మరియు సి.ఎం.ఏ ఇంటర్ ఫలితాలలో ఆల్ఇండియా మొదటి 50 ర్యాంకులలో 51 ర్యాంకులు మాస్టర్మైండ్స్ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. సి.ఎం.ఏ ఫైనల్ ఫలితాలలో ఆల్ఇండియా ఫస్ట్ ర్యాంకు సాధించిన మా విద్యార్థి"మట్టుపల్లి మోక్షిత్ వంశీ కృష్ణ" ను మా అడ్మిన్ అడ్వైజర్ సి.ఏ మట్టుపల్లి మోహన్ అభినందించి సత్కరించారు. 6. సి.ఎం.ఏ ఫలితాలలో సేమ్ మార్క్స్ వచ్చినటువంటి విద్యార్థులకు సేమ్ ర్యాంకు ఇవ్వటమనేది జరుగుతుందనీ మట్టుపల్లి మోహన్ తెలిపారు

## తెలుగువారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన జంధ్యాల పాపయ్యశాస్త్రి

గుంటూరు కల్చరల్, ఆగష్టు 6, ప్రభాతవార్త : కవిత్వానికి లాలిత్యాన్ని, మానవత్వాన్ని కరుణను ప్రకృతికి కవితా పరిమళాలను అద్దిన సహజకవి కరుణశ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి తెలుగువారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జంధ్యాల పాపయ్యశాస్త్రి జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కవులు, కళాకారులు, గాయనీ



గాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో సంగీత విద్వాంసులు వి.ఎస్.ఎన్. మల్లేశ్వరరావు మాట్లాడుతూ కరుణశ్రీ పేరుకు తగ్గట్టుగానే కరుణ, మానవత్వం, సౌందర్యాదనల సమ్మేళనంగా నిలిచిన మహాకవి జంధ్యాల పాపయ్యశాస్త్రి అన్నారు. ఆయన సాహిత్య ప్రస్థానంలో పుష్పవిలాపం ఒక అపూర్వమైన మైలురాయి అన్నారు. సీనియర్ గాయకులు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కుంతికుమారి కావ్యంలో కుంతి ఆంతర్మథనాన్ని, మాతృహృదయవేదన ను మలచిన తీరు కరుణశ్రీ కవితా ప్రతి:భకు నిదర్శనమన్నారు. కరుణశ్రీ కవిత్వంతో తెలుగువారి హృదయాల్లో చిరస్థాయిగా గుభాళిస్తూనే ఉంటుందన్నారు. కార్యక్రమంలో కరుణశ్రీ కవితలను గాయనీ గాయకులు రాజశేఖర్, రమణి, రజని సాయిబాబు, తదితరులు మధురంగా ఆలాపించారు.

## ప్రజల విశ్వాసంతో అభివృద్ధి,సంక్షేమ పాలన కొనసాగుతోంది

**ముమ్మరంగా 2 ఏళ్ల అభివృద్ధి, సంక్షేమం ఇంటింటి ప్రచారం.**
**సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం.**
**ఎమ్మెల్యే రామాంజనేయులు.**

ప్రత్తిపాడు, ఆగస్టు 6, ప్రభాతవార్త : ప్రజల విశ్వాసంతో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే 2 ఏళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం ఇంటింటి ప్రచార కార్యక్రమం గురువారం ప్రత్తిపాడు నియోజకవర్గం, గుంటూరు రూరల్ మండలంలోని 46,47,48



డివిజన్లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామాంజనేయులు పాల్గొని మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో, రాష్ట్ర ఐటి, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపు మేరకు నియోజకవర్గ పరిధిలో నియోజకవర్గ పరిశీలకురాలు ఆచంట సునీత తో కలసి ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తోందని తెలిపారు. ఇప్పటికే పలు సంక్షేమ పథకాలను అమలులోకి తీసుకువచ్చామని తల్లికి వందనం పథకం ద్వారా అర్హులైన ప్రతి విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేసినట్లు పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రజల విశ్వాసానికి అనుగుణంగా ఎన్నికల హామీలన్నింటినీ నెరవేర్చే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని తెలిపారు. నియోజకవర్గ పరిశీలకురాలు ఆచంట సునీత మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 90శాతం అమలు చేసి చూపించిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు. ప్రభుత్వం అందించే పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ రాష్ట్రం మరియు ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. వైసీపీ నేతలు డిఎస్సిపై చేస్తున్న రిలే నిరాహార దీక్షలు అర్థంపర్థం లేనివని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువత, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లోకేష్ రాజీనామా చేయాలి : మాజీ ఎమ్మెల్యే శివకుమార్ డిమాండ్

తెనాలి ఆగస్ట్6, (ప్రభాతవార్త): డీఎస్సీ 2025 నియామకాల్లో జరిగిన అక్రమాలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పదవికి రాజీనామా చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మాజీ శాసనసభ్యులు తెనాలి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి అన్నాబత్తుని శివకుమార్ రిలే నిరాహారదీక్షను ప్రారంభించారు. వైసీపీ యువజన విభాగం విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు నిర్వహించే ఈ రిలే నిరాహార దీక్షకు పలు విద్యార్థి సంఘాలు ప్రజలు తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ, విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ డీఎస్సీ నిర్వహణలో విఫలమయ్యారని ప్రభుత్వం పారదర్శకంగా నియామకాలు చేపట్టలేదని ఎంతోమంది అర్హులు అన్యాయానికి గురయ్యారని వారికి మద్దతుగా డీఎస్సీ నిర్వహణలో జరిగిన




అక్రమాలను నిరసిస్తూ వైసిపి కేంద్ర కార్యాలయం ఇచ్చిన పిలుపుమేరకు తెనాలి నియోజకవర్గంలో నాలుగు రోజులపాటు రిలే నిరాహార దీక్షలను ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. డీఎస్సీ నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యం కనబడుతుందని నిజమైన అర్హులకు న్యాయం జరిగే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారికి అండగా నిలుస్తుంది అన్నారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ తన పదవికి రాజీనామా చేయాలంటూ యువత పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. డీఎస్సీ అక్రమాలపై సిబిఐ చేత ఎంక్వైరీ చేయించాలని మెగా డీఎస్సీ దగాడిఎస్సీగా మారిందంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెనాలి వ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు

## లోకోస్ యాప్తో ఆర్థిక అంశాల అవతవకలను అరికట్టవచ్చు

### -డిఆర్డిఏ ఎల్సీ సీసీ సాయి


కొల్లిపర, అగష్టు 6 ప్రభాతవార్త: లోకోస్ యాప్తో రికార్డుల నిర్వహణ.. ఆర్థిక అంశాల అవకతవకలను అరికట్టటానికి అవకాశం




ఉందని డిఆర్డిఏ ఎల్సీ సీసీ సాయి అన్నారు. గురువారం స్థానిక స్త్రీశక్తి భవనంలో వీఓఎలకు లోకోస్ యాప్ పై జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. సీసీ వి విజయకుమార్ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో సాయి మాట్లాడుతూ లోకోస్ యాప్లో స్వయం సహాయక సంఘాలకు చెందిన పూర్తి సమాచారం నమోదు అయి ఉంటుంద న్నారు. త్వరలో ఈ యాప్ అమలులోకి వస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సీసీలు బుజి బాబు, ప్రమీలాదేవి, ఎమ్ఎస్ఏ సీతామహాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ అవకతవకలపై వైకాపా రిలే నిరాహార దీక్షలు

మంగళగిరి, ఆగస్టు 6, ప్రభాతవార్త : మెగా డీఎస్సీలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. మంగళగిరి నియోజకవర్గంలో మంగళగిరి పట్టణ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన దీక్షను ప్రారంభించారు. తాడేపల్లి మండలం నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువకులు తరలివచ్చి డీఎస్సీలో జరిగిన మోసాలు, విద్యార్థులకు జరిగిన అన్యాయంపై నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షుడు సయ్యద్ గౌస్ , విద్యార్థి విభాగ అధ్యక్షుడు పులగం సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, తాడేపల్లి మండల అధ్యక్షుడు అమర నాగయ్య అధ్యక్షత వహించారు. నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, నియోజకవర్గ పరిశీలకులు యార్లగడ్డ మదనమోహన్ దీక్షను ప్రారంభించారు. ఈ రిలే నిరాహార దీక్ష మరో మూడు రోజుల పాటు కొనసాగుతుందని ఇన్చార్జి దొంతి రెడ్డి వేమారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను, దురుద్దేశపూరిత విధానాలను అరికట్టడానికే ఈ నిరసన. ప్రతి పౌరుడు, ప్రతి విద్యార్థి, ప్రతి యువకుడు ఏదో ఒక రూపంలో నిరసన తెలియజేయాల్సిన బాధ్యత ఉంది అన్నారు. మెగా డీఎస్సీలో జరిగిన అవకతవకలను ప్రస్తావిస్తూ తమ పని అయిపోయిన తర్వాత జీవోలను మళ్లీ యథాస్థితికి తీసుకొచ్చారు. ఇంత దుర్మార్గం దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేదు అని ఆరోపించారు. ప్రత్యేకంగా స్పోర్ట్స్ కోటాలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, దీనిపై ప్రభుత్వం వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు వెంటనే రాజీనామా చేయాలని, ప్రజల ముందుకు వచ్చి జరిగిన పరిణామాలపై వివరణ ఇవ్వాలని కోరారు. ఆగస్టు 10వ తేదీన నియోజకవర్గ స్థాయిలో భారీ ర్యాలీ నిర్వహిస్తామని ప్రకటించారు. రాబోయే రోజుల్లో జరగబోయే అన్ని కార్యక్రమాలను యువత, విద్యార్థి లోకం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లోనూ ఇదే తరహా రిలే నిరాహార



దీక్షలు కొనసాగుతున్నాయని, ప్రజానీకం ఈ దుర్మార్గ పరిపాలనను గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఈ దీక్షలు చేపట్టిన వ్యక్తులు యువజన విద్యార్థి విభాగానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి, షేర్ ఖాన్, తేజ, పృధ్వి, నాగేశ్వరరావు, ఏసుబాబు, కోటేశ్వరరావు, డేవిడ్, సురేంద్ర, చిన్ని, చలపతి ,షాలెమ్ ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు, వైయస్ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ జర్నల్స్లో నాణ్యమైన పరిశోధన ప్రచురణలకు ఏఐ శక్తివంతమైన సాధనం

గుంటూరు విద్య ఆగస్టు 6 ప్రభాతవార్త : ప్రపంచస్థాయి పరిశోధన ప్రచురణలు విద్యాసంస్థల అకడమిక్ ప్రతిష్ఠను పెంపొందించడమే కాకుండా, జాతీయఅంతర్జాతీయ ర్యాంకింగ్లలో మెరుగైన స్థానాలను సాధించేందుకు కీలకంగా దోహదపడతాయని కజకిస్తాన్లోని కజాఖ్-బ్రిటిష్ టెక్నికల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డా. రాజశేఖర మోళి పొట్లూరి పేర్కొన్నారు. స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్. జె.సి. ఇంజినీరింగ్ కళాశాలలో కళాశాల మేనేజ్మెంట్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో "ఏఐ ఎనేబుల్డ్ రీసెర్చ్ ఫర్ హై ఇంపాక్ట్ పబ్లికేషన్స్ అండ్ ఇన్నిట్యూషనల్ ఎక్సలెన్స్" అనే అంశంపై నిర్వహించిన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం కి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి వివిధ ఇంజినీరింగ్ మరియు ఉన్నత విద్యాసంస్థల నుంచి అధ్యాపకులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డా. రాజశేఖర మోళి మాట్లాడుతూ, ఏఐ ఆధారిత పరిశోధన సాధనాలను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా వంటి అంతర్జాతీయ ప్రమాణాల జర్నల్స్ లో నాణ్యమైన పరిశోధనా పత్రాల ప్రచురణ అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. పరిశోధన గ్రాంట్లు, పేటెంట్లు, అంతర్జాతీయ భాగస్వామ్యాలు, పరిశోధనలో నైతిక ప్రమాణాలపై అవగాహనతో పరిశోధనా సంస్కృతిని పెంపొందించడం ద్వారా విఠిఠిది, విఠీఠి, వి॥ళిసీ వంటి జాతీయ ప్రమాణాల్లో విద్యాసంస్థలు మెరుగైన ఫలితాలతో పాటు ప్రపంచస్థాయి గుర్తింపును సొంతం చేసుకోగలవని ఆయన పేర్కొన్నారు అధ్యాపకులు నిరంతరం పరిశోధనా దృక్పథంతో పనిచేస్తూ అంతర్జాతీయ ప్రమాణాల ప్రచురణలపై దృష్టి సారించాలని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని ప్రకటన ద్వారా సూచించారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు అధ్యాపకులకు ప్రపంచస్థాయి సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనా నైపుణ్యాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్ డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, కళాశాల మేనేజ్మెంట్ సైన్సెస్ విభాగాధిపతి తాళ్లూరి శ్రీకృష్ణ, డీన్ బాల నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ సొంత నిధులతో చినకాకానిలో చిరు వ్యాపారికి తోపుడు బండి అందజేత

తాడేపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త : మంగళగిరి మండలం చినకాకాని గ్రామానికి చెందిన చిరు వ్యాపారి వేల్పూరి నాగరాజుకు మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో తోపుడు బండిని అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు మంత్రి నారా లోకేష్కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనలాంటి నిరుపేద చిరు వ్యాపారులకు చేయూతనిస్తూ ఉపాధి కల్పిస్తున్న లోకేష్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, గ్రామ పార్టీ అధ్యక్షులు గుమ్మా హరి బాబు, పొన్నెగంటి సాంబశివరావు, కఠారి అప్పారావు, గుర్రం నరసింహారావు, కుక్కమళ్ళ శ్రీనివాసరావు, నాగరాజు, నక్క సాంబశివరావు, బొర్రా కిరణ్ కుమార్, గండికోట శివ శంకర్, చాగర్లమూడి నరేంద్ర కుమార్, రామినేనిచంద్రశేఖర్, రామినేనిరఘు, వేమూరి, శ్రవణ్, కంకణాల సుధీర్, గుర్రం శీను, నక్క గోపి, మర్రి గోపి, గండికోట ఫణీంద్ర, పలగాని నాగబాబు తదితరులు పాల్గొన్నారు



## పారిశుధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్

తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్ 6,(ప్రభాతవార్త): మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు గురువారం పట్టణం లోని 3వ వార్డు పరిధిలోని ఇతానగర్, ఈటి కాలనీ, తదితర ప్రాంతాల్లో సందర్శించి అక్కడ జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య పనులను, కాలువ పూడికతీత పరిశీలించారు. జెసిబి తో కాలువ లను , రోడ్ మార్జిన్ లను శుభ్రం చేయించారు. పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించి పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని సూచించారు. చెత్తను సకాలంలో తొలగించి, పారిశుధ్య సంబంధిత సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ అనుపమ, సానిటరీ సెక్రటరీలు సిబ్బంది పాల్గొన్నారు.



## నందిగామలో పంటలను సందర్శించి ఎన్జీరంగా వర్సిటీ వీసి

సత్తెనపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త: సత్తెనపల్లి మండలంలోని నందిగామ గ్రామంలో పంటలను సందర్శించినటువంటి ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ పి.వి. సత్యనారాయణ ప్రస్తుతం నెలకొని ఉన్నటువంటి ఎల్ నినో వాతావరణ పరిస్థితుల్లో రైతులు తగు జాగ్రత్తలు తీసుకొని పంటల సాగు చేసుకోవాలని తెలియజేశారు. ప్రతి పంట అలాగే మిగతా పంటల ను వారు పరిశీలించి రైతులకు తగు సలహాలు సూచనలు అందజేశారు ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురిసే అవకాశం ఉందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అలాగే ఈ ఆగస్టులో కురిసేటువంటి వర్షాలు ప్రతి పంటను నిలదొక్కుకునేలా ఉంటాయని కాబట్టి ప్రతి పంట ఈ ఖరీఫ్ కాలంలో ప్రతి పంట మంచిగా ఉండే అవకాశం ఉందని తెలియజేశారు. అలాగే ప్రస్తుతం ప్రతి పంట బెట్టకు గురవుతున్నటువంటి ఈ పరిస్థితుల్లో రైతులు ఒక శాతం మల్టీ కే లేదా 19: 19: 19 నీటిలో కరిగే ఎరువును ఐదు రోజుల వ్యవధిలో మూడుసార్లు పిచికారి చేసినట్లయితే బెట్ట పరిస్థితులను తట్టుకుంటుందని తెలియజేశారు. అలాగే మహారాష్ట్ర కర్ణాటకలో కురిసే వర్షాలకు శ్రీశైలం సాగర్ డ్యాములకు నీరు రావడం ద్వారా ఆరుతడి పంటలకు నీరు వచ్చే అవకాశం ఉంది కాబట్టి రైతులు నిరుత్సాహపడకుండా వరి బదులు ఆరుతడి పంట లైన కంది పెసర, మినుము, చిరుధాన్యాల వైపు మొగ్గు చూపాలని కోరారు. ఉన్నటువంటి నీటిని సద్వినియోగం చేసుకున్నట్లయితే ఈ ఖరీఫ్ లో మిర్చి సాగు కూడా ఆశాజనకంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ జి రామచంద్ర రావు గారు, వ్యవసాయ పరిశోధన సహ సంచాలకులు లామ్ ఫారం డాక్టర్ ఎస్ వి ఎస్ దుర్గాప్రసాద్ గారు ప్రధాన శాస్త్రవేత్త (మొక్కజొన్న) డాక్టర్ చంద్రమోహన్ రెడ్డి గారు, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ సాంబశివరావు గారు, పల్నాడు జిల్లా ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ బి. నగేష్ గారు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సత్తెనపల్లి శ్రీ రవి బాబు గారు, సత్తెనపల్లి మండల వ్యవసాయ అధికారి శ్రీ సుబ్బారెడ్డి గారు, సత్తెనపల్లి మండల పార్టీ అధ్యక్షులు శ్రీ ఆళ్ల ఉమాశేశ్వర రావు గారు, సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ కోమటినేని శ్రీనివాసరావు గారు, గుడిపూడి పిఎసిఎస్ చైర్మన్ శ్రీ గద్దె అప్పారావు గారు మరియు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రెంటపాళ్లలో ఇంటింటికీ టిడిపి కార్యక్రమం



సత్తెనపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త: సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామంలో, "ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ " కార్యక్రమం జరిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకుడు మక్కపాటి రామచంద్రరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వలువురు కూటమి నేతలు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నేత మాబాషా మృతి

గురజాల, ఆగస్టు 6 ప్రభాతవార్త : టీడీపీ సీనియర్ నేత షేక్ జబ్బార్ మాబాషా పట్టణంలోని తన గృహంలో గురువారం గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పట్టణానికి చేరుకొని మాబాషా భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ మాబాషా హఠాన్మరణం టీడీపీకి ఎంతో లోటని, పార్టీలో మరుగా పాల్గొంటూవారని, పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ పార్టీ కోసం శ్రమించేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ కుడి కాలువ చైర్మన్ పులుకూరి కాంతారావు, టీడీపీ మండల అధ్యక్షుడు జమ్ముకుంట లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్మన్ బడేజాని, పట్టణ



అధ్యక్షుడు ఆకుల పిచ్చయ్య గుప్తా, బొల్లయ్య, పోటు నాగేశ్వరరావు, ఆదపా శ్రీనివాసరావు, నవులూరి శ్రీరామ్మూర్తి, కూటమి నేతలు పాల్గొన్నారు.

## వైసీపీ నిరవధిక దీక్ష భగ్నం చేసిన పోలీసులు

గురజాల, ఆగస్టు 6 ప్రభాతవార్త : గురజాల పట్టణంలోని వైసీపీ ఆధ్వర్యాన వైసీపీ రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా రేటి లో నిరాహార దీక్ష పిలుపుమేరకు పట్టణంలో గురువారం ఉదయం పట్టణంలోని వైసీపీ కార్యాలయం వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరి బ్రహ్మనాయుడు కూడలిలో నిరాహార దీక్షకు కూర్చున్నారు. దీక్షకు అనుమతి లేదంటూ పోలీసులను వైసీపీ దీక్షను కొనసాగించనీయలేదు. ఈ సందర్భంగా వైసీపీ సీనియర్ నేత, మాచర్ల నియోజకవర్గ





పరిశీలకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల పట్ల అన్యాయం జరుగుతుందని పోరాటం చేస్తుంటే పోలీసులు అడ్డు పెట్టుకొని దీక్షను భగ్నం చేయడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఇది సరైంది కాదన్నారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగ భృతి ఇస్తామని ఇంత వరకు జరిగాయి కాబట్టి విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు కొమ్మినేని బుజ్జి, పోలు వీరారెడ్డి, గాంధీ, పట్టణ కన్వీనర్ అన్నారావు, మస్తాం ప్రసాద్, అమారారెడ్డి, కొమ్మినేని రవి తదితరులు పాల్గొన్నారు.

## బైకుల చోరీ: నిందితుల అరెస్ట్

పిడుగురాళ్ల, ఆగస్టు 6 ప్రభాతవార్త : బైకు చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని పిడుగురాళ్ల పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు గురువారం డీఎస్పీ మహేశ్వరరావు గురువారం విలేకరులకు కేసు వివరాలను వెల్లడించారు. పిడుగురాళ్ల మండలం చెన్నాయపాలెంకు చెందిన చింతలపూడి సాగర్‌బాబు చెడు వ్యసనాలకు బానిసై దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. ఇంటి ఆరు బయట నిలిపి ఉనటువంటి ద్విచక్ర వాహనాలే లక్ష్యంగా దొంగిలించి పట్టణ శివారులోని సున్నం బట్టీల వద్ద కంపచెట్ల మధ్య వాహనాలను దాచారన్నారు. నిందితునిపై గతంలో బెల్లంకొండ, దాచేపల్లి, కారంపూడి స్టేషన్ల పరిధిలో దొంగతనం కేసులు నమోదయ్యాయన్నారు. సుమారు 15 బైకులను దొంగిలించాడన్నారు. రెండు నెలల క్రితం మరియదాసు అనే వ్యక్తితో కలిసి అర్ధరాత్రి బైకు దొంగతనం చేసి ఆటోనగర్ నుంచి వస్తుండగా జరిగిన ప్రమాదంలో మరియదాసు మృతిచెందాడన్నారు. వాహనదారులు పార్కింగ్ చేసే విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానిత వ్యక్తులు సంచరిస్తుంటే తమకు సమాచారం అందించాలన్నారు.

## బిల్లింగ్ కౌంటర్ ప్రారంభం



పిడుగురాళ్ల, ఆగస్టు 6 ప్రభాతవార్త : కరెంట్ బిల్లులు కట్టించుకునేందుకు కొండమోడు విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద గురువారం బిల్లింగ్ కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. గతంలో మొదటి అంతస్తులో ఉండగా ఇప్పుడు అండర్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్ఈ విజయకుమార్ ఈ కౌంటర్‌ను ప్రారంభించారు. త్వరలో పిడుగురాళ్ల పట్టణంలో కూడా బిల్లింగ్ కౌంటర్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మాచర్ల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింగయ్య, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, ఈఈ సుందరబాబు, ఏడీఈ లక్ష్మానాయక్, ఏఏఈ సందీప్, ఏఈ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## బొప్పూడి దేవాలయాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష

చిలకలూరిపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త: చిలకలూరిపేట మండలం బొప్పూడి గ్రామం లోని ఆంజనేయస్వామి దేవాలయం అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత



అధికారులను ఆదేశించారు .బుధవారం కలెక్టర్ కార్యాలయంలో విసి సమావేశ మందిరంలో బొప్పూడి ఆలయ అభివృద్ధి పనులపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం బొప్పూడి ఆలయానికి 10 కోట్లు మంజూరు చేయడం జరిగిందని ఆలయంలో గరుడ విగ్రహం ఏర్పాటు చేయుటకు పుష్కరిణీనీ శుభ్రపరుచుటకు, కొండపైకి రోడ్డు నిర్మించుటకు ఆలయ అభివృద్ధి పనులకు ఇచ్చినట్లు తెలిపారు. ఆర్ అండ్ బి అధికారులు కొండపైకి రోడ్డు వేయుటకు అంచనాలు తయారు చేయాలని సూచించారు. బొప్పూడి పంచాయతీ నుండి కొండ వరకు ప్లాంటేషన్ చేయాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్చార్జ్ ఈవో టి సుబ్బరెడ్డి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, చిలకలూరిపేట తాసిల్దార్ వేణుగోపాల్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## హైకోర్టు, ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యక్రమం

చిలకలూరిపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యక్రమం జరిగింది. సివిల్ జడ్జ్ నరేంద్ర రెడ్డి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి దీపిక పాల్గొన్నారు.ప్రజల అవగాహన కోసం 1 కిలోమీటర్ మేర "మీడియేషన్ ఫర్ ది నేషన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ నెల 1వ తేదీ నుంచి




7వ తేదీ వరకు ప్రత్యేక మధ్యవర్తిత్వ కార్యక్రమాలు ఉంటాయన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం కోసం కోర్టులలో ప్రత్యేక బెంచ్ ఏర్పాటు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఒక ప్రత్యేక బెంచ్ ఏర్పాటు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో మరో ప్రత్యేక బెంచ్ ఏర్పాటు. కేసుల సత్వర పరిష్కారం కోసం నలుగురు శిక్షణ పొందిన మధ్యవర్తులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు.

**మధ్యవర్తిత్వం ద్వారా మీ కేసులను త్వరగా, శాంతియుతంగా పరిష్కరించుకోండి!**

కోర్టులపై భారం తగ్గించడంతో పాటు సామరస్యపూర్వక పరిష్కారాలకు మీడియేషన్‌ఏ ఉత్తమ మార్గం అని తెలిపినారు. ఈ కార్యక్రమానికి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సుజాని మధ్యవర్తిత్వ న్యాయవాదులు సీనియర్ న్యాయవాదులు, పోలీసు, కోర్టు సిబ్బంది హాజరయ్యారు.

## ఎల్ నినో పరిస్థితులపై అవగాహన

చిలకలూరిపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త: పసుమర్రు గ్రామం లోని స్థానిక రైతు భరోసా కేంద్రం లో వ్యవసాయ కళాశాల బాపట్ల నుండి ప్రొఫెసర్ మరియు హెడ్ మృత్తిక శాస్త్రం శ్రీమతి డా.యం లత గారు మరియు కీటక శాస్త్రం విభాగం ప్రొఫెసర్ డా.సి.సంధ్య రాణి గ్రామం లోని రైతులకు ఎల్ నినో పరిస్థితులపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు ప్రత్తి,



కంది, మొక్కజొన్న, పొగాకు మొదలైన వివిధ పంటలలో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించటం జరిగినది మరియు ప్రస్తుత వాతావరణ పరిస్థితులు రీత్యా రైతులు పాటించవలసిన నీటి సంరక్షణ చర్యలు, ఆరుతడి పంటలపై రైతులకు అవగాహన కల్పించటమైనది. ఈ కార్యక్రమంలో బాపట్ల వ్యవసాయ కళాశాల పి.జి విద్యార్థులు కిశోర్ ఇంచార్జి వ్యవసాయ విస్తరణ అధికారి యం.ప్రసన్న కుమార్ మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఐలయ్య, బ్యాలు పాల్గొన్నారు.

## భానుప్రసాద్ మృతికి 'మర్రి' సంతాపం

చిలకలూరిపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణం పండరీపురం వాస్తవ్యుడు గోపాలం భాను ప్రసాద్ గత నెల 29న మృతిచెందారు. కాగా గురువారం పెద్దకర్మ కార్యక్రమం పట్టణంలోని నన్నపనేని వెంకటరత్నం కన్వెన్షన్ నందు జరిగింది. శాసనమం



డలి సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరై భాను ప్రసాద్ మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## డీఎస్సీ నియామకాల్లో అక్రమాలపై విచారణ జరపాలి: మాజీ మంత్రి రజనీ

చిలకలూరిపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త: డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, గురువారం చిలకలూరిపేటలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో మాజీ మంత్రి విడదల



రజిని నిరుద్యోగ యువత, విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. డీఎస్సీ 2025 అక్రమాలపై సీబీఐతో సమగ్ర విచారణ జరపాలి. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలి. నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి. అక్రమాలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఫీజ్ రీఎంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. ఎన్నికల్లో హామీ ఇచ్చిన నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల ఆశలు నెరవేరే వరకు.. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని మాజీ మంత్రి రజనీ పేర్కొన్నారు.

## సీఎంఈ కార్యక్రమం

పిడుగురాళ్ల, ఆగస్టు 6 ప్రభాతవార్త : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యాన గత బుధవారం రాత్రి పట్టణంలోని ట్రివేరా హోటల్‌లో వైద్య విద్య (సీఎంఈ) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు డాక్టర్ ధూళిపాళ్ల భరత్‌కుమార్, డాక్టర్ నవీన్ పోలవరపు, డాక్టర్ జగదీష్ పోలవరపు, బొర్రా రామ్ ప్రసాద్, పెంట్యాల సుశీల్‌కుమార్, సాంబశివరావు, శివకృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు సుపరిపాలనలో.. ప్రజలు మెచ్చేలా అభివృద్ధి, సంక్షేమం: ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త: తనకున్న అపార అనుభవం, దార్శనికత, ప్రత్యేక చొరవతో కేంద్రాన్ని మెప్పిస్తూ, పెట్టుబడిదారుల్ని ఆకర్షించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గొప్ప విజయం సాధించారని, ఆయన సుపరిపాలనలో ప్రజలు మెచ్చేలా రాష్ట్రాభివృద్ధి, నిజమైన సంక్షేమం జోరుగా



అమలవుతున్నాయని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. గురువారం ఆయన చిలకలూరిపేట పట్టణంలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ తెలుగుదేశంలో పాల్గొన్నారు. 6, 7, 36, 37 వార్డుల్లో పలు ఇళ్లకు వెళ్లిన ప్రత్తిపాటి.. ప్రజలతో మాట్లాడి కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనా విజయాలను వారికి అర్థమయ్యేలా వివరించి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం ప్రత్తిపాటి స్థానికంగా ఏర్పాటుచేసిన సభలో మాట్లాడారు. విదేశీ పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ మేటిగా నిలవడం....మన నాయకత్వ ప్రతిభకు నిదర్శనంజగన్ ఐదేళ్ల చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రం ఇంత త్వరగా కోలుకోవడం.. ప్రజలకు నిత్యం సంక్షేమ పథకాలు అందడం... పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం ఘనతలన్నింటికీ కారకుడు మన నాయకుడు, ముఖ్యమంత్రి చంద్రబాబేనని ప్రత్తిపాటి వివరించారు. నియోజకవర్గ అబ్జర్వర్ ఆదక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, పట్టణ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, క్లస్టర్ ఇంచార్జి మదిబోయిన శివ, ముల్లా కరిముల్లా, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నాయకులు ఏలూరి తిరుపతయ్య, ఆరే మల్లి, అల్లా హనుమంతరావు, పోపూరి లక్ష్మీ, షేక్ బాజీ, గుదే వెంకటరావు, రత్న రెడ్డి, తుప్పలపాటి సురేష్, సుభాని, తొండపు హరికృష్ణ, పాములపాటి శివ కుమార్, గట్టినేని రమేష్ , గట్టినేని సాయి , ఈదర వెంకటరావు, కాసయ్య, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్లలో రెండింతల అభివృద్ధి.. రెట్టింపు సంక్షేమం

చిలకలూరిపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త: రెండేళ్లలోనే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడంతో పాటు.. రెండింతల అభివృద్ధి, రెట్టింపు సంక్షేమాన్ని సాధించామని, ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవమే ప్రజలకు, రాష్ట్రానికి నిజమైన బలమని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.గురువారం ఆయన చిలకలూరిపేట, యడ్లపాడు మండలాల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. చిలకలూరిపేట మండలం మానుకొండవారిపాలెంలో స్వయంగా ఇళ్లకు వెళ్లిన ప్రత్తిపాటి.. ప్రజలతో మాట్లాడి ప్రభుత్వ రెండేళ్ల



విజయాలను వివరించే కరపత్రాలను వారికి అందజేశారు. అధికారుల పనితీరుపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. త్వరలోనే ప్రభుత్వం నుంచి 3 లక్షల కొత్త సామాజిక పింఛన్లు మంజూరు కాబోతున్నాయని, వాటి ఎంపికలో వితంతువులకు తొలి ప్రాధాన్యత ఇస్తామని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వార్ ఆదక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, కామినేని సాయిబాబు, జిల్లా టీడీపీ అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దినేని సుబ్బారావు, శివరాం కృష్ణ, ముద్దన నాగేశ్వరరావు, కొల్లి వీర రెడ్డి, సాంబాబు, చౌదరి, చిరుమామిళ్ల రాజా, నాగేశ్వరరావు, మోహన్, రంగారావు, సుధీర్, నరేష్, బాజీ, సత్యనారాయణ రెడ్డి, కొడవలి శ్రీను, చెన్నంశెట్టి సాంబశివరావు, కొత్తపల్లి వాసు, సింగర కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ తెలుగుదేశం విజయంలో పార్టీ శ్రేణుల అద్భుత పనితీరు కనిపించాలి

చిలకలూరిపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త: టీడీపీ అధినాయకత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికీ తెలుగుదేశం : రెండేళ్ల పాలనా విజయాలు, అభివృద్ధి : సంక్షేమం కార్యక్రమం విజయవంతంలో పార్టీ శ్రేణుల అద్భుత పనితీరు కనిపించాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. బుధవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఆరు యూనిట్ల పరిధిలోని టీడీపీ సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు. మరో నాలుగురోజుల్లో ఆయా యూనిట్ల పరిధిలోని సమావేశంలో పార్టీ శ్రేణులిద్దేశించి మాట్లాడారు. ప్రజా మనసులు గెలవడమే పార్టీ శ్రేణుల ప్రధాన లక్ష్యం కావాలి.. ప్రభుత్వ పథకాలు, రెండేళ్లలో సాధించిన అద్భుతమైన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులదేనని, బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్ ఛార్జులు, వివిధ విభాగాల పార్టీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రత్తిపాటి సూచించారు. పార్టీ, ప్రభుత్వం కోసం అహర్నిశలు పనిచేసే వారిని ఒకొక్కరిగా పాటించి కష్టపడి పనిచేసిన వారికి మేలు కలిగిసుతున్నాయ్యె... పార్టీ, ప్రభుత్వం కోసం అహర్నిశలు పనిచేసే వారిని ఎలా కాపాడుకోవాలో కలిసి పనిచేయాలని సూచించారు. అప్పుడే వారు నిత్య చైతన్యంతో ఉత్సాహంగా పనిచేయగలరని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా ఎన్ని రోజుల్లో ఎన్ని ఇళ్లను సందర్శించాము.. ఎందరి అభిప్రాయాలు తెలుసుకున్నాం... వారి సంతృప్తి స్థాయి సహా, సమస్యలు సహా వారి సమాచారాన్ని మై టీడీపీ యాప్ లో విధిగా నమోదు చేయాలన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ, మిగతా నియోజకవర్గాల కంటే ఉత్తమ పనితీరు కనబరచాలని, బాగా పనిచేసిన కార్యకర్తల్ని రాజకీయంగా మరింత ప్రోత్సహిస్తామని ప్రత్తిపాటి తెలిపారు. పార్టీ నియమించిన వివిధ విభాగాల్లోని సభ్యులందరూ అభిప్రాయభేదాలు, అరమరికలు, వ్యక్తిగత భేషజాలు పక్కన పెట్టి, పార్టీ విజయమే లక్ష్యంగా ప్రజా మనసులు గెలవాలని ప్రత్తిపాటి సూచించారు. సమర్థవంతంగా పనిచేయలేని వారు, పార్టీ లక్ష్యాలను సాధించలేని వారు తమ బాధ్యతలనుంచి తప్పుకోవచ్చని, అలా కాకుండా పనిచేయకుండా, అటుపార్టీకి, ఇటు స్థానిక నాయకత్వానికి చెడ్డపేరు తీసుకొస్తామంటే ఎవరినీ ఉపేక్షించబోమని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు.కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వార్ ఆదక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, టీడీపీ నాయకులు షేక్ మస్తాన్ వలి, ముల్లా కరిముల్లా, వహాబ్, మురకొండ మల్లిబాబు, యూనిట్, బూత్, ఇంఛార్జిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ గూటికి చేరిన 25 వైసీపీ కుటుంబాలు

చిలకలూరిపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త: చిలకలూరిపేట సుగాలీకాలనీ, భావనారుషి నగర్ కు చెందిన బుసి అశోక్ మరియు 25 వైసీపీ కుటుంబాలు, గురువారం స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సమక్షంలో టీడీపీలో చేరాయి. కూటమి ప్రభుత్వంలో, ఎమ్మెల్యే ప్రత్తిపాటి ప్రజలు అడిగే అభివృద్ధిని అందించడంలో చురుగ్గా వ్యవహరిస్తున్నారని, వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లలో చూడని అభివృద్ధిని, పట్టణంలో ఈ రెండేళ్లలో చూసినట్లు టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ ఆదక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, టీడీపీ నాయకులు తోట బ్రహ్మస్వాములు, తోట సత్యం, జనగంటి జగదీష్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో పోలీసుల అత్యుత్సాహం.

### వైకాపా కార్యకర్తల నినాదాలు మధ్య..ఉద్రిక్త పరిస్థితులు

చిలకలూరిపేట రూరల్, ఆగస్టు6, ప్రభాతవార్త: డీఎస్సీ లో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలంటూ వైకాపా అధిష్టానం పిలుపు మేరకు చిలకలూరిపేటలో బుధవారం చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి.. మాజీ మంత్రి విడదల రజిని నేతృత్వంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రిలే నిరాహార దీక్ష శిబిరం వద్దకు చేరుకున్నారు.నిరుద్యోగ యువతను ఉద్దేశించి మాట్లాడే మాజీ మంత్రి రజిని మాట్లాడే సమయంలో పోలీసులు అడ్డుకున్నారు. మైకులు మైకులు లాక్కుని అడ్డుకున్న నేపథ్యంలో కార్యకర్తలు పోలీసుల వైఖరి నిరసిస్తూ నినాదాలు చేశారు.. న్యాయం కోసం చేపట్టిన దీక్ష ను పోలీసులు అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. రాజకీయాలు మాట్లాడటానికి కేవలం నిరుద్యోగ యువత అంశమే ప్రస్తావిస్తానంటూ పోలీసులకు రజిని నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. కార్యకర్తల నినాదాలతో ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. కార్యకర్తల పెద్ద ఎత్తున



నిరసన వ్యక్తం చేశారు. పోలీసు జులుం నశించాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి.. ప్రజల గొంతు నొక్కే ప్రయత్నాలు ఆపాలంటూ నినదించారు. మైకులు కట్ చేసి, వైర్లు లాగేసుకొని పోలీసులు అడ్డుకున్నా మాజీమంత్రి రజిని యువతనుద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత భవిష్యత్తు కోసం వారి హక్కుల ను కాపాడాలన్న ఉద్దేశంతోనే ఈ పోరాటం చేస్తున్నామన్నారు. యువతకు న్యాయం జరిగేంత వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ రిలే నిరాహార దీక్షలో నిరుద్యోగ యువత, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

7MN 7PG-GNT_7MN 7PG-GNT.qxd 06-08-2026 PM 11:09 Page 1



# పల్నాడు జిల్లా వార్త



## వినుకొండ నియోజకవర్గంలో రోడ్లు,బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు కేటాయింపు

### మంత్రిని కలిసిన చీఫ్‌విప్ జీ.వీ

వినుకొండ,ఆగస్ట్6,ప్రభాతవార్త: వినుకొండ నియోజకవర్గంలోని ఆర్అండ్‌బి రోడ్లు,బ్రిడ్జిలు,రోడ్లపై చప్టాల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతూ ప్రభుత్వ చీఫ్‌విప్,సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు గురువారం తాడేపల్లిలోని రోడ్లు,భవనాలు శాఖ మంత్రి జనార్ధన్ రెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. వినుకొండ నుండి వయా ఏనుగుపాలెం అద్దంకి



వెళ్ళు రహదారి సింగిల్ రోడ్డు కావడంతో ప్రజల రాకపోకలకు, రవాణా సౌకర్యాలకు అనేక ఇబ్బందులు నెలకొంటున్నా యని ,పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకొని వినుకొండ నుండి కొప్పెరపాడు వరకు రోడ్డు విస్తరణ( డబల్ రోడ్డు ) చేయాల్సి ఉందన్నారు. ఈ రోడ్డు అద్వానంగా ఉండటం వలన అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని,డబల్ రోడ్డు నిర్మిస్తే ప్రమాదాలు తగ్గి వాహనాల రాకపోకలు సాఫీగా సాగడంతోపాటు వ్యాపార అభివృద్ధికి సంబంధించి చుట్టుపక్కల గ్రామాల మధ్య రాకపోకలు వేగవంతమై స్థానిక ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. శావల్యాపురం మండలం కారుమంచి వద్ద ఎన్ఎస్పి కాలువపై బ్రిడ్జి నిర్మించాలని,నియోజకవర్గంలో ఆర్అండ్‌బి రోడ్ల పై అవసరమైన చోట చప్టాలు నిర్మించాలని,వినుకొండ పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ నిర్మాణాలకు నిధులు కేటాయించాలని చీఫ్‌విప్ జీవి ఆంజనేయులు మంత్రికి విన్నవించారు. ఈ మేరకు రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఆర్అండ్‌బి శాఖ ద్వారా నిధులు కేటాయించి రోడ్ల నిర్మాణం చేపడంతోపాటు,పిపిపి విధానం ద్వారా అన్ని పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని మంత్రి జనార్ధన్‌రెడ్డికి జీ.వీ కృతజ్ఞతలు తెలిపారు.

## వినుకొండలో అదనపు న్యాయవాద భవనాల ఏర్పాటుకు స్థల పరిశీలన

వినుకొండ,ఆగస్ట్6,ప్రభాతవార్త: వినుకొండ పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో ప్రతిపాదిత న్యాయవాద భవన నిర్మాణానికి అధికారులు క్షేత్రస్థాయిలో స్థల పరిశీలన చేపట్టారు. వినుకొండ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎం.మహతి,తహసీల్దార్ సురేష్ నాయక్ స్థలాన్ని పరిశీలించారు. భవన నిర్మాణానికి అనువైన ప్రాంతాలపై రెవెన్యూ అధికారులతో చర్చించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో అదనపు కోర్టుల నిర్మాణం,న్యాయ మౌలిక సదుపాయాల విస్తరణలో భాగంగా ఈ ప్రతిపాదనకు ప్రాధాన్యం లభిస్తున్నట్లు అధికారులు తెలిపారు. నూతన భవనం అందుబాటులోకి వస్తే న్యాయవాదులకు మెరుగైన



సౌకర్యాలు కలగడంతో పాటు,భవిష్యత్తులో అదనపు కోర్టుల ఏర్పాటుకు కూడా దోహదపడే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినుకొండ వ్యవసాయ శాఖ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళి యాదవ్,రెవెన్యూ శాఖ సిబ్బంది,వినుకొండ బార్ అసోసియేషన్ సభ్యులు,పలువురు న్యాయవాదులు,యార్డ్ సెక్రటరీశ్రీనివాసరావు పాల్గొన్నారు.


## వైకాపా రిలే నిరాహార దీక్షలు హాస్యాస్పదం: డీసీసీబీ ఛైర్మన్ మక్కెన

వినుకొండ,ఆగస్ట్6,ప్రభాతవార్త: వైకాపా నాయకులు చేపడుతన్న రిలే నిరాహార దీక్షలు హాస్యాస్పదంగా ఉన్నాయని తెదేపా నాయకులు,డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మక్కెన మాట్లాడారు. కూటమి ప్రభుత్వంపై వైకాపా తప్పుడు ఆరోపణలు చేస్తుందని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు నాయకత్వంలో 16,500 మందికి పారదర్శకంగా ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. వారు పాఠశాలల్లో విధుల్లో చేరి విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్నారని పేర్కొన్నారు. ఢిల్లీ క్రాక్రోచ్ వివాదానికి మంత్రి లోకేష్ రాజీనామా డిమాండ్‌కు వైకాపా ముడిపెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. గత ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ ఇవ్వని వైసీపీ,నేడు విమర్శలు చేయడం దుర్మార్గమన్నారు. వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని చెప్పారు. రైతులకు సొసైటీ



ద్వారా గరిష్ఠంగా రూ.3 లక్షల వరకు క్రాప్ లోన్ సౌకర్యం రూ. 3 లక్షల రుణానికి పత్రాల ఖర్చు రూ. 2,000 మాత్రమే అవుతుందన్నారు. రుణ మొత్తంలో 10 షేర్ క్యాపిటల్ రైతు డిపాజిట్‌గానే సొసైటీలో ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం 3 సబ్సిడీ ఇవ్వగా,కేవలం 4 (38 పైసల) వడ్డీకే క్రాప్‌లోన్ లభిస్తుందన్నారు. వైసీపీ పాలనలోని 8 సొసైటీల ఖర్చులపై బహిరంగ విచారణకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రైతుల వద్ద అదనపు డబ్బులు ఆశిస్తే సొసైటీ/బ్యాంక్ సిబ్బందిపై తక్షణ సస్పెన్షన్ చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

## మంత్రి అచ్చెన్నాయుడుతో 'కన్నా' భేటీ



సత్తెనపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త: విజయవాడ కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్ పశుసంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి మరియు మత్స్యశాఖ మంత్రి కింజారాపు అచ్చెన్నాయుడుతో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈసందర్భంగా నియోజకవర్గంలో పలు సమస్యలపై మంత్రితో కన్నా చర్చించారు. అందుకు తగిన విధంగా సమస్యల పరిష్కారానికి మంత్రి అచ్చెన్నాయుడు హామీనిచ్చారు.

## రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త డాక్టర్ 'గజ్జల'

సత్తెనపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తిశి బినివి ్ర జూతిళి కార్యక్రమంలో భాగంగా వైయస్ఆర్సీపీ విద్యార్థి, యువజన విభాగం నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి గారుముందుగా అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పూలమాలవేసి




నివాళులర్పించిన అనంతరం రిలే నిరాహార దీక్షను యోజన విద్యార్థి విభాగం నాయకులకు సాదరంగా పూలమాలవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధీర్ భార్గవ రెడ్డి గారు మాట్లాడుతూ డీఎస్సీ పేరుతో దగా డిఎస్సి నిర్వహించి అక్రమాలకు పాల్పడ్డారని అర్హులను పక్కనపెట్టి అనర్హులకు దొడ్డిదారిలో ఉద్యోగాలను కట్టబెట్టారని రేపటి విద్యార్థుల భవిష్యత్తుతో చలగాటాలు ఆడుతున్నారని డీఎస్సీ లో జరిగిన అక్రమాలకు బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ గారు రాజీనామా చేయాలని, ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 రూపాయల హామీని తక్షణమే అమలు చేయాలని లేనియెడల వైఎస్ఆర్సిపి జగనన్న ఆధ్వర్యంలో విద్యార్థి, నిరుద్యోగులకు అండగా పోరాటం ఉధృతం చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## కూటమి పాలనలో ప్రజలు సంతోషం:

### ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు

నరసరావుపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త : రాష్ట్రంలో గత వైసీపీ ఐదేళ్ల పాలనలోనే ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలపై వేలసంఖ్యలో అక్రమ కేసులు నమోదు చేసి వేధింపులకు గురిచేశారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని అన్నారు. గురువారం ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ వైసీపీ పాలనలో తెలుగుదేశం పార్టీ నాయకులపై 591 కేసులు



నమోదు చేసి అరెస్టు చేశారని తెలిపారు. అలాగే జనసేన నాయకులపై 24, బీజేపీ నాయకులపై 16, కాంగ్రెస్ నాయకులపై 12 కేసులు నమోదయ్యాయని చెప్పారు. వివిధ పార్టీల కార్యకర్తలపై సుమారు 1,969 కేసులు నమోదు చేసి, 2,370 మందిని అరెస్టు చేశారని పేర్కొన్నారు. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ ప్రేరితంగా 3 వేలకుపైగా అక్రమ కేసులు నమోదైనట్లు హోంమంత్రి వంగలపూడి అనిత అసెంబ్లీలో వెల్లడించారని అన్నారు. ఈ వివరాలు వైట్‌పేపర్ రూపంలో కూడా సమర్పించబడ్డాయని గుర్తుచేశారు. తనపై కూడా వైసీపీ ప్రభుత్వ హయాంలో 17 కేసులు నమోదు చేశారని, 2019 ఎన్నికలకు ముందు తనపై ఒక్క కేసు కూడా లేదని చెప్పారు. నమోదైన కేసుల్లో చాలా వరకు తీవ్రమైన ఐపీసీ సెక్షన్లు చేర్చారని ఆరోపించారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రం గంజాయి కార్యకలాపాలకు కేంద్రంగా మారిందని ఎమ్మెల్యే అరవింద బాబు విమర్శించారు. వైసీపీ పాలనలోనే గొడ్డలి వేటు రాజకీయాలు, అక్రమ కేసులు, కార్యకర్తలపై దాడులు జరిగాయని ఆరోపించారు. ప్రజలు వాటిని తిరస్కరించి కూటమి ప్రభుత్వానికి అధికారం ఇచ్చారని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై దృష్టి సారించిందని, తప్పుడు ఆరోపణలు చేయడం మానుకుని ప్రజా ప్రయోజనాలపై ప్రతిపక్షం దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే అరవింద బాబు సూచించారు.

## చట్టసభల్లో బిసి రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలి

### మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి డిమాండ్

నరసరావుపేట టౌన్, ఆగస్ట్ 6 ప్రభాతవార్త : చట్టసభల్లో బిసి రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డిడిమాండ్చేశారు.నరసరావుపేటలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేష్ రెడ్డి మాట్లాడారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ల బిల్లును ఆమోదించినప్పుడు, దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్ల బిల్లు తీసుకురావడంలో ఉన్న అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. బిసిల హక్కుల కోసం గతంలో జరిగిన పోరాటాలను గుర్తుచేస్తూ,



1970 లోనే అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి విద్య, ఉద్యోగాలలో బిసిలకు రిజర్వేషన్లు తెచ్చారన్నారు. అలాగే వైఎస్. రాజశేఖర రెడ్డి హయాంలో ముస్లింలకు 4 రిజర్వేషన్లు కల్పించారని, వైఎస్. జగన్ మోహన్ రెడ్డి పాలనలో నామినేటెడ్ పోస్టులు మరియు కాంట్రాక్టుల్లో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు చట్టబద్ధంగా రిజర్వేషన్లు అమలు చేశారని చెప్పారు. బిసిలకు కేవలం రక్షణ చట్టం ఇస్తే సరిపోదన్నారు. చట్టసభల్లో న్యాయమైన భాగస్వామ్యం కావాలని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ వద్దకు వెళ్లి బిసి రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ఒత్తిడి తీసుకురావాలని కోరారు. మూడు నెలల్లోనే కోట్లమందిఓటర్లజాబితానుసవరించగలిగినప్పుడు కుల గణనను ఎందుకు త్వరగా చేయలేరని ప్రశ్నించారు. సెప్టెంబర్ 15 నుండి రాష్ట్రంలో ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో కేవలం బిసి రక్షణ బిల్లు మాత్రమే కాకుండా, బిసి రిజర్వేషన్ బిల్లును కూడా ప్రవేశపెట్టాలన్నారు. దానిని రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, వైసీపీ, కమ్యూనిస్టులతో సహా అన్ని ప్రతిపక్ష పార్టీలతో ఆల్ పార్టీ డెలిగేషన్ ఏర్పాటు చేసి ఢిల్లీకి వెళ్లేందుకు సీఎం చొరవ చూపాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బిసి రిజర్వేషన్లపై సానుకూల నిర్ణయం తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలను ఉధృతం చేస్తామని, ఆమరణ నిరాహార దీక్షలకు దిగుతామని మహేష్ రెడ్డి హెచ్చరించారు.

## మంత్రి లోకేష్ బాబు తక్షణమే రాజీనామా చేయాలి

### వైసీపీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి


నరసరావుపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త : మెగా డీఎస్సీలో జరిగిన అవకతవకలు, అక్రమాలకు బాధ్యత వహించి రాష్ట్ర మంత్రి లోకేష్ బాబు తక్షణమే రాజీనామా చేయాలని వైసీపీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు డాక్టర్ గోపిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం స్థానిక గాంధీ పార్క్ వద్ద వైసీపీ చేపట్టిన రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో 25 మంది యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ గోపిరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో యువతకు నిరుద్యోగ భృతి లేదా 20



లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని, ఇప్పటివరకు రాష్ట్రంలో ఇచ్చిన ఉద్యోగాలు 26,000 మాత్రమే ఇచ్చి యువతకు తీరని అన్యాయం చేశారని అన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ. 9100 కోట్ల బకాయిలు ఉన్నాయని, తక్షణమే వాటిని చెల్లించాలన్నారు. కూటమి ప్రభుత్వం ఆడబిడ్డ నిధి కింద ఒక్కొక్క మహిళకు రూ. 1500 లను నెలకు ఇస్తామని చెప్పారని, అది కూడా ఇవ్వకుండా మహిళలని మోసం చేశారన్నారు. సూపర్ సెక్స్ హామీల పేరుతో ఎన్నికలలో ప్రజలకు చేసిన మోసపూరిత వాగ్దానాలపై వైసీపీ ప్రజల తరఫున నిలబడి, ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే ఈనెల 9 వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు . ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత జట్టుకు ఎంపికైన కెరిడ్జ్ విద్యార్థి మోక్షరాం చరణ్

రొంపిచర్ల, ఆగస్టు 6 ప్రభాతవార్త : నరసరావుపేటలోని కెరిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ 9వ తరగతి విద్యార్థి మోక్షరాం చరణ్ ప్రతిష్ఠాత్మకమైన 1వ ఏరోస్కాటోబాల్ ఇండోనేపాల్ సిరీస్-2026లో భారత జట్టు (టీమ్ ఇండియా) కు ఎంపికైన స్కూల్ చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. ఈ అంతర్జాతీయ పోటీలు 2026 ఆగస్టు 19 21 వరకు నేపాల్ దేశంలోని పోఖరా నగరంలో జరగనున్నాయని తెలిపారు. ఈ ఛాంపియన్షిప్ కు నేపాల్ ఏరోస్కాటోబాల్ అసోసియేషన్ మరియు స్పోర్ట్రైజ్ వరల్డ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ అండ్ ఇంటర్నేషనల్ పార్టిసిపేషన్ ఫౌండేషన్ సంయుక్తంగా, వరల్డ్ ఏరోస్కాటోబాల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మోక్షరాం చరణ్ ఎంపిక అతని పట్టుదల, క్రమశిక్షణ, కృషి, అంకితభావమే జాతీయ జట్టుకు ఎంపికయ్యేల చేశాయన్నారు. ఈ విజయం పాఠశాలకు ఎంతో గర్వకారణమని, అంతర్జాతీయ వేదికపై



చరణ్ భారతదేశానికి పతకాలు సాధించి మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం స్కూల్ డైరెక్టర్ కొమటినేని నాసరయ్య, ప్రిన్సిపాల్ జి. బర్నబాస్, చీఫ్ అకడమిక్ ఆఫీసర్ టి. విజయ రాజు, క్యాంపస్ ఇన్చార్జ్ కోట బాపూజి, ఉపాధ్యాయులు, విద్యార్థులు మోక్షరాం చరణ్ ను అభినందించారు.

## బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతి

నరసరావుపేట క్రైమ్ , ఆగస్టు 6 ప్రభాతవార్త: నరసరావుపేట ప్రకాష్‌నగర్‌కు చెందిన ఇస్త్రీ దుకాణం నిర్వహించే రజక సంఘానికి చెందిన శ్రీనివాసరావు వైద్య నిర్లక్ష్యానికి గురై తీవ్ర అనారోగ్యానికి గురయ్యారని ఆరోపిస్తూ, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రజా సంఘాల నాయకులు గురువారం పల్నాడు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, గ్యాస్ సమస్యతో బాధపడుతున్న శ్రీనివాసరావు సత్తెనపల్లిలోని బసవ గ్యాస్ అండ్ లివర్ హాస్పిటల్‌లో



చికిత్స పొందగా, శస్త్రచికిత్స అనంతరం ఆరోగ్య పరిస్థితి విషమించిందని తెలిపారు. అనంతరం పలు ఆస్పత్రుల్లో చికిత్స పొందినప్పటికీ పరిస్థితి మెరుగుపడలేదని పేర్కొన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, వైద్య నిర్లక్ష్యం నిర్ధారణ అయితే సంబంధిత ఆస్పత్రిపై చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మరో పేద కుటుంబం ఇలాంటి పరిస్థితికి గురికాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నాయకులు కరీముల్లా, మస్తాన్‌వలి, ప్రజా సంఘాల ప్రతినిధులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు తెలిపారు.

## ఎన్ఈసీ కళాశాలలో విదేశీ విద్య ఉద్యోగ అవకాశాలపై అవగాహన

రొంపిచర్ల , ఆగస్టు 6 ప్రభాతవార్త : స్థానిక నరసరావుపేటలోని ఎన్ఈసీ (వినిది) కళాశాలలో విదేశీ విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు హాస్పిటాలిటీ రంగంలో ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఆధ్వర్యం లో ఎడ్యువైట్ ఓవర్సీస్ సంస్థ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హాస్పిటాలిటీ కోర్సులు, విదేశాల్లో ఉపాధి అవకాశాలు, ఉన్నత విద్యపై విద్యార్థులకు సమగ్ర వివరాలు అందించారు.కార్యక్రమంలో సుమారు 72 మంది విద్యార్థులు పాల్గొని హాస్పిటాలిటీ రంగంలో ఉన్న వివిధ అవకాశాలపై అవగాహన పొందారు.ఎడ్యువైట్ ఓవర్సీస్ ప్రతినిధులు మాట్లాడుతూ హాస్పిటాలిటీ రంగంలో అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు, కెరీర్ పురోగతి, అవసరమైన నైపుణ్యాలపై విద్యార్థులకు వివరించారు. విదేశాల్లో చదువుకునే ప్రక్రియ, అడ్మిషన్ విధానం, స్కాలర్‌షిప్‌లు, వీసా ప్రక్రియ తదితర అంశాలను కూడా వివరించి విద్యార్థుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యతో పాటు విదేశీ అవకాశాలను సద్వినియోగం చేసుకునిత్తమభవిష్యత్తునుతీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు.కార్యక్రమంలో

కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, సెక్రటరీ ఎం. రమేష్ బాబు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఎడ్యువైట్ ఓవర్సీస్ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు.

## మెగా డీఎస్సీపై వైసీపీ అసత్య ప్రచారం:: గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త : మెగా డీఎస్సీ పై నిరాధార ఆరోపణలు చేస్తూ మంత్రి నారా లోకేష్ రాజీనామా కోరడం, రిలే నిరాహార దీక్షల పేరుతో పోలీసు వ్యవస్థపై రాజకీయ ఒత్తిడి తీసుకురావడం వైసీపీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని పల్నాడు జిల్లా టీడీపీ మీడియా కోఆర్డినేటర్ గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి విమర్శించారు.మెగా డీఎస్సీ ని కూటమి ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహిస్తుండగా వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోంద న్నారు. ఆరోపణలకు ఆధారాలుంటే చట్టబద్ధ సంస్థల ముందు ఉంచాలని సూచించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు డీఎస్సీ నిర్వహించకుండా నిరుద్యోగులను నిరాశపరిచిన నాయకులకు ఇప్పుడు మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు.డీఎస్పీ అంశంపై చేపడుతున్న రిలే దీక్షలు ప్రజాస్వామ్యం కోసం కాకుండా పోలీసులపై రాజకీయ ఒత్తిడి తీసుకురావడానికేనని ఆరోపించారు. ప్రజలు



అసత్య ప్రచారాలను నమ్మరని, ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని వైసీపీ నాయకులకు జిల్లా టిడి మీడియా కోఆర్డినేటర్ గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూచించారు.

## 26వ వార్డులో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే డా. చదలవాడ ప్రచారం

నరసరావుపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త : ఉమ్మడి కూటమి ప్రభుత్వం చేపట్టిన "రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమంలో భాగంగా గురువారం నరసరావుపేట పట్టణంలోని 26వ వార్డులో డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, గుంటూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) చైర్మన్ వడ్రం హరిబాబు, స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. స్థానికులతో నేరుగా మాట్లాడి వారి




సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుంటూ వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు.ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు కు స్థానికులు ఆత్మీయ స్వాగతం పలుకగా, ప్రజలతో ప్రత్యక్షంగా కలిసి సమస్యలను తెలుసుకునే విధానానికి సానుకూల స్పందన లభించింది. కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చుండూరు స్ఫూర్తి..గద్దర్ గళం నేటికీ ప్రజల్లో మార్మోగుతోంది

**- రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా చుండూరు మృతవీరులు, గద్దర్ వర్ధంతి కార్యక్రమం.**

సత్తెనపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త: చుండూరు అమర వీరుల త్యాగం, గద్దర్ పోరాట స్ఫూర్తి ప్రజాస్వామ్యానికి మార్గదర్శకమని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు, న్యాయవాది దాసరి జ్ఞాన్ రాజ్ పాల్ పేర్కొన్నారు. గురువారం ఉదయం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చుండూరు మృతవీరులు, గద్దర్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చుండూరు అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా అణగారిన వర్గాలకు రాజ్యాంగబద్ధ హక్కులు







పూర్తిగా అందినప్పుడే వారికి నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని అన్నారు. లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ మాట్లాడుతూ చుండూరు సంఘటన ఒక గ్రామంలో జరిగిన దారుణం కాదని దేశ మనస్సాక్షిని ప్రశ్నించిన చరిత్రన్నారు. అమరుల త్యాగం సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం జరిగిన పోరాటానికి ప్రతీకని చెప్పారు.గద్దర్ కేవలం ఒక గాయకుడు కాదని అన్యాయాన్ని చూసి మౌనంగా ఉండొద్దని ప్రజల గుండెల్లో నిప్పు రాజేసిన గొంతుని పేర్కొన్నారు. సీపీఎం పట్టణ కార్యదర్శి పెండ్యాల మహేష్ మాట్లాడుతూ చుండూరు ఘటన మానవత్వాన్ని కలచివేసిన విషాదమని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రజాస్వామ్యం బతికేలా ప్రేమను పెంచండి. విభజనను కాదు, ఐక్యతను బలపరచండి లౌకిక విలువలను పరిరక్షించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, న్యాయవాది మాదంశెట్టి వేదాద్రి, న్యాయవాది సూరె వీరయ్య, దళిత మహాసభ రాష్ట్ర ఉపాధ్యాయులు కొరబండి అంథోని లు ప్రసంగించారు. తొలుత చుండూరు మృతుల వీరులు, గద్దర్ లకు పలువురు పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు జిల్లెళ్ల పాల్ రాజ్, జూపల్లి పాల్, కారుమంచి గంగరాజు, సిద్దెల మోహన్ రావ్, బండారు రవి, గుడేటి శ్రీనివాసరావు, షైక్.హైదర్, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి లో గురువారం వివిధ రాజకీయ పార్టీ లు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చుండూరు మృతవీరుల 35వ వర్ధంతి, ప్రజా యుద్ధనౌక గద్దర్ 4వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ నాయకులతో పాటు లోక్ జనశక్తి పార్టీ(రామ్ విలాస్) పల్నాడు జిల్లాఅధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పాల్గొని నివాళులర్పించి మాట్లాడారు.

MN 8 PAGE-BPTfff:MN 8 PAGE-BPTfff 01/01/2001 09:36 Page 1



# పొన్నూరులో ఉద్రిక్తత

## పోలీసులు నాయకులు మధ్య వాగ్వాదం... వైసీపీ నాయకులు వేస్తున్న టెంట్ అడ్డుకుంటున్న పోలీసులు...

**పొన్నూరు ఆగస్టు6 ప్రభాతవార్త :** డీఎస్సీలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై సిబిఐ విచారణ జరిపించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట టెంట్ వేసి దీక్షా శిబిరాన్ని ప్రారంభించాలన్న వైసీపీ సమన్వయకర్త అమ్మటి మురళీకృష్ణ ఆలోచనపై పోలీసులు నీళ్ల చల్లే కుట్రకు తెర లేపారు. తాసిల్దార్ కార్యాలయం ఎదుట టెంట్ వేసేందుకు





ఎలాంటి అనుమతులు లేవని, టెంట్ వెయ్యడానికి లేదని అర్బన్ ఎస్ఐ బలగాని జగన్మోహన్రావు అడ్డుకున్నారు. కార్యకర్తలు వేస్తున్న టెంట్ ను ఎస్ఐ అడ్డగించారు. విషయం తెలుసుకున్న సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ సంఘటనా స్థలానికి వచ్చి టెంటు వేయాల్సిందేనని కార్యకర్తలను పురమాయించి తాను కూడా టెంట్ వేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒకవైపు టెంట్ వేసేందుకు కార్యకర్తలు ప్రయత్నం చేస్తుంటే, మరోవైపు పోలీసులు టెన్ను పడేసే కార్యక్రమానికి పూనుకున్నారు. ఈ విధంగా నాయకులు పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. ఎట్టకేలకు వైసీపీ నాయకులు తాసిల్దార్ కార్యాలయం ఎదుట టెంట్ వేసి రిలే దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ డీఎస్సీ లో జరిగిన అవకతవకలపై ప్రభుత్వం సిబిఐ విచారణ జరిపించాలని, అందుకు కారణమైన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి రూ.3 వేలు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. ఎన్నికల్లో అలవికాని హామీలను ఇచ్చి, అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించిందన్నారు. ఈ ప్రభుత్వానికి పరిపాలన చేసే అధికారం లేదన్నారు. కోటమి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు, అరాచకాలు, అవినీతిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ రకాలుగా ఆందోళన చేస్తామన్నారు. ప్రజల పక్షాన నిలబడి తన గొంతు వినిపిస్తామన్నారు. అధికార పార్టీ నాయకులు వైసిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించి అనచాలని చూస్తుందని. ఎట్టి పరిస్థితుల్లో భయపడే ప్రసక్తే లేదన్నారు. కోటను ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటి నెరవేర్చాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. దీక్ష చేసిన వారిలో డక్కుమల్ల రవి, చింతలపూడి మురళీకృష్ణ, గేరా సంజీవ్, చిర్రా అక్కిరెడ్డి, మండ్రు అనిత, దేవరకొండ గోపి, వేముల మూర్తి రాజు, కొండముది శేషగిరిరావు తదితరులు జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బోయిన శివ నాగరాజు, తదితరులు మద్దతు పలికారు

# రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

**పొన్నూరు ఆగస్టు6 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్ షిప్ పోటీలలో భాగంగా డి.వి.సి మెమోరియల్ స్టేడియం, పొన్నూరు - నిడుబ్రోలు నుండి క్రీడాకారులునియోజకవర్గ స్థాయి



నుండి - జిల్లా స్థాయి అర్హత సాధించారు. గురువారం జరిగిన పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు.వెయిట్ లిఫ్టింగ్ బాలికలు ( అండర్17) ఎస్.కె. నఫీసా - 45 కేజీలు, కె. లాస్య - 69 కేజీలు, కె. దేవి ప్రియా - 77+ కేజీలువెయిట్ లిఫ్టింగ్ బాలికలు ( అండర్23)పి. స్వరూప - 69 కేజీలు,టి. రేణుక - 84 కేజీలు,వెయిట్ లిఫ్టింగ్ బాలురు ( అండర్17)ఎం. రాకేష్ - 75 కేజీలు,ఎం. అజయ్ - 85 కేజీలు,సిహెచ్. కుశాల్ - 94 కేజీలు,వెయిట్ లిఫ్టింగ్ బాలురు ( అండర్23)సిహెచ్. వంశీ - 110 కేజీలు,సిహెచ్. వెంకటేష్ - 95 కేజీలు,బాక్సింగ్ బాలికలు ( అండర్23) పి. సిరీష, ఎం. తేజస్వి,షటిల్ బ్యాడ్మింటన్ బాలికలు ( అండర్23)వై. టాబు విజయలక్ష్మి,వై. సరయు శ్రీలక్ష్మిషటిల్ బ్యాడ్మింటన్ బాలురు ( అండర్23)డి. సోమనాథ్ రెడ్డి,పి.వెంకటేష్ క్రీడాకారులందరూ పొన్నూరు - నిడుబ్రోలు డి.వి.సి స్టేడియం తరఫున పాల్గొని, నియోజకవర్గ స్థాయిలో విజయం సాధించి జిల్లా స్థాయికి అర్హత పొందారు. నాగార్జున యూనివర్సిటీలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో కూడా విజయం సాధించారు, ఆగస్టు 26న తిరుపతిలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఎంతో గర్వకారణమనికోచ్: సిహెచ్. కేశవగోపి పీ.డి.: డి. సరళా దేవి తెలిపారు. డి.వి.సి స్టేడియం అధ్యక్షులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్,సెక్రెటరీ రవీంద్రనాథ్, కమిటీ సభ్యులు, రావిపాటి మోహన్ రావు విజేతలకు, కోచ్ గోపి, పీడీ సరళా దేవి గారికి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా క్రీడాకారులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, రాష్ట్ర స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

# ఆర్వీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో మూవీ టీమ్ సందడి

**పొన్నూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా, మండల కేంద్రమైన చేబ్రోలు లోని ఆర్వీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో రాబోయే తెలుగు చిత్రం కె.జె.యూ ( కింగ్ జాకీ క్యాన్) ప్రచార కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చిత్ర బృందం కళాశాలను సందర్శించి విద్యార్థులతో ఆత్మీయంగా మమేకమైంది. సినిమా ప్రధాన విశేషాలను పంచుకుంటూ యువతను ఉద్దేశించి మాట్లాడిన చిత్ర యూనిట్, ప్రతి కలను కష్టపడి సాధించాలని ప్రేరణాత్మక సందేశం అందించింది. ఈ చిత్రం ఆగస్టు 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందని చిత్ర బృందం



వెల్లడించింది.కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిత్ర బృందానికి ఘన స్వాగతం పలికారు. సినిమా గురించి విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు నటీనటులు, సాంకేతిక నిపుణులు ఆసక్తికర సమాధానాలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఫోటోలు దిగడంతో పాటు సెల్ఫీలు తీసుకుని అభిమానులను అలరించారు. కళాశాల ప్రాంగణం ఉత్సాహభరిత వాతావరణంతో కళకళలాడింది.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం చిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, విద్యార్థులతో ప్రత్యక్షంగా మమేకమై వారిలో స్ఫూర్తిని నింపినందుకు అభినందనలు తెలిపింది. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు వినోద రంగంపై అవగాహనను కూడా పెంచుతాయని పేర్కొంది. కార్యక్రమం ముగింపులో చిత్ర బృందానికి ఆర్ వంశీ కృష్ణ గారు జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా ఆస్వాదించి,' కేజే క్యూ చిత్రం విజయవంతం కావాలని ఆకాంక్షించారు

# భక్తి శ్రద్ధలతో అమ్మవారికి సారి సమర్పణ

**పొన్నూరు ఆగస్టు 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పచ్చలు తాటిపర్రు గ్రామంలో వేంచేసి ఉన్న గ్రామ దేవత శ్రీ గంగానమ్మ తల్లికి గురువారం భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆషాడ మాసం సమర్పించి



కత్తి ప్రభక్తులు చాటుకున్నారు. గ్రామంలోని మహిళలందరూ కలిసికట్టుగా అమ్మవారికి సారి సమర్పించేందుకు వచ్చి సారే సమర్పించారు. అమ్మవారు సకాలంలో వర్షాలు కురిసే విధంగా, పాడి పంటలు పొంగి పొర్లే విధంగా ప్రజలందరికీ ఆశిస్తూ అందించాలని మహిళా భక్తులు అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం

**పొన్నూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం స్థానిక అపరాలు మర్చంట్ అసోసియేషన్ హాలు లో ఘనంగా



జరిగింది. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా అన్నవరం వెంకట నరసింహారావు, షేక్ రహంతుల్లా, ట్రెజరర్గా శేషు, ఉపాధ్యక్షుడ ిగా ఏ నోవా సహాయ కార్యదర్శిగా ఆలపాటి సృజన్, ఉపాధ్యక్షులుగా గా మహమ్మద్ రషీద్, రాణా ప్రతాప్, బి రాము, సహాయ కార్యదర్శులుగా నాని, నాగార్జున, వెంకట్, కార్యవర్గ సభ్యులుగా గోపి, కగ్గా నాగరాజు, బాలరాజు, బాబ్జి, మిక్సింగ్ గోపి, జాన్ వెస్లీ, జాన్ కమురులచే విజయవాడ ఫోటోగ్రాఫర్స్ గౌరవ అధ్యక్షులు జమలయ్య ప్రమాణ స్వీకారం చేయించారు . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొన్నూరు మున్సిపల్ మేనేజర్ పోతురాజు మాట్లాడుతూ నూతన కార్యవర్గం సభ్యుల సంక్షేమానికి కట్టుబడి పని చేయాలని కోరారు. పొన్నూరు అర్బన్ సీఐ ఆర్ఎస్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఏ కార్యక్రమానికైనా ఫోటోగ్రాఫర్ చాలా ప్రాధాన్యత సంతరించుకున్న వారిని సమాజానికి వారి అవసరం చాలా ఉంటుందని అటువంటి వృత్తిలో ఉన్న వారి సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న కార్యవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు కారుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ నిష్ఠ నిబద్ధతతో నూతన కమిటీ పని చేయడం ద్వారా ఫోటోగ్రాఫర్ వృత్తిలో ఉన్న వారందరికీ మంచి చేసే విధంగా ముందుకు సాగాలని ఆయన కోరారు. విజయవాడ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పి జమలయ్య, అధ్యక్షులు కమ్మెల రవి తదితరులు నూతన కార్యవర్గాన్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## యావత్ దేశాన్ని ఆకర్షించిన ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ విజయం

**గుంటూరు కల్చరల్,ఆగష్టు 6,ప్రభాతవార్త :** బీహార్లోని బాంకీపూర్ శాసనసభా స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో జన్ సురాజ్ పార్టీ అధినేత ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ విజయం దేశ రాజకీయాల్లో విస్తృత చర్చకు దారి తీసిందని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.బిజేపి అధ్యక్షుడు నితిన్ నబిన్ నే వరుసగా 5సార్లు ఘనంగా నెగ్గుకొచ్చిన ఈ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ గెలవడం అందరినీ ఆశ్చర్య పరిచింది,యావత్ దేశాన్ని ఈ ఫలితం ఆకర్షించిందని అవగాహన సంస్థ విశ్లేషిస్తుంది.గత ఎన్నికల్లో ఆర్జేడి అభ్యర్థి పై నితిన్ నబిన్ 50వేల మెజార్టీతో గెలవగా నీట్ పరీక్షల్లో అవకతవకలు,పిల్లల ఆత్మహత్యలు,ఉధృతంగా సాగిన జేన్జీ ఉద్యమం,ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక పోవడం లాంటివాటి ప్రభావంతో ఈసారి ప్రశాంత్ కిషోర్ బిజెపి అభ్యర్థిపై 19వేల మెజార్టీతో గెలిచాడని అవగాహన సంస్థ విశ్లేషిస్తుంది.

# ప్రజా సమస్యలపై పోరాటం ఆగదు: పీటా నాగమోహన్ కృష్ణ

**రేపల్లె, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలకు పరిష్కారం లభించే వరకు పోరాటం ఆగదని వైకాపా రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగమోహన్ కృష్ణ స్పష్టం చేశారు.గురువారం వైకాపా అధిష్టానవర్గం పిలుపు మేరకు తాలూకా ప్రాంగణంలో నిరసన నిరాహార దీక్షలు ప్రారంభించారు.బహిరంగ ప్రదేశంలో ఎటువంటి అనుమతి లేకుండా ఆందోళన చేయడం తగదంటూ రేపల్లె పట్టణ సిఐ అశోక్కుమార్,ఎస్ఐ రాజ్యలక్ష్మి,పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు.వైకాపా శ్రేణులు,పోలీసుల మధ్య వాగ్వాదం నెలకొంది.అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై అరెస్ట్ చేసిన వారిని విడుదల చేశారు.ఆ తర్వాత రేపల్లెలోని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటి ఆవరణలో సాయంత్రం 5 గంటల వరకు నిరసన నిరాహార దీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా పీటా నాగమోహన్ కృష్ణ మాట్లాడుతూ అరెస్ట్లు ఉద్యమాలను ఆపలేవని చెప్పారు.శాంతియుతంగా నిరసన తెలియజేస్తుంటే పోలీసులు వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. నిరసన తెలిపే హక్కును గౌరవించాల్సిన పోలీసుల తీరు సవ్యంగా లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.డిఎస్సీలో జరిగిన అక్రమాలపై నిరసన తెలియజేస్తుంటే ఆందోళన కార్యక్రమాన్ని అణచివేయాలని చూడటం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.డిఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలు,అవకతవకలపై సిబిఐ



విచారణ జరగాలన్నారు.ఇందుకు రాజకీయ బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్,నిరుద్యోగ భృతి చెల్లించాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కరేటి శేషగిరిరావు,చిత్రాల ఓబేదు,చిమటా బాలాజీ,పట్టెం శ్రీనివాసరావు,రాంబాబు,రేపల్లె,చెరుకుపల్లి,నగరం,నిజాంపట్నం మండలాల్లోని వైకాపా నాయకులు,కార్యకర్తలు,నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యవస్థతో ప్రజల సంక్షేమం

## -ఎంపిపి లలిత

**భట్టిప్రోలు(రేపల్లె), ఆగస్టు 6, ప్రభాతవార్త:** మండల వ్యవస్థ ద్వారానే ప్రజల సంక్షేమం నెరవేరతున్నదని భట్టి ప్రోలు ఎంపిపి దావూరి వెంకట లలిత కుమారి అన్నారు.గురువారం మండల పరిషత్ కార్యాలయంలో చివరి సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రభుత్వ శాఖల అధికారుల సహకారం లభించిందన్నారు.మండల పరిషత్ సభ్యులుగా ఎన్నికైన నాటి నుంచి ప్రజలతో సత్సంబంధాలు పెరిగి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసామనే సంతృప్తి మిగిలిందన్నారు.మండలంలోని అభివృద్ధికి సంబంధించిన అంశాలను ఆయా శాఖల అధికారులు వెల్లడించారు.ఈ సమావేశంలో ఎంపిడివో వెంకట రమణ,జడ్పీటీసీ టి.ఉదయ భాస్కరి ,పిచ్చియ్యశాస్త్రి, కౌతరపు పద్మావతి, డి.తిరుపతిబాబు,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్సిసి విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత


**భట్టిప్రోలు(రేపల్లె), ఆగస్టు 6, ప్రభాతవార్త:** భట్టి ప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలకు చెందిన 21 మంది ఎన్సిసి విద్యార్థులకు 'ఎ' సర్టిఫికెట్లను సుబేదార్ సుఖదేవ్ సింగ్ అందజేశారని ప్రధానోపాధ్యాయురాలు



కె.కోటేశ్వరమ్మ తెలిపారు.గురువారం జరిగిన అభినందన సభలో ఆమె మాట్లాడుతూ ఎన్సిసిలో విద్యార్థులు ప్రతిభ చూపటం పాఠశాలకు గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పి.మల్లికార్జునరావు,ఎస్వో కె.వి.లక్ష్మీపార్వతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బీటెక్ విద్యార్థినికి రూ.60 వేల విలువైన ల్యాప్టాప్ను అందజేసిన కొమ్మారెడ్డి కిరణ్

**మంగళగిరి, ఆగస్టు 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సేవా స్ఫూర్తితో, టీడీపీ తాడేపల్లి మండల మాజీ అధ్యక్షుడు కొమ్మారెడ్డి కిరణ్ (నాని) నారా లోకేష్కు, కొమ్మారెడ్డి కిరణ్కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ తాడేపల్లి మండల అధ్యక్షులు దాసరి కృష్ణ, మండల ఉపాధ్యక్షులు గుండిమెడ



ఆర్థిక సహకారంతో రూ.60 వేల విలువైన ల్యాప్టాప్ను గురువారం గుండిమెడ గ్రామానికి చెందిన బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని క్రోసూరు రిషితకు అందజేశారు.ఈ సందర్భంగా కొమ్మారెడ్డి కిరణ్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించి తమ లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం ఆనందంగా ఉందన్నారు. మంత్రి నారా లోకేష్ యువత విద్యాభివృద్ధికి చూపుతున్న ప్రోత్సాహం తమకు స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు.ల్యాప్టాప్ అందుకున్న విద్యార్థిని రిషిత, ఆమె తల్లిదండ్రులు స్పందిస్తూ మంత్రి రమేష్ బాబు, గ్రామ అధ్యక్షులు చిగురుపాటి సుబ్బారావు, గ్రామ ప్రధాన కార్యదర్శి నామతోటి రాంబాబు, అనుమోలు వీరాంజనేయ ప్రసాద్, అనుమోలు సాంబశివరావు, ద్రోణవల్లి కోటేశ్వరరావు, కాసరనేని అంకినీడు, మందపాటి బాబురావు, దాసరి నరేష్, మట్టిపల్లి వెంకటేష్, దాసరి సీతయ్య, తురక సాంబయ్య, కోపల్లె కుమార్, గుండిమెడ రమేష్, గుండిమెడ గంగాధరరావు, దంతం కమలాకరరావు, జెట్టి సుధాకర్, కొచ్చర్ల సాంబయ్య, కొచ్చర్ల సుబ్బారావు, మేడికొండ ప్రకాశం, జెట్టి ఏసుపాదం, బుల్లా సంతోష్, గుండిమెడ పాములు, సుద్దపల్లి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మేనేజ్మెంట్ కమిటీ సమావేశంలో ఉద్యోగుల సంక్షేమంపై కీలక నిర్ణయాలు

**మంగళగిరి, ఆగస్టు 6, ప్రభాతవార్త :** మంగళగిరి ఆటోనగర్ లోని ఏపీ ఎం ఎస్ ఐ డి సి ప్రధాన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన మేనేజ్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్పొరేషన్కు అంశాలు జి.ఓ. ఎం.ఎస్. నెం.45 అమలు ప్రక్రియపై సమీక్ష, రెగ్యులర్ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల నుండి 62 సంవత్సరాలకు పెంచే నిర్ణయం అమలు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సీనియారిటీ ఆధారంగా వేతనాల పెంపు కల్పించే అంశంపై చర్చించారు.అలాగే ఉద్యోగులకు ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా కల్పించే అన్ని ప్రయోజనాలను సకాలంలో అందించేందుకు అవసరమైన చర్యలు,ఉద్యోగుల సంక్షేమంతో పాటు సంస్థ పరిపాలనా సామర్థ్యాన్ని మరింత మెరుగుపరిచే అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూఉద్యోగుల సంక్షేమమే సంస్థ



సంబంధించిన పలు ముఖ్యమైన పరిపాలనా, ఉద్యోగుల సంక్షేమ అంశాలపై విస్తృతంగా చర్చించారు.మేనేజింగ్ డైరెక్టర్ పాండియన్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొని, ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ఎం.ఎస్. నెం.45 అమలుపై అధికారులకు సమగ్రంగా వివరించారు. ప్రభుత్వ ఆదేశాలను వేగవంతంగా, పారదర్శకంగా అమలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.సమావేశంలో ప్రధానంగా చర్చించిన ప్రాధాన్యత అని, ప్రభుత్వ నిర్ణయాలను పూర్తి స్థాయిలో అమలు చేసి ప్రతి ఉద్యోగికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమంతో పాటు రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య మౌలిక సదుపాయాలు అందించడంలో మరింత సమర్థ వంతంగా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో చీఫ్ ఇంజనీర్ పి. నెహ్రూ, జనరల్ మేనేజర్ ఎస్. ఓబుల నాయుడు,ఈడి ఎస్. కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

## -ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ నియామక అవకాశాలు.

**గుంటూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త:** డిగ్రీ పూర్తి చేసి ఉపాధి కోసం ఎదురుచూస్తున్న అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులకు అయ్యప్ప హ్యూమన్ రిసోర్స్ కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత శిక్షణతో పాటు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ నియామక అవకాశాన్ని కల్పించే ప్రత్యేక కార్యక్రమానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్ప హ్యూమన్ రిసోర్స్ సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ.. ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఈ శిక్షణా కార్యక్రమంలో కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, ఇంటర్వ్యూ నైపుణ్యాలు, కార్యాలయ ప్రవర్తన, కంప్యూటర్ ప్రాథమిక పరిజ్ఞానం, కస్టమర్ సర్వీస్, టీమ్వర్క్ మరియు ఉద్యోగంలో విజయవంతం కావడానికి అవసరమైన ప్రొఫెషనల్ నైపుణ్యాలపై అనుభవజ్ఞులైన శిక్షకుల ద్వారా నాణ్యమైన శిక్షణ అందించబడుతుందని తెలిపారు. శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిన అభ్యర్థులకు వారి అర్హతలు, నైపుణ్యాలు మరియు ప్రతిభకు అనుగుణంగా ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ నియామక అవకాశాలు కల్పించబడతాయని చెప్పారు.ఈనెల10వ తేదీన మా సంస్థలో శిక్షణ ప్రారంభమవుతుందని,దీనికి సంబంధించిన రిజిస్ట్రేషన్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయని వివరించారు.ఈ బ్యాచ్లో 40సీట్లు మాత్రమే ఉంటాయన్నారు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. ముందుగా రిజిస్ట్రేషన్ నమోదు చేసుకున్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు.గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని బ్రాడీపేట 4/1 లైను, రఘు మాన్షన్,1వ అంతస్తు,శంకర్ విలాస్ ఎదురుగా శిక్షణ కేంద్రం ఉందని వివరించారు.డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ, యువకులు ఈ ఉచిత శిక్షణ మరియు ఉద్యోగ నియామక అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వృత్తి జీవితానికి బలమైన పునాది వేసుకోవాలని నిర్వాహకులు కోరారు.పూర్తి వివరాలకు అయ్యప్ప హ్యూమన్ రిసోర్స్ సెంటర్ శిక్షణ సమన్వయకర్త విజయ్, 8247892792 మొబైల్ నంబర్ ను సంప్రదించాలన్నారు.

# ప్రజా కళాకారులందరికీ గద్దర్ పాట ఒక ఆయుధం

## -మనమూ పాడుదాం రండి బృందసభ్యుల ఆధ్వర్యంలో గద్దర్ వర్ధంతి

**గుంటూరు కల్చరల్,ఆగష్టు 6,ప్రభాతవార్త :** ప్రజాయుద్ధ నౌక గద్దర్ అణచివేత అస్పృశ్యత,దోపిడీ,సామాజిక అసమానతలపై ధ్వజమెత్తిన సమరశంఖంగా పేరొందిన మహనీయుడని అవగాహన మనమూ పాడుదాం రండి బృందసభ్యులు నివాళులర్పించారు.గురువారం అరండల్పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ప్రజాగాయకులు గద్దర్ వర్ధంతి కార్యక్రమాన్ని మనమూ పాడుదాం రండి గాయనీ గాయకులు నిర్వహించారు.కార్యక్రమంలో కళాసాధ అధ్యక్షుడు బిళ్ళా అశోక్ మాట్లాడుతూ నక్సలైట్ ఉద్యమం ఉధృతంగా ఉన్న రోజుల్లో ప్రజల పక్షాన నిలబడి వారికి సంపూర్ణ మద్దతుగా నిలిచిన



గద్దరన్న విప్లవ భావజాలాన్ని సామాన్య ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో విశేషంగా కృషి చేశారన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ గద్దర్ పోరాటాన్ని కళారూపాన్ని సహించలేని ప్రభుత్వం ఆయనపై తీవ్ర నిర్బంధం ప్రయోగించడంతో గద్దర్ చాలాకాలం అజ్ఞాతంలో గడిపారన్నారు.సమాజంలో ఆర్థిక సామాజిక అసమానతలు తొలగిపోయే వరకు గద్దర్ పాట ఒక ఆయుధంగా నిలిచిపోతుందన్నారు.కార్యక్రమంలో గద్దర్ చైతన్య పాటలను గాయకులు సాయిబాబు,దుర్గాప్రసాద్ రమణి,గఫూర్లు శ్రావ్యంగా ఆలాపించారు.

# గిరిజనుల సమస్యలపై ఎన్టిఎఫ్ మరింతగా పోరాటం చేయాలి

## నేషనల్ ట్రైబల్ జాతీయ అధ్యక్షుడు, వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ డాక్టర్ కుంబా రవిబాబు పిలుపు

**గుంటూరు విద్య ఆగస్టు 6 ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులందరూ కలిసికట్టుగా పోరాటం చేయాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ డాక్టర్ కుంబా రవిబాబు పిలుపు ఇచ్చారు.నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మానుపాటి నవీన్



జన్మదిన వేడుకలు గురువారం నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రవిబాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించేలా కృషి చేస్తున్న నవీన్ సేవలు అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఈ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని తెలిపారు.

# గోల్డ్ మెడల్ను అందుకున్న కొల్లూరు విద్యార్థి పులివర్తి జగన్ మోహన్

**కొల్లూరు, ఆగస్టు 6 (ప్రభాతవార్త) :** హైదరాబాదులోని హరి డీమ్ టు బి యూనివర్సిటీ వారు తాడేపల్లి శ్రీ శ్రీనివాస కన్వెన్షన్ హాల్ లో గురువారం ఇంటర్మీడియట్ లో 97 నుండి 100 సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులను ఏర్పాటుచేశారు. దీనిలోని భాగంగా గురువారం 2026 సంవత్సరంలకు కాను ఇంటర్మీడియట్ లో 97 పైబడి 973 మార్కులు సాధించిన కొల్లూరు గ్రామ విద్యార్థి పులివర్తి జగన్మోహన్ కు హరి డీమ్డ్ యూనివర్సిటీ వారు గోల్డ్ మెడల్ , ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ గోల్డ్ మెడల్ అందుకోవటం ఎంత సంతోషంగా ఉందని నన్ను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు , ఎన్నారై కళాశాల యాజమాన్యానికి, అదేవిధంగా కొల్లూరు లోని పదో తరగతి చదివిన శ్రీ సాయి వాసవి విద్యా సంస్థల కు జగన్మోహన్ కృతజ్ఞతలు తెలియజేశారు.



## కౌలు రైతులందరూ తప్పనిసరిగా కౌలు రైతు గుర్తింపు కార్డు తీసుకోవాలి

**కాకుమాను ఆగస్టు 5 (ప్రభాత వార్త) :** మండల పరిధిలోని కొండపాటూరు, పాండ్రపాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాలు నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి వి. సుధాకర్ తెలిపారు.ఈ కార్యక్రమం ఉద్దేశించి సహాయ వ్యవసాయ సంచాలకులు పొన్నూరు వి .రామకోటేశ్వరి మాట్లాడుతూ కౌలుకి వేసే రైతులందరూ కౌలు కార్డులు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు, అంతేకాకుండాప్రస్తుత వర్షా బావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటలైన మినుము, పెసర పంటలను సాగు చేసుకోవాలని రైతులకు తెలియపరిచారు.మినుము పంటకు పసల బీమా యోజన క్రింద ఎకరాకు200/కట్టుకోవచ్చని రైతులుకు తెలియజేశారు. ఈ అవకాశం ఆగస్టు 15,వ తేదీ వరకు ఉందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ,గ్రామ వ్యవసాయ సహాయకులు ఎన్ పృద్వి, కరుణాకర్, ఏపీ సీఎం అఫ్ స్టాఫ్ మరియు రైతులు పాల్గొన్నారు.

7-8Pg5_7-8Pg5.qxd 06/Aug/26 11:16 PM Page 1



# నీట్‌లో పెన్, పేపర్‌కు స్వస్తి!




## సుప్రీంకోర్టుకు కేంద్రం అఫిడవిట్ దాఖలు
## పేపర్ లీక్‌ల నిర్మూలనకు చర్యలు
## 19వ తేదీకి విచారణ వాయిదా

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** పేపర్ లీక్‌లు, వ్యవస్థాగత వైఫల్యాలను తొలగించేందుకు జాతీయ అర్హతప్రవేశ పరీక్ష (నీట్) నిర్వహణలో సమగ్ర మార్పులు చేపట్టినట్లు కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. జస్టిస్ పిఎస్ నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం ముందు దాఖలు చేసిన ఒక అఫిడవిట్‌లో, విద్యా మంత్రిత్వ శాఖ ఈ సంస్కరణల లక్ష్యం సంస్థాగత స్మృతిని పరిరక్షించడం, పరీక్ష భద్రతను బలోపేతం చేయడం, భవిష్యత్తులో పేపర్ లీక్‌లు లేదా ఇతర అవకతవకల ఘటనలను నివారించేందుకు ఒక పటిష్టమైన, సంస్థాగతమైన వ్యవస్థను సృష్టించడమేనని పేర్కొంది. భవిష్యత్తులో నీట్ పరీక్షలను ఎలా నిర్వహిస్తారు, రాబోయే సంవత్స రాలలో పరీక్షా ప్రక్రియలను మెరుగుపరచడానికి నియంత్రణ సంస్థలు సంస్థాగత స్మృతిని ఎలా నిర్మించి, నిలుపుకుంటాయో వివరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ మే 29న సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశానికి అనుగుణంగా ఈ అఫిడవిట్ దాఖలు చేసింది. ఈ అఫిడవిట్‌లో ప్రశ్నపత్రాల భద్రత, పరీక్షా నియమావళి, ఇంకా ఎన్‌టిఎ ప్రవేశపెట్టిన ఇతర భద్రతా చర్యలకు సంబంధించిన వివరాలు ఉన్నట్లు తెలుస్తోంది. విద్యా మంత్రిత్వ శాఖ జాతీయ పరీక్షల ఏజెన్సీని పర్యవేక్షిస్తుండగా, పరీక్షల ఇండెంటింగ్ ఏజెన్సీ అయిన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖతరపున ఎన్టీఏ నీట్ పరీక్షను నిర్వహిస్తుందని ప్రభుత్వం తెలిపింది. నీట్‌యుజి 2026 పేపర్ లీక్‌పై కొనసాగుతున్న సిబిఐ దర్యాప్తు యోగ్యతల గురించి అఫిడవిట్‌లో వ్యాఖ్యానించలేదని కూడా పేర్కొంది. ప్రశ్నాపత్రాల లీకులు, నకిలీ గుర్తింపు, కంప్యూటర్ వ్యవస్థలను తారుమారు చేయడం, ఇతర పరీక్షలకు సంబంధించిన నేరాలను నేరంగా పరిగణించిన 2024 చట్టాన్ని విస్తరిస్తూ, పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ చట్టం, 2026 ద్వారా పరీక్షల మోసానికి వ్యతిరేకంగా పార్లమెంట్ చట్టపరమైన వ్యవస్థను మరింత బలోపేతం చేసిందని కేంద్రం తెలిపింది. అనుభవం, డేటా, సమాచారాన్ని క్రమపద్ధతిలో ఉపయోగించడం ద్వారా గత పరీక్షల నుండి నేర్చుకోగల బలమైన సంస్థాగత చట్రాన్ని సృష్టించడం, తద్వారా బలహీనతలను తగ్గించి, పర్యవేక్షణను మెరుగుపరచడం ఈ సంస్కరణల ఉద్దేశ్యమని ప్రభుత్వం తెలిపింది. జులై 27న ఏర్పాటు చేసిన హెచ్‌పిటిఎఫ్‌కు ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు, ఆధార్ రూపశిల్పి నందన్ నీలేకని నేతృత్వం వహిస్తున్నారని పేర్కొంది. పరీక్షల నిర్వహణను సురక్షితం చేయడానికి ఎఐ, బ్లాక్‌చెయిన్‌ను ఉపయోగించడంపై దృష్టి సారిస్తూ, సమగ్ర సంస్కరణలపై మూడు నెలల్లోగా సిఫార్సులను సమర్పించాలని ఈ టాస్క్ ఫోర్స్‌ను ఆదేశించినట్లు అది పేర్కొంది. గతంలో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా నిరోధించడానికి, అధికారులు "కోట" నమూనాగా అభివర్ణించే 10 దశల భద్రతా ప్రోటోకాల్‌ను ఎన్‌టిఎ అమలు చేసిందని అఫిడవిట్ తెలిపింది. అనువాద దశలో లీకేజీలను నివారించడానికి, ప్రభుత్వం ప్రాథమిక ముసాయిదా కోసం 'ఎయిర్‌గ్యాప్డ్' (ఆఫ్‌లైన్) ఎఐ వ్యవస్థలను ఉపయోగిస్తోందని, ఆ తర్వాత పరిమిత మానవ ధ్రువీకరణ జరుగుతుందని అది పేర్కొంది. ప్రస్తుతం ప్రతి ప్రశ్నపత్రం, ఓఎంఆర్ షీట్‌పై ఒక నిర్దిష్ట అభ్యర్థికి సంబంధించిన ప్రత్యేక క్రమ సంఖ్య ఉంటుందని అదితెలిపింది. ప్రశ్నపత్రాలను ఆరు పొరల ట్యాంపర్ ఎవిడెంట్ ప్యాకేజింగ్‌లో ఉంచారు, ఇందులో కేవలం కత్తిరించి మాత్రమే తెరవగల వన్‌టైమ్‌యూజ్ తాళాలతో కూడిన స్టీల్ ట్రంకులుకూడా ఉన్నాయని అది పేర్కొంది. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ చట్టం, 2026 ప్రకారం, ఇప్పుడు 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ. 1 కోటి వరకు జరిమానా విధించే అవకాశం ఉందని అఫిడవిట్‌లో పేర్కొంది.

**కేంద్రం అఫిడవిట్‌పై విచారణను 19కి వాయిదా**

జెఇఇ (మెయిన్స్ మరియు అడ్వాన్స్‌డ్) తరహాలో నీట్ యుజి పరీక్షను పెన్‌అండ్‌పేపర్ విధానం నుండి కంప్యూటర్ ఆధారిత విధానానికి మార్చడంపై చురుగ్గా పరిశీలిస్తున్నట్లు కేంద్రం దాఖలు చేసిన అఫిడవిట్‌పై, డాక్టర్ల సంఘంతో సహా పిటిషనర్లు తమ సమాధానాలను దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ అంశాన్ని ఆగస్టు 19న విచారిస్తామని, కేంద్రం దాఖలు చేసిన కౌంటర్‌అఫిడవిట్‌పై పిటిషనర్లు తమ సమాధానాలను దాఖలు చేయవచ్చని జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అలోక్ అరధేలతో కూడిన ధర్మాసనం తెలిపింది. ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఎఫ్‌ఎఐఎంఎ) తరపున హాజరైన న్యాయవాది తన్వి దూబే ధర్మాసనానికి ఒక విషయాన్ని వివరించారు.

ఒకవేళ కంప్యూటర్ ఆధారిత విధానానికి మారే ప్రణాళిక ఏదైనా ఉంటే, దానిని వీలైనంత త్వరగా అమలు చేయాలి. ఎందుకంటే ప్రస్తుతం విద్యార్థుల సన్నద్ధత పెన్‌అండ్‌పేపర్ విధానం ఆధారంగానే సాగుతోంది. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పిన ధర్మాసనం, సంబంధిత



# అమెరికా మళ్లీ దాడులు చేస్తే పశ్చిమాసియా అగ్నిగుండమే
## - ఇరాన్ హెచ్చరిక

**టెహ్రాన్, ఆగస్టు 6:** తమ దేశంలోని విద్యుత్ గ్రిడ్లు, వంతెనలు, పౌర మౌలిక సదుపాయాలపై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు ప్రారంభిస్తే చూస్తూ ఊరుకోబోమని ఇరాన్ స్పష్టం చేసింది. మొత్తం పశ్చిమాసియా ప్రాంతాన్ని అగ్నిగుండంగా మార్చేస్తామని హెచ్చరించింది. ఇక హర్మూజ్‌లో సమన్వయంపై ఒమన్‌తో అంగీకారానికి వచ్చినట్లు ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ వెల్లడించారు. మూడో పక్షం (అమెరికాను ఉద్దేశిస్తూ) జోక్యం లేకుంటే త్వరలో సంయుక్త ప్రకటన విడుదల చేస్తామని తెలిపారు. దీంతో ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధి తిరిగి పూర్తిగా తెరుచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**అణ్వాయుధాలను అనుమతించం: ట్రంప్**

మరోవైపు పశ్చిమాసియాలోని పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. ఇరాన్‌తో చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అయితే, ఆ దేశం అణ్వాయుధాలు తయారు చేసేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని పునరుద్ఘాటించారు. తమ సైనిక చర్యలతో టెహ్రాన్ బలహీనపడిందన్నారు. ప్రస్తుతం చర్చలు సానుకూలంగా సాగుతున్నాయన్నారు. వెనుజులాతో అనుసరించిన విధానాన్నే ఇరాన్ విషయంలోనూ అమలు చేస్తున్నామని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అమెరికాను ఇప్పుడు టెహ్రాన్ గౌరవిస్తోందని.. తమ చర్యలు ఫలించాయని వ్యాఖ్యానించారు.

# పెళ్లైన 7 రోజులకే విడాకులు
## ఇండోర్ ఫ్యామిలీ కోర్టు మంజూరు

**ఇండోర్, ఆగస్టు 6:** మధ్యప్రదేశ్‌లో నూతన వధూవరులు పెళ్ళైన కేవలం ఏడు రోజులకే చట్టబద్ధంగా తమ వివాహ బంధానికి ముగింపు పలికారు. కోర్టు విచారణల ప్రకారం, పెళ్లికి ముందు తాను వేరొకరితో సంబంధంలో ఉన్నానని, తన కుటుంబ సభ్యులే బలవంతంగా ఈ పెళ్లి చేశారని వధువు అత్తగారింటికి చేరిన వెంటనే వెల్లడించడంతో వారి వివాహ బంధం విచ్ఛిన్నమైంది. వరుడి కుటుంబం ఫ్యామిలీ కోర్టులో పరస్పర విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేసింది. కౌన్సెలింగ్ సెషన్‌లు, విచారణలు, న్యాయపరమైన ప్రక్రియల కారణంగా విడాకుల కేసులకు సాధారణంగా కనీసం 18 నెలల సమయం పడుతుందని ఫ్యామిలీ కోర్టు న్యాయవాది వర్షా గుప్తా తెలిపారు.

అయితే, వివాహ బంధాన్ని కొనసాగించే అవకాశం లేదని ఇరు పక్షాలు అంగీకరించడంతో, న్యాయస్థానం ఈ కేసును భిన్నంగా పరిగణించింది. "పెళ్లికి ముందు వధువుకు మరో సంబంధం ఉందని, పెళ్లి జరిగిన వెంటనే ఆ విషయాన్ని తన అత్తమామలకు తెలియజేసిందని కోర్టు పరిగణనలోకి తీసుకుంది. భర్తకు, అతని కుటుంబానికి విడాకులపై ఎలాంటి అభ్యంతరం లేకపోవడంతో, కోర్టు ఏడు రోజుల్లోనే డిక్రీని జారీ చేసింది'' అని గుప్తా అన్నారు. సుప్రీంకోర్టు 'వివాహం కోలుకోలేని విధంగా విచ్ఛిన్నమైతే' అనే సూత్రంపై ఆధారపడి, దంపతుల మధ్య రాజీకి ఆస్కారం లేదని ఫ్యామిలీ కోర్టు నిర్ధారించిందని గుప్తా తెలిపారు. కోర్టు తక్షణమే వివాహాన్ని రద్దు చేయాలని నిర్ణయించడంతో, ఇరుపక్షాలు సంవత్సరాల తరబడి ఎడబాటు, సుదీర్ఘ న్యాయ ప్రక్రియల నుండి తప్పించుకున్నారు.

# దక్షిణ ఫిలిప్పీన్స్‌లోభూకంపం
## రిక్టర్ స్కేలుపై 6.3 తీవ్రత నమోదు

**మనీలా, ఆగస్టు 6:** దక్షిణ ఫిలిప్పీన్స్ తీరంలో 6.3 తీవ్రతతో భూకంపం సంభవించిందని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే తెలిపింది. మధ్యాహ్నం 12:14 గంటలకు సరంగాని అనే చిన్న ద్వీపానికి నైరుతి దిశలో 32 కిలోమీటర్ల దూరంలో సంభవించిన ఈ భూకంపం సునామీ హెచ్చరికను జారీ చేయలేదు. ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరిగినట్లు తక్షణ నివేదికలు ఏవీ లేవు. ప్రభుత్వ రాయితీని అందుకోవడానికి పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడిన సమయంలో భూకంపం సంభవించిందని సరంగాని ద్వీప రక్షకుడు హార్లీ సారో ఏఎఫ్‌పీకి తెలిపారు. ఈ భూకంపం 62 కిలోమీటర్ల లోతులో సంభవించినట్లు పేర్కొంది. సమీపంలోని మిండనావో ద్వీపంలో జూన్ 8న సంభవించిన శక్తివంతమైన భూకంపం భవనాలను కూల్చివేసి, కొండచరియలు విరిగిపడటానికి కారణమై, కనీసం 76 మంది మరణానికి కారణమైన తర్వాత ఈ భూకంపం సంభవించింది.



# బయో ఎనర్జీ పథకం గోబర్‌ధన్‌కు రూ.23,731కోట్లు
## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకం గోబర్ ధన్ పథకం కింద సిబిజి పథకాన్ని 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి 2035-36 వరకు అమలు చేసేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈమేరకు కీలక తీసుకున్నారు. మొత్తం రూ.23,731 కోట్ల వ్యయంతో చేపట్టనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దేశ భవిష్యత్ ఇంధన అవసరాల్లో కంప్రెస్డ్ బయోగ్యాస్ కీలక పాత్ర పోషించేలా ఈ పథకాన్ని రూపొందించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. కేబినెట్ భేటీ తర్వాత కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వివరాలు వెల్లడించారు. వ్యవసాయ అవశేషాలు, పశువుల పేడ, చెరకు పరిశ్రమల నుంచి వచ్చే ప్రెస్‌మడ్, మున్సిపల్ సేంద్రియ వ్యర్థాలు, ఇతర జీవ పదార్థాలను శుద్ధ ఇంధనం, సేంద్రియ ఎరువు, గ్రామీణ ఆదాయం, ఆర్థిక విలువగా మార్చడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని కేంద్రమంత్రి తెలిపారు. పరిశుభ్రమైన ఇంధన రంగంలో భారత్‌కు ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ పథకం కింద కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తికి హామీతో కొనుగోలు, స్థిరమైన ధరలు, మూలధన సబ్సిడీ, పైప్‌లైన్ అనుసంధానం, రుణ సదుపాయాలు, సాంకేతిక అభివృద్ధి వంటి అంశాలను ఒకే వేదికపైకి తీసుకురానున్నారు. దీంతో దేశంలో సిజిబి ఉత్పత్తి దాదాపు పది రెట్లు పెరగడంతో పాటు ప్రైవేట్ పెట్టుబడులు కూడా పెరుగుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ పథకం ఇప్పటికే అమలులో ఉన్న సతత్, సేంద్రియ ఎరువుల మార్కెట్ అభివృద్ధి పథకం, బయోమాస్ అగ్రిగేషన్ మెషినరీ, పైప్‌లైన్ మౌలిక వసతుల అభివృద్ధి, జాతీయ బయోఎనర్జీ కార్యక్రమం కింద సీబీజీ ప్లాంట్లకు అందిస్తున్న కేంద్ర ఆర్థిక సహాయం వంటి పథకాలకు కొనసాగింపుగా ఈ పథకం అమలు కానుంది. ఈ పథకాల ద్వారా ఇప్పటికే దేశంలో 200కుపైగా సిజిబి ప్లాంట్లు ప్రారంభమయ్యాయని ప్రభుత్వం తెలిపింది. ఉత్పత్తి, కొనుగోలు వ్యవస్థలు, సేంద్రియ ఎరువుల విలువ శ్రేణి బలోపేతం కావడంతో పాటు వివిధ ప్రాంతాల్లో సిజిబి వినియోగ సాధ్యత కూడా నిరూపితమైందని వివరించింది. పెట్రోలియం, సహజవాయు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలయ్యే ఈ గోబర్‌ధన్ పథకం ద్వారా సిజిబి ఉత్పత్తి నుంచి పంపిణీ వరకు మొత్తం వ్యవస్థను ఒకే జాతీయ విధానంలోకి తీసుకురానున్నారు. దేశంలో రవాణా, గృహ, పారిశ్రామిక, వాణిజ్య రంగాల్లో సహజవాయువు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సిజిబి ఆ అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తుందనిమంత్రి తెలిపారు. సహజ వాయువుతో రసాయనికంగా సమాన లక్షణాలు కలిగిన సిజిబిని ప్రస్తుతం ఉన్న గ్యాస్ నెట్‌వర్క్‌లోనే వినియోగించవచ్చని దీంతో దిగుమతి చేసుకునే శిలాజ ఇంధనాలపై ఆధారపడటం తగ్గుతుందని కేంద్ర మంత్రి వెల్లడించారు. ప్రతి సిజిబి ప్లాంట్ ద్వారా ముడి పదార్థాల సేకరణ, రవాణా, ప్లాంట్ నిర్వహణ, సేంద్రియ ఎరువుల తయారీ, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, హరిత గృహ వాయువుల ఉద్గారాల తగ్గింపు వంటి అంశాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని కేంద్ర మంత్రి వివరించారు.

# 65 దేశాల్లో ప్రధాని మోడీ పర్యటనలు, 316 ఒప్పందాలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** ప్రధాని నరేంద్రమోడీ 2021 నుంచి ఇప్పటివరకు 44 విదేశీ పర్యటనలపరంగా 65 దేశాలను సందర్శించినట్లు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ రాజ్యసభలో గురువారం వెల్లడించింది. ఈ పర్యటనల సందర్భంగా మొత్తం 316 ద్వైపాక్షిక, బహుళపాక్షిక ఒప్పందాలు జరిగాయని తెలిపింది. ప్రధాని విదేశీ పర్యటనలు భారత్‌కు ఇతర దేశాలతో ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ స్థాయిలో సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ పర్యటనల ద్వారా సాంకేతికత, ఆవిష్కరణలు, వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇంధన సహకారం, సరఫరా గొలుసుల బలోపేతం వంటి పలు రంగాల్లో భాగస్వామ్యాలు విస్తరిస్తున్నాయని వెల్లడించింది. విదేశాంగ శాఖ పార్లమెంట్‌కు సమర్పించిన వివరాల ప్రకారం, 2021లో ప్రధాని విదేశీ పర్యటనలపై రూ.36.18 కోట్లు ఖర్చు కాగా, 2022లో అది రూ.55.81 కోట్లకు పెరిగింది. 2023లో ఖర్చు గణనీయంగా పెరిగి రూ.102.12 కోట్లకు చేరగా, 2024లో స్వల్పంగా తగ్గి రూ.100.58 కోట్లుగా నమోదైంది. ఆ ఏడాది రష్యా, ఉక్రెయిన్, అమెరికా, బ్రెజిల్ తదితర 16 దేశాలను ప్రధాని సందర్శించారు. 2022 మే నుంచి డిసెంబర్ 2024 మధ్య కాలంలో ప్రధాని మోడీ చేసిన 38 విదేశీ పర్యటనలకు దాదాపు రూ.258 కోట్లు వ్యయ మైనట్లు ప్రభుత్వం తెలిపింది. వీటిలో జూన్2023లో అమెరికా పర్యటన అత్యధికంగా రూ.22.89 కోట్లు ఖర్చు కాగా, 2024 సెప్టెంబర్‌లో అమెరికా పర్యటనకు రూ.15.34 కోట్లు వ్యయమైంది. 2025లో అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి బాధ్య తలు చేపట్టిన అనంతరం జరిగిన ప్రధాని అమెరికా పర్యటనకు రూ.16.54 కోట్లు ఖర్చైనట్లు వెల్లడించింది. అదే ఏడాదిలో విదేశీ పర్యటనలపై మొత్తం రూ.67 కోట్లకు పైగా వ్యయమైనప్పటికీ, కొన్ని పర్యటనలకు సంబంధించిన బిల్లుల చెల్లింపులు ఇంకా పూర్తి కాలేదని, ఈ గణాంకాలు తాత్కాలికమైనవని తెలిపింది. 2026లో ఇప్పటివరకు ప్రధాని మోడీ 13 దేశాలను సందర్శించగా, నార్వే పర్యటన అత్యధిక వ్యయంతో నిలిచింది. ఈ పర్యటనకు రూ.12.46 కోట్లకు పైగా ఖర్చైనట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. 2021 ఏప్రిల్ నుంచి 2025 డిసెంబర్ వరకు భారత్‌కు మొత్తం 381.8 బిలియన్ అమెరికన్ డాలర్ల ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు వచ్చినట్లు విదేశాంగ శాఖ రాజ్యసభకు తెలిపింది.

# క్యా బోల్తీ పబ్లిక్ పేరిట జనంలోకి సిజెపి: దీప్కే

**శంభాజీనగర్, ఆగస్టు 6:** కాక్‌రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే కీలక ప్రకటన చేశారు. క్యా బోల్తీ పబ్లిక్ పేరుతో దేశవ్యాప్తంగా ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు గురువారం ప్రకటించారు. ఈ ప్రచారం ద్వారా ప్రజల్ని నేరుగా కలిసి వారి సమస్యలు, దేశ పరిస్థితులపై వారి అభిప్రాయాలను తెలుసుకుంటామని చెప్పారు. మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీనగర్‌లో జరిగిన పార్టీ కోర్ కమిటీ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో నిరుద్యోగం అతిపెద్ద సమస్యగా మారిందని, దానిని దేశవ్యాప్తంగా ప్రధాన చర్చనీయాంశంగా తీసుకెళ్తామని ఆయన అన్నారు. విద్యా సంస్కరణలపై కూడా ప్రత్యేక దృష్టిసారిస్తామని చెప్పారు. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్యా ఖరీదైందిగా మారిందని, విద్యను లాభార్జన మార్గంగా మార్చారని దానిని తాము మార్చాలని అనుకుంటున్నట్లు చెప్పారు. విద్యాశాఖ మంత్రిగా ధర్మేంద్రప్రధాన్ రాజీనామా గురించి మాట్లాడుతూ ఆయన రాజీనామా చేయడం ఉద్యమానికి లభించిన అతి పెద్ద విజయమని, గత 10-12 యేళ్లుగా మోడీ ప్రభుత్వం ప్రజల్ని తొక్కిపెట్టి ఉంచిందని, తమ ఉద్యమంతో ప్రజల్లో భయం పోయిందని, ప్రజలు మరింతగా వీధుల్లోకివచ్చి తమ హక్కులకోసం పోరాడతారని వ్యాఖ్యానించారు. అంబేద్కర్, గాంధీ, నెహ్రూ కలలుగన్న అభివృద్ధి చెందిన భారత నిర్మాణమే తమ లక్ష్యమని దీప్కే అన్నారు.



# తెహల్కా మాజీ ఎడిటర్ తేజ్‌పాల్‌కు పదేళ్లు జైలు
## బాంబే హైకోర్టు తీర్పు



**ముంబై, ఆగస్టు 6:** తన జూనియర్ సహోద్యోగితో 2013లో జరిగిన లైంగిక దాడి కేసులో మాజీ తెహెల్కా ఎడిటర్ తరుణ్ తేజ్‌పాల్‌కు బాంబే హైకోర్టు గురువారం 10యేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. భారత శిక్షా స్మృతి (ఐపిసి) కింద అత్యాచారం, ఇతర నేరాలకు పాల్పడినట్లు నిర్ధారించి, ఆయనకు నిర్దోషిగా విడుదల చేయడాన్ని రద్దు చేసి, శిక్షను ఖరారు చేసింది. జస్టిస్‌లు నీలా గోఖలే, అమిత్ జమ్సందేకర్‌లతో కూడిన ధర్మాసనం ఈ శిక్షను ప్రకటించి, జైలు అధికారుల ఎదుట లొంగిపోవడానికి తేజ్‌పాల్‌కు రెండు వారాల సమయం ఇచ్చింది.

అంతకుముందు, తేజ్‌పాల్‌ను అన్ని ఆరోపణల నుంచి నిర్దోషిగా విడుదల చేసిన మపుసాలోని సెషన్స్ కోర్టు మే 2021 తీర్పుపై గోవా ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌ను జస్టిస్ గోఖలే నేతృత్వంలోని ధర్మాసనం అనుమతించింది. అప్పీల్ విచారణ సందర్భంగా, నిందితుడికి వ్యతిరేకంగా ఉన్న సాక్ష్యాలను అంచనా వేయకుండా, సెషన్స్ కోర్టు బాధితురాలి సంఘటనానంతర ప్రవర్తన, నేపథ్యంపై దృష్టి సారించిందని ప్రాసిక్యూషన్ వాదించింది. ఫిర్యాదుదారు ఆ పత్రిక అప్పటి మేనేజింగ్ ఎడిటర్‌తో ఆరోపణలు చేసిన తర్వాత తేజ్‌పాల్ పంపినట్లు ఆరోపించబడిన క్షమాపణ ఇమెయిల్‌తో సహా, కీలకమైన సాక్ష్యాలను విచారణ కోర్టు విస్మరించిందని కూడా అది సమర్పించింది. ఇరుపక్షాల వాదనల అనంతరం తీర్పును ప్రకటిస్తూ, బాంబే హైకోర్టు తేజ్‌పాల్‌ను ఐపిసిలోని సెక్షన్లు 376(2)(ఎఫ్), 376(2)(కె) (అత్యాచారం), 354ఎ (లైంగిక వేధింపులు), 354బి (మహిళను వివస్త్రను చేసే ఉద్దేశ్యంతో ఆమెపై దాడి చేయడం లేదా నేరపూరిత బలప్రయోగం చేయడం) కింద దోషిగా నిర్ధారించింది. ఆ తర్వాత, శిక్షను ఖరారు చేసే విషయాన్ని తర్వాతకు వాయిదా వేసింది.

శిక్షకు సంబంధించిన విచారణ సందర్భంగా, తేజ్‌పాల్ తరఫు న్యాయవాది, సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు వీలుగా ఎనిమిది వారాల పాటు దోషిగా నిర్ధారించడాన్ని నిలిపివేయాలని కోరారు. ఈ తీర్పు నిర్దోషిగా విడుదల చేయడాన్ని రద్దు చేసిందని, అతనిపై మరో క్రిమినల్ కేసు ఏదీ లేదని ఆయన వాదించారు. జస్టిస్ గోఖలే నేతృత్వంలోని ధర్మాసనాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, తేజ్‌పాల్ కూడా తాను బాధితుడినని నమ్ముతున్నానని, శిక్షను నిర్ణయించేటప్పుడు హైకోర్టు కరుణతో వ్యవహరించాలని అభ్యర్థిస్తూ, కనికరం చూపాలని కోరారు. అనంతరం ధర్మాసనం తుదితీర్పు వెల్లడించింది.

# సంక్షిప్త వార్తలు

## జెన్ జెడ్ నిరసనలు దేశద్రోహం కాదు: మోహన్ భగవత్



**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ జెన్ జెడ్ యువత ఆందోళనలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద యువత ఆధ్వర్యంలోని సదస్సుల్లో ఒకటైన ది రోల్ ఆఫ్ యూత్ ఇన్ యూనైటింగ్ ది వరల్డ్, ది ఇండియన్ వేసదస్సులో పాల్గొన్న ఆయన, జెన్ జెడ్ యువ తను దేశద్రోహులుగా ముద్ర వేయడం సరికాదన్నారు.'జెన్ జెడ్ యువత ఆందోళన చేస్తున్నారంటే వారు దేశవ్యతిరేకులు కారు. వారు మనవాళ్లే మన తదుపరి తరం. వారి సమస్యలను వినాలి, పరిష్కరించాలి' అని భగవత్ పేర్కొన్నారు.

## పాక్ సర్కారుకు సెప్టెంబరు 27 తుదిగడువు

**ఇస్లామాబాద్, ఆగస్టు 6:** పాకిస్థాన్ మాజీ ప్రధాని, పాకిస్థాన్ తెహ్రీకే ఇన్సాఫ్ (పిటిఐ) అధ్యక్షుడు ఇమ్రాన్‌ఖాన్ అరెస్టు అయి మూడేళ్లవుతోంది. ఈ క్రమంలోనే ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ.. పాక్ వ్యాప్తగా మళ్లీ నిరసనలు చోటుచేసుకున్నాయి. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణల్లో 100 మందికిపైగా అరెస్టయ్యారు. ఈ నిరసనలు ప్రధానంగా పిటిఐ అధికారంలో ఉన్న ఖైబర్ ఫఖ్తుంఖ్వాలో ప్రారంభమయ్యాయి.ఆయనకు న్యాయం దక్కకపోతే పాక్ ప్రజలు సెప్టెంబరు 27న ఇస్లామాబాద్‌కు మార్చ్‌గా వస్తారని హెచ్చరించారు.

## అతీక్ అహ్మద్ కుమారుడు ప్రమాదంలో మృతి

**ఝాన్సీ, యుపి, ఆగస్టు 6:** దివంగత గ్యాంగ్‌స్టర్, రాజకీయవేత్త అతీక్ అహ్మద్ చిన్న కుమారుడు ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతీక్ అహ్మద్ ఐదుగురు కుమారులలో చిన్నవాడైన అబాన్ అహ్మద్, ఝాన్సీకి వెళ్తుండగా అతని కారు హైవేపై డివైడర్‌ను ఢీకొనడంతో మరణించాడు. అబన్ తన స్నేహితులతో కలిసి తెల్లటి క్రెటా కారులో ప్రయాణిస్తుండగా ఆ కారు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో కారులోని సోను అనే మరో వ్యక్తి కూడా మరణించగా, మరో ముగ్గురు గాయపడ్డారు.

## అప్రూవర్‌గా మారుతానంటూ దర్శన్ కేసు నిందితుడి పిటిషన్

**బెంగళూరు, ఆగస్టు 6:** కన్నడ సూపర్ స్టార్ దర్శన్, ఇతరులు ప్రమేయం ఉన్న రేణుకాస్వామి (అభిమాని) హత్య కేసులో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో 14వ నిందితుడిగా ఉన్న ప్రదోష్, నేరానికి సంబంధించిన వాస్తవాలను వెల్లడించేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొంటూ, 'అప్రూవర్'గా మారడానికి అనుమతి కోరుతూ నగర కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. ప్రదోష్ గురువారం తన న్యాయవాది ద్వారా 59వ సిసిహెచ్ కోర్టులో దరఖాస్తు సమర్పించాడు. ఈ కేసులోని అన్ని వాస్తవాలను వెల్లడించడానికి తాను సిద్ధంగా ఉన్నానని, అప్రూవర్‌గా మారి కోర్టు నుండి క్షమాభిక్ష పొందాలని కోరుతున్నట్లు అందులో పేర్కొన్నాడు.

## యుపిలో ఏకైక బిఎస్‌పి ఎమ్మెల్యే కన్నుమూత


**లక్నో, ఆగస్టు 6:** ఉత్తరప్రదేశ్‌లోని బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే ఉమాశంకర్ సింగ్ మృతిచెందారు. రస్రా నియోజకవర్గం నుంచి ఆయన ఎమ్మెల్యేగా ఉన్నారు. యూపీ అసెంబ్లీ సామర్థం 403 కాగా, దాంట్లో ఉమాశంకర్ ఒక్కరే బీఎస్పీ పార్టీకి చెందినవారు. బ్రెయిన్ ట్యూమర్‌కు ఆయన చికిత్స తీసుకుంటున్నట్లు తెలిసింది. ఢిల్లీలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో బుధవారం రాత్రి 8.30 నిమిషాలకు ఆయన ప్రాణాలు విడిచినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఉమాశంకర్ మృతి పట్ల సిఎం యోగి ఆదిత్యనాథ్ సంతాపం వ్యక్తం చేశారు. బీఎస్పీ ప్రెసిడెంట్ మాయావతి కూడా ఎమ్మెల్యే మృతిపట్ల విచారం వ్యక్తం చేశారు.

## రష్యాపై భారీ సంఖ్యలో డ్రోన్లతో ఉక్రెయిన్ దాడి

**మాస్కో, ఆగస్టు 6:** ఉక్రెయిన్ భారీ సంఖ్యలో డ్రోన్లతో రష్యాపై దాడి చేసింది. యరోస్లావిల్ సిటీపై జరిగిన దాడిలో ఆయిల్ రిఫైనరీ దెబ్బతిన్నది. ఆ నగరం నుంచి దట్టమైన నల్లటి పొగలు వ్యాపిస్తున్నాయి. తమ నగరంపై అతి పెద్ద అటాక్ జరిగినట్లు గవర్నర్ మైఖ్రస్ల్ ఎవ్రేవ్ తెలిపారు. సుమారు 92 డ్రోన్లను ధ్వంసం చేసినట్లు ఆయన చెప్పారు. రష్యాలో ఉన్న అతిపెద్ద 5 ఆయిల్ రిఫైనరీల్లో ఇదొకటి. మరో వైపు రష్యా చేసిన దాడిలో బాల్క్లియా సిటీలో ముగ్గురు మృతిచెందినట్లు ఉక్రెయిన్ తెలిపింది. 12 మంది గాయపడ్డారు.

# కిట్స్ అధ్యాపకునికి సెంట్రల్ యూనివర్సిటీ డాక్టరేట్

(ప్రతిపాడు (వట్టిచెరుకూరు), ఆగస్టు 6, ప్రభాతవార్త) : మండలంలోని వింజనంపాడు గ్రామం వద్దనున్నకిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సిఎస్ఈ) విభాగానికి చెందిన బి. సత్యనారాయణరెడ్డి ఎనాలిసిస్ ఆఫ్ మెడికల్ ఇమేజెస్ అఫ్ బ్రీస్ట్ ఫర్ ది ప్రెసెన్స్ ఆఫ్ ట్యూమర్స్ యూసింగ్ డీప్ లెర్నింగ్ టెక్నిక్స్ పై పరిశోధనను డా.ఆర్. లాల్‌ఛన్నిమా మరియు డా. కె.ఎస్. రాబర్ట్ సింగ్ పర్యవేక్షణలో పూర్తిచేసి సెంట్రల్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టాను పొందినట్లు కళాశాల ఛైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన సత్య నారాయణరెడ్డి మాట్లా డుతూ..ఈ పరిశోధనలో డీప్ లెర్నింగ్ ఆధారిత కృత్రిమ మేధస్సు పద్ధతులను ఉపయోగించి రొమ్ము వైద్య చిత్రాల్లో కణితులను గుర్తించడంతో పాటు, క్యాన్సర్ దశను సంబంధించిన సమాచారాన్ని అంచనా వేయడం మరియు రోగి జీవన ప్రమాద సూచికను ముందస్తుగా అంచనా వేసే నమూనాలను అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. ఈ ఫలితాలు వైద్యులు వ్యాధి తీవ్రతను మరింత ఖచ్చితంగా అంచనా వేసి, రోగులకు తగిన చికిత్స విధానాలు మరియు మందులను సూచించడంలో తోడ్పడగలవని పేర్కొన్నారు.కళాశాల ఛైర్మన్ డా.కోయి సుబ్బారావు మాట్లాడుతూ.. తమ కళాశాలకు చెందిన సత్యనారాయణరెడ్డి క్లిష్టమైన సాంకేతిక అంశాలపై నిర్వహించిన పరిశోధన గుర్తింపు లభించడం ఎంతో హర్షణీయమని కొనియాడారు .ఈ ఘనత సాధించిన డా.బి. సత్యనారాయణరెడ్డిని అభినందిస్తూ మున్ముందు ఎన్నో పరిశోధనల దిశగా కృషి చేయాలని ఆకాంక్షించారు.కళాశాల కార్యదర్శి కోయ శేఖర్ మాట్లాడుతూ తమ కళాశాలలో అధ్యాపకులను వివిధ పరిశోధనల దిశగా ప్రోత్సహిస్తున్నా మన్నారు. డా.బి.సత్యనారాయణరెడ్డిని కళాశాల ప్రిన్సిపల్ డా.పి.బాబు, అకడమిక్ డైరెక్టర్ డా.కె. హరిబాబు, సిఎస్ఈ హెచ్ఓడీ ప్రొఫెసర్ రమేష్, సిఎస్ఈ అధ్యాపక బృందం అభినందిస్తూ మంచి భవిష్యత్తును కాంక్షించారు.



# పొన్నపల్లిలో ఇంటింటికి తెదేపా

చెరుకుపల్లి ,జులై 6, ప్రభాతవార్త : గత రెండు సంవత్సరాలుగా కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు అండగా ఉండాలని మండల తెలుగు యువత అధ్యక్షులు అలుమోలు దుర్గారెడ్డి



అన్నారు. గురువారం మండలంలోని పొన్నపల్లి గ్రామంలో ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామ పార్టీ అధ్యక్షుడు పిట్టు ఏడుకొండలు రెడ్డి అధ్యక్షత వహించారు. గత రెండు సంవత్సరాల్లో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టింది అన్నారు. రాజధాని నిర్మాణం కూడా వేగవంతంగా జరుగుతుందని రాబోవు తరానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది అన్నారు. కార్యక్రమంలో పార్లమెంటరీ ఆర్గనైజర్ సెక్రెటరీ మల్లాది రామకృష్ణ, దొంతిపోయిన సీతా రెడ్డి, పిట్టు లక్ష్మణ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రుణ బాధలకు ఆత్మహత్యలు సరికాదు

గుంటూరు విద్య ఆగస్టు 6 ప్రభాతవార్త : తీసుకున్న అప్పులు సకాలంలో రుణదాతలకు చెల్లించకపోవడం వారు చేసే మానసిక ఒత్తిడి దౌర్జన్యాలను తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకోవడం రుణ గ్రహీతలకు సరికాదని కుటుంబ యజమాని అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకుంటే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడే పరిస్థితి ఉందని దీనిని మానసిక ధైర్యంతో జయించి ముందుకు వెళ్లాలే తప్ప ఆత్మహత్యలు సరికాదని స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు. వడ్డీ రాయుళ్ల వేధింపులు తట్టుకోలేక ఇటీవల పలు ప్రాంతాలలో కొంతమంది ఆత్మహత్యలను మార్గంగా ఎంచుకోవడంపై ఆయన తీవ్ర కలత చెంది మీడియాతో మాట్లాడుతూ పలు అంశాలను వివరించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో అప్పుల ఒత్తిడితో కొన్ని దురనుభవాలు, ఆత్మహత్యల ఘటనలు నమోదు కావడం , ఇవి కుటుంబాలకు తీవ్ర ఆర్థిక, సామాజిక నష్టాలను కలిగిస్తూ, వ్యక్తుల మానసిక సంక్షోభాన్ని పెంచుతున్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఎవరికైనా డబ్బుదారుల, కలెక్షన్ ఏజెంట్ల ద్వారా అక్రమ బెదిరింపు, వేధింపులు లేదా ఇతర కీలక మానసిక ఒత్తిడులు ఎదురైతే వెంటనే స్థానిక పోలీస్ స్టేషనను సంప్రదించండి అత్యవసర కాల్స్ కోసం 112 నంబరును వాడండి.బెదిరింపు కాల్స్, ఎస్ఎంఎస్ లేదా ఇతర ఆధారాలను (స్క్రీన్షాట్లు, రికార్డింగ్లు, ఫోటోలు) భద్రపరచి ఇవి అధికారులకు ఇచ్చేలా సిద్ధంగా ఉంచండి. ఆపదలో ఉన్నప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసి తగిన సహాయం రక్షణ పొందాలే తప్ప మానసిక ఒత్తిడికి గురై సంబంధిత అప్పుల బాధితులు ఆత్మహత్యలు చేసుకోరాదని ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు. చేయబడతాయనీ ఏసుబాబు మాదిగ సూచించారు.

## నేడు శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్ నందు

# బిఎండి ఉచిత మెడికల్ క్యాంపు

గుంటూరు కార్పొరేషన్, ఆగస్టు 6, ( ప్రభాతవార్త ) : ఆయుర్వేద వైద్యంలో ప్రత్యేకతను సాధించి దీర్ఘకాలిక వ్యాధుల భారీన పడిన అనేక మందికి వైద్యంతో ఆరోగ్యం అందించిన శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్ లో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని ఆయుర్వేద, కేరళ పంచకర్మ వైద్య నిపుణులు డాక్టర్ కొండా వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం గుంటూరు సమీపంలోని గోరంట్ల ఇన్నర్ రింగ్ రోడ్ లోని శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్ లో ఉచిత ఎముకల పట్టుత్వ పరీక్ష ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన, కొట్టక్కల్ ఆర్య వైద్యశాల ( కేరళ ) వారి అనుబంధ సంస్థగా శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేదిక్ హాస్పటల్ లో అనేక దీర్ఘకాలిక వ్యాధుల భారీన పడిన అనేక మందికి పంచకర్మ వైద్యంతో గత 21 సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తూ నయం చేయడం జరిగిందని డాక్టర్ వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఇందులో భాగంగా ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా ఆయుర్వేద వైద్యం పై నమ్మకం కలిగేలా సేవలు అందించేందుకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మెడికల్ క్యాంపు ముంబాయికి చెందిన గోపిక హెల్త్ కేర్ సారథ్యంలో ఏర్పాటు చేస్తున్నామని , 2000 రూపాయలు విలువైన ఎముకలు పట్టుత్వశక్తి , కాల్షియం ప్రమాణాన్ని తెలియ పరీక్షలు చేస్తామని పేర్కొన్నారు. గుంటూరు ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలని డాక్టర్ కొండా వెంకటేశ్వర్లు కోరారు.



**ఈ నెల 9న శ్రీ మహా ధన్వంతరి హోమం....**

ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘకాలిక వ్యాధుల నివారణ, మానసిక ప్రశాంతత కు, అదేవిధంగా సర్వమంగళం కోసం ఈనెల తొమ్మిదో తేదీన శ్రీ మహా ధన్వంతరి హోమం గుంటూరు నగరంలోని గోరంట్ల సమీపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్ లో నిర్వహిస్తున్నట్టు ఆయుర్వేద, కేరళ పంచకర్మ వైద్య నిపుణులు డాక్టర్ కొండా వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు హోమం నిర్వహించడం జరుగుతుందని, 11 గంటలకు పూర్ణ ఆహుతి ఉంటుందన్నారు. ఈ పవిత్ర హోమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొని దైవ ఆశీస్సులు పొందవలసిందిగా ప్రతి

# ఓట్ల మ్యాపింగ్‌లో పేర్లులో తేడా ఉంటే నోటీసులు జారీ చేస్తాం : తహాశీల్దార్ సిద్ధార్థ

కొల్లివర,అగష్టు 6 ప్రభాతవార్త: 2002 ఓట్లకు 2026 ఓట్ల మ్యాపింగ్‌లో..పేర్లులో తేడా ఉంటే నోటీసులు జారీ చేయాలని తహశీల్దార్ గుమ్మడి సిద్ధార్థ పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్ఓలతో ఆయన సమీక్షా సమావేశం



నిర్వహించారు.ఎస్‌వో మనోహర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిద్ధార్థ మాట్లాడుతూ మండలంలో మ్యాపింగ్‌గాని ఓట్లు 73,పేర్లు తేడా ఉన్న ఓట్లు 267 ఉన్నాయని వాటి అన్నింటికీ నోటీసులు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు.సమావేశంలో ఎంపీడీవో విజయలక్ష్మి,డిప్యూటి ఎంపీడీవో భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

## ఎంపీడీవో విజయలక్ష్మీ

కొల్లివర,అగష్టు 6 ప్రభాతవార్త: గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని..కాల్వల్లో ఉన్న మురుగునీటిని తొలగించి బ్లీచింగ్ చల్లించాలని



ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు.గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది..పంచాయతీ కార్యదర్శులతో ఆమె సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లో దోమల మందును పిచికారీ చేయాంచాలని చెబుతూ బహిరంగ మల విసర్జనను నిర్మూలించటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెప్పారు.గ్రామాల్లో చెత్తా చెదారం పేరుకుపోకుండా చూచుకోవాలని అన్నారు.సమావేశంలో డిప్యూటి ఎంపీడీవో భార్గవ్,పరిపానాధికారి కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటోడ్రైవర్ పై దాడి కేసులో నిందితుల అరెస్ట్

తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్6,(ప్రభాతవార్త): హార్న్ మోగించాడన్న కోపంతో ఆటో డ్రైవర్ పై దాడి చేసిన నిందితులను తెనాలి టూ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం, ఐతానగర్ కు చెందిన పల్లపు సుబ్బారావు, అతని స్నేహితుడు వల్లబాపురపు మానిక్యారావు కలసి ఆటోలో ఒక ప్యాసింజర్ ను ఎక్కించుకుని ఇస్లాంపేటలోని తూర్పు కాలువ కట్ట వైపు వెళుతూ ఉండగా అక్కడ కొంతమంది కుర్రవాళ్ళు ఉండగా సుబ్బారావు హారన్ కొట్టగా, హారన్ కొట్టాడనే కోపంతో కుర్రవాళ్ళు అడ్డు పడగా, భయంతో వారు ఆటోలో బత్తుల వారి స్ట్రీట్ లోని వారి ఇంటికి వస్తూ ఉండగా, కుర్రవాళ్ళు బైకులపై వెంబడిస్తూ వారు ఇంటి దగ్గరికి రాగా సుబ్బారావు మాణిక్యరావు



లపై చేతులతో, కాళ్లతో, రాళ్లతో దాడి చేసి వారి యొక్క ఆటోను కూడా ధ్వంసం చేసి అక్కడ నుండి పారిపోగా, సుబ్బారావును అతని స్నేహితుడను వారి బంధువులు గవర్నమెంట్ హాస్పిటల్ నందు చికిత్స నిమిత్తం చేర్చగా, సుబ్బారావు పోలీసు వారికి ఇచ్చిన స్టేట్మెంట్ మేరకు, తెనాలి టూ టౌన్ పోలీసు స్టేషన్ నందు వారిపై అటెంప్ట్ టు మర్డర్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరచడం జరిగినదని సీఐ రవీంద్ర బాబు తెలిపారు.

ముద్దాయిలు ఇస్లాం పేటకు చెందిన షేక్ సుల్తాన్, షేక్ మక్బూల్ బాషా,షేక్ కరిముల్ల షాఖాద్రి,షేక్ నాగుర గిడ్డే, షేక్ ఆయజ్ అహ్మద్,షేక్ రఫీ,షేక్ ఇర్ఫాన్. అరెస్టు చేయడం జరిగినదని,వారిని డీఎస్పీ బి.జనార్ధన రావు పర్యవేక్షణలో,టూ టౌన్ సీఐ డీ.రవీంద్ర బాబు ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా,న్యాయమూర్తి రిమాండ్ విధించగా, రేపల్లె సబ్ జైలుకి తరలించటం జరిగిందని తెలిపారు.

# ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల కార్యాలయం ప్రారంభం

తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్ 6(ప్రభాతవార్త): తెనాలి ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ సమీపంలో గురువారం రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల అసోసియేషన్ భవనాన్ని సంఘం సీనియర్ నాయకులు ఎస్.సుబ్రహ్మణ్యం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కే.ఆదినారాయణ అధ్యక్ష తన జరిగిన సభలో, అల్ పెన్షనర్లు అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ అనుగుణంగా వచ్చిన కార్మికచట్టంలు అమలుకు నోచుకోలేదన్నారు.రిటైర్ అయిన కార్మికులకు కొంత మందికి పెన్షన్ నెలకు రూ. వెయ్యి వస్తున్నదని, వారు యెలా బ్రతకాలి అని ప్రశ్నించారు. కనీస పెన్షన్ నెలకు రూ 9000,విడీఏ,ఉచిత వైద్య సౌకర్యం ప్రతి ఒక్కరికీ అమలుకు పోరాటం చేయాలని సూచించారు అందుకు ఈ కార్యాలయం దోహదపడాలని పిలుపు నిచ్చారు.ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్



గుంటూరు జిల్లా ప్రధానకార్యదర్శి కొల్లిపర బాబు ప్రసాద్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మనం రెండవ తరం అని సభికుల కు గుర్తుచేశారు.దేశ సంపద లో ప్రతి ఒక్కరికీ న్యాయ బద్ధమైన వాటా అన్న ప్రజాస్వామిక మౌలిక లక్షణం మనం సాధించు కో లేక పోయామన్నారు.అన్ని విషయాలులో అందరూ సమాన అవకాశాలు కలవాడేనని సూత్ర ప్రాయంగమన రాజ్యాంగం అంగీకరించిన దన్నారు. అత్యంత ప్రాముఖ్యం గల ప్రజా రవాణాశాఖలో ఆర్టీసీ లో పని చేసిన మనం రాష్ట్ర జీడీపీ పెంచుటలో కీలకమైన పాత్ర పోషించారు అని చెప్పారు.రాజ్యాంగములో ఆర్టికల్స్ 14,19, 39,39ఏ , 41 42,43 43ఏ మరియు 47,కార్మికులు కోసం పొందు పరిచారు అని చెప్పారు.వాటికి అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కె.గంగాధర్ మాట్లాడుతూ,తమ సంస్థ 2001 లో స్థాపించామని,రిటైర్డ్ కార్మికుల ఫ్రినజ్ బెనిఫిట్స్ కోసం తమ అసోసియేషన్ కృషి చేస్తున్నది అని చెప్పారు.తమ సంస్థ వేలాది రూపాయలు బకాయిలు విడుదల చేయించేందుకు కృషి చేసినది అని చెప్పారు. హైయరు పెన్షన్ కోసం తమ సంస్థ కృషి చేస్తోంది అని చెప్పారు. రిటైర్ అయిన కార్మికులు ఒకే సంస్థ లో వుంటే హక్కులు సాధించు కోవచ్చు అని చెప్పారు.ఆర్టీసీ తెనాలి రిటైర్డ్ అసోసియేషన్ సీనియర్ నాయకులు కే.శివ శంకర్ మాట్లాడుతూ, కార్యాలయ నిర్మాణ పనులు మరి యు దాతలు ఇచ్చిన విరాళాలు వివరించారు. వారికి ధన్యవాదాలు తెలిపారు.

# శాంతియుత నిరసన చేస్తున్న మల్లాది విష్ణు అరెస్ట్ అన్యాయం

తెనాలి ఆగస్ట్6(ప్రభాతవార్త): వైస్సార్సీపీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి, వై.ఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలమేరకు మెగా డీఎస్సీ అక్రమాలకు నిరసనగా అన్ని నియోజకవర్గాల్లో జెన్‌జెడ్ వార్ అనే నినాదంతో శాంతియుతంగా చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా విజయవాడ సెంట్రల్ సమన్వయకర్త,మాజీ శాసనసభ్యులు మల్లాది విష్ణు చేపట్టిన రిలే నిరాహారదీక్ష శిబిరంపై బొండా ఉమా చే దాడి చేయించి దౌర్జన్యంగా మహిళలను కొట్టించి ..మల్లాది విష్ణు ని అన్యాయంగా పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.. .అని రాష్ట్ర , వైస్సార్ కాంగ్రెస్ పార్టీ బ్రాహ్మణ అధ్యయన కమిటీ సభ్యులు పోతావఝల పురుషోత్తమ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు . గాంధీయ మార్గం లో దీక్ష చేస్తున్న యువతను, మహిళల ను దూర్భాషలాడుతూ, బ్రాహ్మణ సంఘ నేత పై కోడిగుడ్ల తో దాడి చెయ్యటాన్ని తీవ్రంగా గా ఖండిస్తున్నట్టు తెలిపారు. విజయవాడ సెంట్రల్ నియోజక వర్గంలో



బ్రాహ్మణ ఓట్ల తో గెలిచిన బొండా ఉమా, బ్రాహ్మణ సామాజిక వర్గ నేత, మాజీ శాసన సభ్యులు అయిన మల్లాది విష్ణు పై కోడిగుడ్లతో దాడి చెయ్యటం రాష్ట్ర బ్రాహ్మణ్యాన్ని అవమానించినటమేనని, బొండా ఉమా రాష్ట్ర బ్రాహ్మణ్యానికి బేషరతు గా క్షమాపణ చెప్పాలని కోరారు. ఆంధ్రా రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అలాగే మల్లాది విష్ణు కి వైఎస్ఆర్సీపీ ప్రతీ కార్యకర్త, అండగా ఉంటుందని తెలియజేశారు.

# రైలు ప్రమాద మృతునికి అంత్యక్రియలు

తెనాలి ఆగస్ట్6(ప్రభాతవార్త): రైలుప్రమాదంలో మరణించిన మృతునికి పట్టణానికి చెందిన శ్రీ శివ లింగేశ్వర స్వామి భక్త బృంద సేవా సమితి అధ్యక్షులు కుర్రా శ్రీను అంత్యక్రియలు నిర్వహించారు. రైల్వే పోలీసుల కథనం ప్రకారం జూలై నెల 31 వ తారీకు రైలు నుండి జారిపడిన సుమారు 45సరౌ గల ఒక మగ వ్యక్తి మరణించగా మృతుడిని జి. ఆర్.పి పోలీసులు పరిశీలించి మృతుడి అనావాళ్ళని మృతదేహన్ని తెనాలి జిల్లా వైద్యశాల మార్చురీ నందు భద్రపరిచాగా గత 6 రోజులు విచారించగా మృతుడి వివరాలు ఏమి తెలియకపోవటంతో అప్పటికే క్షీణిస్తున్న మృతదేహన్ని అంత్య క్రియలు నిమిత్తం గురువారం శ్రీ శివలింగేశ్వరస్వామి భక్త బృంద సేవా సమితి అధ్యక్షుడు కుర్రా శ్రీను కు ఫోన్



ద్వారా జి.ఆర్.పి పోలిసు వారు తెలపగా వెంటనే స్పందించి సేవా సమితి సభ్యులును కలుపుకోని తమ వాహనంలో మృతదేహని బుర్రిపాలెం రోడ్డు లోని మహా ప్రస్తనంలో తరలించి సాంప్రదాయ పద్ధతిలో కననం చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలోమల్లెల వాసు,పోతురాజు, సంజయ్,మరియు సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజాకవి గద్దర్‌కు ఘన నివాలి

తెనాలి ఆగస్ట్6(ప్రభాతవార్త): ప్రజాకవి గద్దర్ ఆశయాలు, చుండూరు అమరవీరుల త్యాగాలు సమాజంలో సమానత్వం కోసం సాగుతున్న పోరాటాలకు శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తాయని పలువురు వక్తలు పేర్కొన్నారు.

స్థానిక ఐతానగర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద గద్దర్ వర్ధంతి, చుండూరు అమరవీరుల సంస్మరణ సభను బీఎస్‌పి సెంటర్ యువకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి, చుండూరు అమరవీరులకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బీఎస్‌పి సెంటర్ నాయకులు బొనిగల ప్రదీన్ మాట్లాడుతూ, ప్రజాకవి గద్దర్



తన గేయాలతో కోట్లాది మంది యువతలో చైతన్యం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాడే స్ఫూర్తిని నింపారని కొనియాడారు. ఆయన పాటలు కేవలం కళారూపాలు కాదని, అణగారిన వర్గాల హక్కుల కోసం మారుమోగిన ఉద్యమ గర్జనలని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయవాది గుంటి సురేష్ మాట్లాడుతూ, చుండూరు మారణకాండ భారత ప్రజాస్వామ్య చరిత్రలో మానవత్వాన్ని కలచివేసిన విషాద ఘటనగా నిలిచిందన్నారు. కులవివక్ష, అణచివేత, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగించాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందన్నారు. అమాయక దళితులపై జరిగిన దారుణ హత్యలను ఎప్పటికీ మరువరాదని, అమరవీరుల త్యాగం సామాజిక న్యాయం సాధించే వరకు ప్రతి ఒక్కరినీ ఉద్యమ బాటలో నడిపిస్తుందని పేర్కొన్నారు. గద్దర్ ఆశయాలు, చుండూరు అమరవీరుల త్యాగస్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని, సమానత్వం, న్యాయం, ఆత్మగౌరవం కోసం యువత ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం చుండూరు అమరవీరులకు ఉద్యమ జోహార్లు తెలుపుతూ రెండు నిమిషాల మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కంచర్ల శేషు, జిలుగు పీటర్ పాల్, పిల్లి గంగాధర్, కామాల నరేష్, గుమ్మడి ఏసుబాబు, బొనిగల ప్రవీణ్, మల్లోల లాజర్, రుద్రపాటి వంశీ, నామా వెంకట రత్నం, జయపాల్, బి ఎస్ ఏ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఈనెల 10 వరకు ధార్మిక సమావేశాలు

నిజాంపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త: ఈనెల 10వ తేదీ వరకు ధార్మిక సమావేశాలు నిర్వహిస్తున్నామని సమరసత సేవా సమితి జిల్లా కన్వీనర్ పొన్నపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం మండలంలోని కూచినపూడి శ్రీ దక్షిణాముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో నిర్వహించిన ధార్మిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ 8న సత్సంగం, 9,23 తేదీలలో ఏకాదశి నగర సంకీర్తనలు, 23న సామూహిక హార తుల కార్యక్రమం నిర్వహిసా _మన్నా రు. సెప్టెంబర్ 6 వరకు హిందూ బంధువులందరికీ రక్షా బంధన్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మప్రచారక్ జంజనం హేమశంకరరావు, బందారు సుబ్బరాజు, యల్లావుల అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.



# ఎంఎస్ఎంఈల గుర్తింపు మరియు అభివృద్ధి ఇండియా ఎస్ఎంఈ ఫోరమ్

విజయవాడ, ఆగష్టు 6, ప్రభాతవార్త : భారతదేశపు ప్రధాన జాతీయ గుర్తింపు వేదిక ఇండియా ఎస్ఎంఈ ఫోరమ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని టాప్ 50 ఎస్ఎంఈలను ఎంపిక చేశారు. "ఇండియా ఎస్ఎంఈ 100 అవార్డ్స్ 2026" కార్యక్రమంలో అధిక సంభావ్యత కలిగిన ఎంఎస్ఎంఈ లను గుర్తించడం, జాతీయ గుర్తింపు ఇవ్వడం, బలమైన వ్యాపార నెట్‌వర్క్‌లు, వేగవంతమైన వృద్ధి అవకాశాలు కల్పించడం లక్ష్యమని సుష్మ మోర్థానియా డైరెక్టర్ ఐఎస్ఎంఈ తెలిపారు. ఏపి రెండవ రాష్ట్రంగా ఎంపిక కావడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో ఐఎస్ఎంఈ స్కిల్ అండ్ ట్రైనింగ్ డైరెక్టర్ భవ్య శర్మ, ఏపి ఐఎస్ఎంఈ డైరెక్టర్ షీల శ్రీనివాస్, కమర్షియల్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ పి.కోటేశ్వరరావు, యాక్సిస్ బ్యాంక్ సర్కిల్ హెడ్ కెవికె కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# మెట్టప్రాంత సమగ్రాభివృద్ధికి మంత్రులకు ఎమ్మెల్యే కొలికపూడి వినతిపత్రాలు అందజేత

ఎ కొండూరు, ఆగష్టు 6, ప్రభాతవార్త : ఎపి స్టేట్ సిఎం చంద్రబాబుతో పాటు వివిధ శాఖల మంత్రులతో ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తిరువూరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై వెలగపూడి లోని అమరావతి సచివాల యంలో కసులుకుని వినతి పత్రాలు సమర్పించారు. వెనుకబడ్డ తిరువూరు మెట్ట ప్రాంత నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సిఎం చంద్రబాబుతో వివిధ శాఖల మంత్రులను వరుసగా కలిసి అభివృద్ధి పనులకు అవసరమైన పనుల మంజూరు సదుపాయాలు నిధులు మంజూరుకు కృషి చేసి ఆదుకోవాలని ఎమ్మెల్యే శ్రీనివాసరావు కోరారు. శ్రీనివాసరావు కోరారు. గృహ నిర్మాణ శాఖ మంత్రి కె.పార్థసారధిని కలిసి పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసే దిశగా నియోజకవర్గానికి అధిక సంఖ్యలో గృహ నిర్మాణ కాలనీలు ఇళ్ల మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. అలాగే సాంఘీక సంక్షేమ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామిని కలిసి నియోజకవర్గంలోని 4 మండలాల్లో ఉన్న సాంఘీక సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించి, భవనాల రిపేర్లు చేయాలని తాగునీరు పారిశుధ్యం విద్యుత్ ఫర్నిచర్ వంటి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసి అవసరమైన చోట కొత్తగా సాంఘీక సంక్షేమ హాస్టళ్ల మంజూరు చేయాలని కోరారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వైద్య ఆరోగ్యమంత్రి సత్యకుమార్ యాదవ్, విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవిలను కలసి సమస్యల పరిష్కారం కొరకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి కూటమి శ్రేణులు నాయకులు, ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# రాజ్యాధికారం సాధన ద్వారానే దళితులకు విముక్తి

గుంటూరు విద్య ఆగస్టు 6 ప్రభాతవార్త : దళితుల ప్రతిఘటన పోరాటం తోనే ప్రాణాలు కాపాడుకోగలుగుతామని రాజ్యాధికారం సాధన ద్వారా నే దళితులకు విముక్తి ఉంటుందని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపు ఇచ్చారు. ఆగష్టు 6 చుండూరు దళిత మృత వీరుల సంస్మరణ దివస్ సందర్భంగా పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్నారు. తొలుత చుండూరు హత్యాకాండ లో ప్రాణాలు కోల్పోయిన మృతవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి కన్నీటి నివాళులు అర్పించారు. అనంతరం కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ 1991 ఆగష్టు 6 న చుండూరు లో ఆత్మగౌరవం తొ బ్రతుకుతున్న దళిత కులాలు పైన రెడ్డి భూస్వామ్య హంతక ముఠా దాడులు చేసి అత్యంత కిరా తకంగా నరికి చంపారని, దళిత మహిళలను రేప్ లు చేసారని, గ్రామం లో దళితులు పైన మరణాయుధాలు గొడ్డలు కత్తులు తల్వార్ లతో కిరతకంగా దాడులు చేసారని పేర్కొంటూ ఆనాటి దమనకాండ విషయాలను గుర్తుకు తెచ్చారు .ఈ ఘటన లో 11 మంది దళితులు చనిపోయారని వందలాది మంది తీవ్రంగా గాయాల పాలయ్యారని తెలిపారు. అప్పటిలో చుండూరు ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం అయ్యిందన్నారు. పార్లమెంట్ లో పోరాటం జరిగిందన్నారు. ఆనాటి భారత్ మాజీ ప్రధాని పి. వి. నరసింహారావు చుండూరు లో స్పెషల్ కోర్టు ఏర్పాటు చేసి విచారణ జరిగింది. హత్యకాండ లో పాల్గొన్న నిందితులకు శిక్షలు పడ్డాయాని, కానీ అనంతరం హైదరాబాద్ హై కోర్ట్ లో ఆర్ఎస్ఎస్ ఏజెంట్ గా ఉన్న జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి చుండూరు కేసును కొట్టివేసి దళిత బాధితులకు తీవ్రంగా ద్రోహం చేయడం జరిగిందనీ ఆరోపించారు. ఈ కేసులో రాజ్యం పోలీస్ కోర్టులు కుమ్మక్కు ఐయి బాధితులకు అన్యాయం చేసారని ఆరోపణలు చేసారు.నేటికీ చుండూరు హంతకులకు శిక్షలు పడలేదన్నారు.చుండూరు ఘటన మృత వీరుల పోరాటం స్ఫూర్తి తోనే దళితులు ప్రతిఘటన చేయాలనీ తద్వారా ఆత్మరక్షణ ఉంటుందని ప్రధానంగా స్వతంత్ర రాజ్యాధికారం సాధన తోనే దళితులకు బౌషత్ ఉంటుందన్నారు. లేకపోతే బానిసత్వం తప్పదన్నారు.ఈ సంస్మరణ సభ లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి. మోహనరావు, దళిత బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇటికాల.గణేష్, దళిత బహుజన పార్టీ గ్రేటర్ నాయకులు ముక్కా. స్వామిదాస్ మా లమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా. దేవేందరరావు, పార్టీ నాయకులు నిమ్మల. శ్రీహరి, బత్తుల సత్యన్నారాయణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# రేంజ్ రోవర్ ఎస్‌వీ అల్ట్రా ఆవిష్కరణ

విజయవాడ, ఆగష్టు 6, ప్రభాతవార్త : ప్రపంచ ప్రఖ్యాత లగ్జరీ బ్రాండ్ రేంజ్ రోవర్ తమ అత్యంత విలాసవంతమైన మరియు సాంకేతికంగా అత్యాధునిక మోడల్ రేంజ్ రోవర్ ఎస్‌వీ అల్ట్రాను ఆవిష్కరించింది. ప్రపంచంలోనే మొదటి ఎస్‌వీ ఎలక్ట్రోస్టాటిక్ సౌండ్ ఈ కారులో ప్రధాన ఆకర్షణ. దీంతో క్యాబిన్ ఒక సంగీత కచేరీ హాల్‌గా మారుతుంది. దీనికి తోడు బాడి అండ్ సోల్ సీట్లు మరియు సెన్సోరి హాప్టిక్‌ఫోల్ ఫీచర్లతో విలాసం, సాంకేతికత మరియు కళల సమ్మేళనంగా నిలుస్తుందని జేఎల్ఆర్ ఇండియా ఎండి రాజన్ అంబా తెలిపారు.

# గుడివాడలో ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ కొత్త బ్రాంచ్

విజయవాడ, ఆగష్టు 6, ప్రభాతవార్త : ప్రముఖ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ అయిన ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గుడివాడలో కొత్త బ్రాంచ్‌ను ప్రారంభించింది. దీంతో ఆంధ్రప్రదేశ్‌లో సంస్థ బ్రాంచ్‌ల సంఖ్య 15కు చేరింది. ప్రారంభ ఆఫర్‌గా ఆగస్టు 31 వరకు ఉచిత లాగిన్ ఫీజుతో పాటు రూ.50 లక్షల వరకు స్పాట్ లోన్ సాంక్షన్‌ను ప్రకటించింది. గుడివాడలో పెరుగుతున్న గృహ రుణాల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ విస్తరణ చేపట్టినట్లు సంస్థ ఎండీ సీఈఓ పంకజ్ గాడ్గిల్ తెలిపారు.

# ఏఐ ప్లస్ ప్రాజెక్ట్ ట్రస్ట్ ప్లస్‌కు రూ.100 కోట్ల కేటాయింపు

విజయవాడ, ఆగష్టు 6, ప్రభాతవార్త : భారతీయ స్మార్ట్‌ఫోన్ రంగంలో భద్రత, పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ ఏఐ ప్లస్ స్మార్ట్‌ఫోన్ సంస్థ ప్రాజెక్ట్ ట్రస్ట్ ప్లస్ పేరుతో కొత్త కార్యక్రమాన్ని ప్రకటించింది. దేశంలోనే అత్యంత సురక్షితమైన స్మార్ట్‌ఫోన్ ఎకోసిస్టమ్‌ను నిర్మించాలనే లక్ష్యంతో వచ్చే ఐదేళ్లలో ఏటా రూ.20 కోట్లు చొప్పున మొత్తం రూ.100 కోట్లను వెచ్చించనున్నట్లు వెల్లడించింది. ప్రాజెక్ట్ ట్రస్ట్ ప్లస్‌లో పాల్గొనదలచిన వారు మాధవ్ షేత్ ఇన్‌స్టాగ్రామ్ బయోలో ఉన్న లింక్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించింది.

# ఎల్‌జీ శ్రేణిలో కొత్త అల్ట్రాలార్జ్ ఏఐ టీవీలు

విజయవాడ, ఆగష్టు 6, ప్రభాతవార్త : ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ప్రకటించిన 2026 ఏఐ టీవీల శ్రేణి ప్రీమియం విభాగంలో అల్ట్రాలార్జ్ స్క్రీన్లు మినీ ఎల్ఈడీ టెక్నాలజీకి ప్రాధాన్యత ఇచ్చినట్లు సంస్థ తెలిపింది.ఓటీటీ, ప్రత్యక్ష క్రీడలు, గేమింగ్ కోసం భారతీయులు భారీ స్క్రీన్లను కోరుకుంటున్న నేపథ్యంలో క్యూఎన్ఈడి ఈవో మినీ ఎల్ఈడీ శ్రేణిలో 292 సెం.మీ (115 అంగుళాల) ఫ్లాగ్‌షిప్ మోడల్ ప్రధాన ఆకర్షణగా ఎల్‌జీ పేర్కొంది.

## న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు భారీ ఉద్యోగావకాశాలు: క్యాంపస్ డ్రైవ్‌లో 71 మంది ఎంపిక

**మాచర్ల రూరల్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** మాచర్ల పట్టణ సమీపంలోని న్యూటన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ మరోసారి అత్యుత్తమ ప్లేస్‌మెంట్ ఫలితాలతో తన ప్రతిభను చాటుకుంది. కళాశాలలో ఆగస్టు 5న నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో మొత్తం 71 మంది విద్యార్థులు ప్రముఖ సంస్థలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ప్రముఖ ఐటీ రిక్రూట్‌మెంట్ సంస్థ గ్రాడ్ గురు (బ్ల్యు బ్ల్యు)



ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్యాంపస్ డ్రైవ్‌లో ఎంపికైన విద్యార్థులకు వార్షికంగా రూ.6 లక్షల (..6 లిశితి) వేతనం అందనున్నట్లు సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ జున్నా చక్రధర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా. ఎస్.ఎన్.నరసింహారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.నరసింహారావు, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వై.రాజారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఖాసీం, వివిధ విభాగాల హెచ్‌వోడీలు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించి, వారి భవిష్యత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, కళాశాలలో అందిస్తున్న నాణ్యమైన సాంకేతిక విద్య, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అందిస్తున్న ప్రత్యేక శిక్షణ, సమర్థవంతమైన ప్లేస్‌మెంట్ కార్యక్రమాల ఫలితంగానే ఈ విజయాన్ని సాధించగలిగామని పేర్కొంది. భవిష్యత్తులో మరిన్ని ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ సంస్థలను కళాశాలకు ఆహ్వానించి విద్యార్థులకు అత్యుత్తమ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని యాజమాన్యం వెల్లడించింది.

## ఎల్ నినో పరిస్థితుల్లో రైతులు అప్రమత్తంగా ఉండాలి

**మాచర్ల టౌన్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ప్రస్తుతం నెలకొన్న ఎల్ నినో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో పంటల సాగు చేపట్టాలని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పి.వి. సత్యనారాయణ సూచించారు. పల్నాడు జిల్లా మాచర్ల మండలం రాయవరం గ్రామంలో సాగవుతున్న ప్రత్తి పంటతో పాటు ఇతర పంటలను గురువారం పరిశీలించిన ఆయన రైతులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేసిన ఆయన, ఆ వర్షాలు ప్రత్తి పంటకు అనుకూలంగా ఉండి పంట నిలదొక్కుకునే అవకాశం ఉందన్నారు. ఈ ఖరీఫ్‌లో ప్రత్తి దిగుబడులు ఆశాజనకంగా ఉండే అవకాశముందని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రత్తి పంట బెట్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నందున రైతులు ఒక శాతం మల్టీకే లేదా 19:19:19 నీటిలో కరిగే ఎరువును ఐదు రోజుల వ్యవధిలో మూడుసార్లు పిచికారీ చేస్తే మొక్కలు బెట్ట పరిస్థితులను తట్టుకునే సామర్థ్యం పెరుగుతుందని సూచించారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో కురిసే వర్షాల వల్ల శ్రీశైలం జలాశయానికి నీటి ప్రవాహం పెరిగి ఆరుతడి పంటలకు సాగునీరు అందే అవకాశం ఉందని తెలిపారు. రైతులు నిరుత్సాహపడకుండా వరికి బదులుగా కంది, పెసర, మినుము, చిరుధాన్యాలు వంటి ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని కోరారు. అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగిస్తే ఈ ఖరీఫ్‌లో మిర్చి సాగు కూడా లాభదాయకంగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ జి.రామచంద్రరావు, వ్యవసాయ పరిశోధన సహ సంచాలకులు (లాం ఫారం) డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. దుర్గాప్రసాద్, ప్రధాన శాస్త్రవేత్త (మొక్కజొన్న) డాక్టర్ చంద్రమోహన్ రెడ్డి, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. సాంబశివరావు, పల్నాడు జిల్లా ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎం.నగేష్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీ జగదీశ్వర్ రెడ్డి, వ్యవసాయ అధికారి శ్రీమతి డి. పాప కుమారి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం.మార్కండేయులు, బి. చౌదర్ రెడ్డి, రైతు సేవా కేంద్రాల సిబ్బంది ఎం.శివానాయక్, వి. మీనాబాయి, రాయవరం గ్రామ రైతులు పాల్గొన్నారు.



## డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి

### -నిరుద్యోగుల భవిష్యత్తుతో రాజకీయాలు ఆపాలి: పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

**మాచర్ల టౌన్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** డీఎస్సీ నియామకాల్లో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అక్రమాలపై సీబీఐతో సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. డీఎస్సీ నియామకాలలో పారదర్శకత కోరుతూ నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో గురువారం నిరుద్యోగ యువత, విద్యార్థులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని, వారి భవిష్యత్తుతో రాజకీయాలు చేయడం తగదని అన్నారు. డీఎస్సీ నియామకాల వ్యవహారంలో వెలుగుచూసిన అక్రమాలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని, అక్రమాలకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే విద్యాశాఖలో చోటుచేసుకున్న ఈ పరిణామాలకు పూర్తి బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రిలే నిరాహార దీక్షలో తొలి రోజు పాల్గొన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అనంతరం నిమ్మరసం సేవించి తన దీక్షను విరమించారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ యువత, విద్యార్థులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు.



## ఫ్యాక్షన్ గ్రామాల్లో ప్రగతికి పునాదులు..!

### జంగమహేశ్వరపాడు ప్రచారంలో జూలకంటి

మాచర్ల క్రైమ్, ఆగస్టు 6, ప్రభాతవార్త: రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో నియోజకవర్గం పరిధిలో ఉన్న ఫ్యాక్షన్ గ్రామాల్లో ప్రగతికి పునాదులు పడుతున్నాయని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయులు, టీడీపీ యువ నాయకులు గౌతమ్ జూలకంటి చెప్పారు. గురువారం మండల పరిధిలోని జంగమహేశ్వరపాడు, కాకిరాల, మించాలపాడు గ్రామాల్లో కూటమి పార్టీల శ్రేణులు నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం, ప్రతి ఇంటికీ మీ జూలకంటి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రతి ఇంటికి తిరిగి ప్రచారం చేపట్టారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు, అందించిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. గ్రామాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు లింగ బ్రహ్మయ్య, జానకిరామయ్య, మాగులూరి నారయ్య, సింగు నాగేశ్వరరావు, యాగంటి నరేష్, విజయ్, కంఠం బ్రహ్మయ్య, పాశం కొండ, ఆవులు జల్లయ్య, గుమ్మ ఆంజనేయులు, గుమ్మ వెంకటేశ్వర్లు, పాశం అంజి, ఆవుల కొండ తదితరులు పాల్గొన్నారు.



## వైద్య విజ్ఞానానికి నిదర్శనం.. అరుదైన వ్యాధిపై విజయం

### ఎముకల వైద్య నిపుణుడు కృష్ణ సుబ్రహ్మణ్యం

### మధుమేహ బాధితులు రక్తనాళాల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని వాస్కులర్ సర్జన్ దేవేందర్ సింగ్ సూచన

**గుంటూరు మెడికల్, ఆగస్టు6, ప్రభాతవార్త:** అరుదైన జన్యుపరమైన ఎముకల వ్యాధితో బాధపడుతున్న మహిళకు ఎముకల వైద్య నిపుణుడు డాక్టర్ కృష్ణ సుబ్రహ్మణ్యం అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్స చేసి మరోసారి నడిచేలా చేయడంలో విజయవంతమయ్యారు. 2010లో అమర్చిన కృత్రిమ కీలు ప్రమాదంలో దెబ్బతినడంతో, పూర్తిగా స్వదేశీ పరికరాలతో గంటలపాటు శస్త్రచికిత్స నిర్వహించి విరిగిన ఎముకలను పునర్నిర్మించారు. ప్రస్తుతం ఆమె స్వయంగా నడుస్తూ విధులకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఇదే కార్యక్రమంలో యశోద ఆసుపత్రి వాస్కులర్ సర్జన్ డాక్టర్ దేవేందర్ సింగ్ మాట్లాడుతూ, మధుమేహం, అధిక రక్తపోటు, ఊబకాయం కారణంగా రక్తనాళాల వ్యాధులు పెరుగుతున్నాయని హెచ్చరించారు. కాళ్లలో నొప్పి, పాదాలు చల్లబడటం, మానని పుండ్లు, ఉబ్బిన సిరలు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తిస్తే అధునాతన వైద్య విధానాలతో శస్త్రచికిత్స అవసరం లేకుండానే చికిత్స అందించవచ్చని తెలిపారు. మధుమేహ బాధితులు ప్రతిరోజూ పాదాలను పరిశీలించుకోవడం, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవడం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అవయవాలను కాపాడుకోవచ్చని ఆయనపేర్కొన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి మార్కెటింగ్ ప్రతినిధులు వీరంకి వెంకటేశ్వరరావు, తిమోతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దేవేందర్ సింగ్

## పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన అమలులో ఆంధ్రప్రదేశ్ గణనీయ పురోగతి

- నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలి
- రాష్ట్రవ్యాప్త పురోగతిని సమీక్షించిన ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



**విజయవాడ, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన అమలులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామి రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచిందని రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక పథకం అమలు పురోగతిని సమీక్షించేందుకు గురువారం ఆయన ఏపీ డిస్కంల ఛైర్మన్లు, మేనేజింగ్ డైరెక్టర్లు, ఇంధన శాఖ ఉన్నతాధికారులు, ఇతర సంబంధిత అధికారులతో ఉన్నతస్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థల ఏర్పాటు వేగవంతం చేయడం, పరిశుభ్ర ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడం, అర్హులైన లబ్ధిదారులకు కేంద్ర ఆర్థిక సహాయం సకాలంలో అందేలా చూడడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ లక్ష్యాల సాధనకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పీఎం సూర్య ఘర్ పథకం అమలులో దేశంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలవాలని ఆకాంక్షి ంచారు. ఈ నెల 4 నాటికి రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4,11,915 రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో 2,78,438 వ్యవస్థలను జాతీయ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయగా, మరో 1,33,477 వ్యవస్థలను ఎస్సీ/ఎస్టీ యుటిలిటీలెడ్ అగ్రిగేషన్ మోడల్ కింద భౌతికంగా ఏర్పాటు చేసి, జాతీయ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉందన్నారు. ఈ ప్రగతితో ఆంధ్రప్రదేశ్ దేశంలో తొలి నాలుగు రాష్ట్రాల్లో స్థానం సంపాదించిందని పేర్కొన్న ఆయన, ఇదే వేగాన్ని కొనసాగిస్తూ దేశంలోనే తొలి స్థానాన్ని సాధించే దిశగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. రూఫ్‌టాప్ సోలార్ విస్తరణకు తక్కువ వడ్డీతో రుణాలు అత్యంత కీలకమని పేర్కొన్న విజయానంద్, ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే అందుబాటు ధరలో రుణ సౌకర్యాలు కల్పించడం అవసరమన్నారు. అర్హులైన వినియోగదారులు సులభంగా సోలార్ రుణాలు పొందేలా జిల్లా కలెక్టర్లు, లీడ్ బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో డిస్కంలు సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. వెనుకబడిన తరగతుల (బీసీ) కోసం ప్రతిపాదిత యుటిలిటీలెడ్ అగ్రిగేషన్ మోడల్ పురోగతిని కూడా సమావేశంలో సమీక్షి ంచారు. ఈ సమావేశంలో ఏపి ఎస్‌పి డిసిఎల్ ఛైర్మన్– మేనేజింగ్ డైరెక్టర్ ఎల్. శివశంకర్, ఏపి ఇపిడిసిఎల్ ఛైర్మన్– మేనేజింగ్ డైరెక్టర్ ఐ.పృథ్వీతేజ్, ఏపి సిపిడిసిఎల్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ పి.పుల్లారెడ్డి, ఎన్‌ఆర్‌ఇడి క్యాప్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.కమలాకర్ బాబు, ఇతర

## 'ఎన్‌టిఆర్ జిల్లాలో ఎరువుల కొరత లేదు'

**విజయవాడ, ఆగస్టు 6 ప్రభాతవార్త:** ఖరీఫ్‌లో రైతులకు అవసరమైన రసాయనిక ఎరువుల కొరత ఎన్‌టిఆర్ జిల్లాలో లేదని కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా స్పష్టం చేసారు. గురువారం నందిగామ పట్టణంలోని సత్యసాయి ఎరువుల దుకాణంలో గురువారం ఉదయం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసారు. దుకాణంలో రికార్డులు, ఎరువుల స్టాకును పరిశీలించిన ఆయన దుకాణ యజమానుల నుండి పలు వివరాలు సేకరించారు. ప్రభుత్వ నిబంధనలు తూచతప్పకుండా పాటించాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఏపిఏఐయంఎస్ యాప్ ద్వారా రైతులకు అందించిన ఎరువుల వివరాలను పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా ఎరువుల కొరత లేదని, ఎరువుల కోసం రైతులు క్యూలైన్‌లలో నిలబడాల్సిన అవసరం లేదన్నారు. యాప్‌లో నమోదు చేసుకున్న ప్రతిరైతుకు అవసరం మేరకు ఎరువులు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రాఘవాపురంలో సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలను కలెక్టర్ పరిశీలించారు. సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న పంటలను పరిశీలించి రైతులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీఓ ఎ.అనీల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**'సర్' పరిశీలిన:** నందిగామలో జరుగుతున్న 'సర్' కార్యాక్రమాని ్న కలెక్టర్ పరిశీలించారు. ముసాయిదా ఓటరు జాబితా జులై 31వ తేదీ విడుదల చేసామని, ఏదైనా కారణంతో ఓటరు జాబితాలో పేరులేకపోతే అర్హులైన ఓటర్లు నిరాశపడకుండా వెంటనే బిఎల్ఓను సంప్రదించి అవసరమైన ధ్రువపత్రాలతో క్లెయిమ్‌లు, అభ్యంతరాలను ధాఖలు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం నందిగామ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల్లో మధ్యాహ్న భోజనం అమలు తీరును పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ పలు సూచనలిచ్చారు.



ఎరువుల దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న కలెక్టర్ లక్ష్మీశా

## మాజీ సైనికుల పిల్లలు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి

**విజయవాడ, ఆగస్టు 6 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి ఉపకారవేతన పథకం ద్వారా ఉపకారవేతనము పొందేందుకు అర్హత కలిగిన మాజీసైనికుల పిల్లలు దరఖాస్తు చేసుకోవాలని న్యూఢిల్లీలోని కేంద్రీయ సైనిక్‌బోర్డు ఓ ప్రకటనలో తెలిపింది. 2026–27 విద్యాసంవత్సరంలో బిఈ, బిటెక్, యంబిబిఎస్, బిడిఎస్, బిఎడ్, బిబిఏ, బి.ఫార్మసీ, ఎల్ఎల్‌బి, యంబిఏ, యంసిఏ, బిఎస్సీ(నర్సింగ్) తదితర వృత్తివిద్యా కోర్సులో ్ల మొదటి సంవత్సరం చదువుతున్న మాజీ సైనికుల పిల్లలు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. వృత్తివిద్యాకోర్సుల్లో చేరుటకు నిర్వహించిన అర్హత పరీక్షల్లో 60శాతం మార్కులు పొంది ఉండాలని తెలిపారు.

## కృష్ణా జిల్లాలో కుటుంబం ఆత్మహత్యాయత్నం

**విజయవాడ, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లాలో ముగ్గురు ఆత్మహత్యాయత్నం చేయడం కలకలం రేపింది. వీరవల్లి సొసైటీ కార్యదర్శి హేమ, భర్త బాలాజీ, కుమారుడు గురువారం వేకువజామున పురుగుల మందు తాగారు. అపస్మారక స్థితికి వెళ్లే ముందు వీరు బంధువులకు ఫోన్ చేసి చెప్పారు. వారు వెంటనే అక్కడికి చేరుకుని ముగ్గురినీ విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సొసైటీలో అక్రమాలపై విచారణ జరగడమే ఈ ఘటనకు కారణమని పోలీసులు తెలిపారు.

## తల్లిపాలే శిశువుకు తొలి వరం... ఆరోగ్యానికి జీవితాంతం భరోసా

### తల్లిపాల వారోత్సవాల సందర్భంగా లలితా వైద్య విజ్ఞాన సంస్థలో అవగాహన కార్యక్రమం

### గర్భిణీలు, బాలింతలు, కుటుంబ సభ్యులకు వైద్య నిపుణుల సూచనలు

**గుంటూరు మెడికల్, ఆగస్టు6, ప్రభాతవార్త:** తల్లిపాలే శిశువుకు ప్రకృతి ప్రసాదించిన సంపూర్ణ ఆహారమని, పుట్టిన వెంటనే వచ్చే తొలి పాలు శిశువుకు తొలి రక్షణ కవచంగా పనిచేస్తాయని వైద్య నిపుణులు పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా లలిత వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో గర్భిణీలు, బాలింతలు, వారి కుటుంబ సభ్యులకు తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసూతి, స్త్రీరోగ నిపుణురాలు డాక్టర్ ప్రత్యూష లావు మాట్లాడుతూ, పుట్టిన వెంటనే వచ్చే పసుపు రంగు తొలి పాలు శిశువుకు సహజ రోగనిరోధక శక్తిని పెంచే అమూల్యమైన ఆహారమని తెలిపారు. శిశువు ఆకలి సంకేతాలు చూపినప్పుడల్లా లేదా ఏడ్చిన ప్రతీసారి తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. నిర్ణీత సమయాలకు మాత్రమే కాకుండా అవసరమైనప్పుడల్లా తల్లిపాలు ఇవ్వడం వల్ల శిశువుకు తగిన పోషకాహారం అందడంతో పాటు తల్లిలో పాల ఉత్పత్తి కూడా మెరుగుపడుతుందని వివరించారు. మొదటి ఆరు నెలల పాటు తల్లిపాలే శిశువుకు ఏకైక ఆహారంగా ఉండాలని సూచించారు. బాలింతలు పోషకాహారం తీసుకోవడం ఎంతో అవసరమని, ఉద్యోగం చేసే తల్లులు పరిశుభ్రంగా నిల్వ చేసిన తల్లిపాలను శిశువుకు అందించడం ద్వారా కూడా పూర్తి పోషక విలువలు అందించవచ్చని తెలిపారు. తల్లిపాలు తాగిన పిల్లల్లో భవిష్యత్తులో మధుమేహం, అధిక రక్తపోటు, ఊబకాయం వంటి జీవనశైలి సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం తక్కువగా ఉంటుందని పరిశోధనలు సూచిస్తున్నాయని వివరించారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లుల్లో రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గడంతో పాటు ప్రసవానంతరం పెరిగిన బరువు తగ్గడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. చిన్నపిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ భువన మాట్లాడుతూ, శిశువుకు తల్లిపాలు ఇచ్చే సరైన విధానం, పాలిచ్చే భంగిమలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. శిశువు జన్మించిన అర గంటలోపే మొదటి తల్లిపాలు పట్టించడం అత్యంత అవసరమని తెలిపారు. దీనివల్ల తల్లిపాల ఉత్పత్తి త్వరగా ప్రారంభమవడంతో పాటు తల్లి–బిడ్డల మధ్య అనుబంధం మరింత బలపడుతుందని చెప్పారు లలిత నర్సింగ్ కళాశాల విద్యార్థినులు తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ పలకలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. నాటిక ప్రదర్శన ద్వారా ప్రజలకు తల్లిపాల అవసరంపై సందేశాన్ని చేరవేశారు. ఈ కార్యక్రమంలో లలిత వైద్య విజ్ఞాన సంస్థ అధినేత డాక్టర్ పి.వి. రాఘవ శర్మ, డాక్టర్ విజయ, డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, డాక్టర్ అనురాగ్, డాక్టర్ ఉమాశంకర్, డాక్టర్ ప్రత్యూష లావు, డాక్టర్ భువన, నర్సింగ్ సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సంస్థలో ప్రసూతి, స్త్రీరోగ విభాగంతో పాటు చిన్నపిల్లల వైద్య విభాగంలో అత్యాధునిక సదుపాయాలతో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు.



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ లావు ప్రత్యూష

## తల్లిపాల ప్రాధాన్యంపై అవగాహన

**యడ్లపాడు, ఆగస్టు 6 , ప్రభాతవార్త:** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తిమ్మాపురం ఎస్సీ కాలనీలోని అంగనవాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. "తల్లిపాలు – జీవితానికి సుస్థిరమైన ఆరంభం కోసం సమర్థవంతమైన విధానాలను బలోపేతం చేయటం" అనే 2026 సంవత్సర థీమ్‌ను పురస్కరించుకుని ఈ కార్యక్రమం జరిగింది. నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత, ముర్రుపాల అవసరం, తల్లి తీసుకోవాల్సిన పోషకాహారం, బిడ్డకు సరైన పాలు పట్టించే విధానం, తొలి ఆరు నెలలు కేవలం తల్లిపాలే ఇవ్వాల్సిన అవసరం వంటి అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర సువర్ణ కుమారి ఫౌండేషన్ అధ్యక్షురాలు, ఉపాధ్యక్షుడు వై ప్రసాదరావు, అంగనవాడీ కార్యకర్త సీహెచ్ శాంతకుమారి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.



## తల్లిపాలే శిశువుకు తొలి టీకా

### ఐసీడీఎస్ సూపర్‌వైజర్

**యడ్లపాడు, ఆగస్టు 6 , ప్రభాతవార్త:** మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామ పరిధిలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆర్ సాంబ్రాజ్యం, అసిస్టెంట్ ప్రకాష్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పుట్టిన గంటలోపే శిశువుకు ముర్రుపాలు ఇవ్వాలని సూచించారు. ముర్రుపాలు శిశువుకు తొలి టీకాలా పనిచేసి, రోగనిరోధక శక్తిని పెంచి ఆరోగ్యంగా ఎదగడానికి దోహదపడతాయని తెలిపారు. శిశువుకు తొలి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఏడో నెల నుంచి తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం అందిస్తూ రెండేళ్ల వరకు తల్లిపాలను కొనసాగించాలని వివరించారు. దీంతో పిల్లల శారీరక, మానసిక ఎదుగుదల మెరుగుపడుతుందని, మెదడు అభివృద్ధికి కూడా తల్లిపాలు కీలకంగా ఉపయోగ పడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు వివి సుబ్బాయమ్మ, బి కాటేశ్వరి, వి కాటేశ్వరమ్మ, బి అరుణ, ఎస్‌కే ఫాతిమా, ఎస్‌కే జరీనా, డి నర్మద తదితరులు పాల్గొన్నారు.





## ప్రధాని మోడీతో నెట్‌ఫ్లిక్స్ సిఇఒ భేటీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** నెట్‌ఫ్లిక్స్ సీఈవో టెడ్ సారండోస్ భారత ప్రధాని నరేంద్ర మోడీని ఢిల్లీలో కలిశారు. ఆ ఇద్దరూ విస్తృత స్థాయిలో చర్చించుకున్నారు. భారతీయుల స్టోరీటెల్లింగ్ సామర్థ్యాన్ని కూడా డిస్కస్ చేసుకున్నారు. సృజనాత్మకత కలిగిన భారతీయులకు నెట్‌ఫ్లిక్స్ సీఈవో సారండోస్ ఆహ్వానం పలికారు. తమ ఫాట్‌ఫామ్‌ను వినియోగించి అద్భుతమైన కథలను చెప్పాలన్నారు. భారతీయులు ఎటువంటి కథలను చెప్పబోతారో అన్న ఆసక్తితో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. భారత్‌లోకి నెట్‌ఫ్లిక్స్ ప్రవేశించి పదేళ్లు అవుతోంది. సీఈవో టెడ్ సారండోస్ ఇవాళ ప్రధాని మోడీని కలవడం సంతోషంగా ఉన్నట్లు నెట్‌ఫ్లిక్స్ కంపెనీ తన స్టేట్మెంట్‌లో తెలిపింది. భారతీయ మీడియా, ఎంటర్‌టైన్మెంట్ పరిశ్రమను విశ్వస్థాయికి తీసుకెళ్లే అంశాన్ని చర్చించినట్లు చెప్పారు. నెట్‌ఫ్లిక్స్ ఇండియా స్టోరీటెల్లింగ్ ఇనీషియేటివ్‌ను ఆవిష్కరిస్తున్నట్లు ఆ కంపెనీ తెలిపింది. ఐఐసీటీ, ఎన్ఎఫ్‌డీసీతో కలిసి భవిష్యత్తు తరాలకు చెందిన భారత క్రియేటవ్ టాలెం ట్‌ను ప్రోత్సహించనున్నారు. ఇండియా తన రాబోయే రోజుల్లో ఎటువంటి సృజనాత్మకను ప్రదర్శిస్తుందో చూసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు నెట్‌ఫ్లిక్స్ తెలిపింది. భారత మీడియా, ఎంటర్‌టైన్మెంట్ రంగానికి చెందిన సామర్థ్యాన్ని డిస్కస్ చేసినట్లు ప్రధాని మోడీ తెలిపారు. స్టోరీటెల్లింగ్ అంశంలో భారత్‌కు సుసంపన్న సంప్రదాయం ఉందని, అసాధారణ రీతిలో క్రియేటివ్ ట్యాలెంట్ ఉందన్నారు. కాంటెంట్ క్రియేషన్‌లో ఇండియా బలోపతంగా ఉన్నట్లు చెప్పారు.

## ఎటిఎఫ్‌లో ఇథనాల్ కలుస్తున్న వార్తలు అవాస్తవం

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** ఏవియేషన్ టర్బన్ ఫ్యూయల్‌లో ఇథనాల్ కలిపేందుకు ప్రభుత్వం ప్రణాళికలు వేస్తున్నట్లు వచ్చిన వార్తలను పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కొట్టిపారేశారు. అవన్నీ తప్పుడు వార్తలు అని, బాధ్యతారాహితంతో కూడిన వార్తలను నమ్మవద్దు అన్నారు. విమాన ఇంధనంలో ఇథనాల్ కలిపే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద లేదని మంత్రి రామ్మోమన్ నాయుడు తెలిపారు. ఇథనాల్, సస్టేనబుల్ ఏవియేషన్ ఫ్యూయల్ అనేవి రెండూ భిన్నమైనవని, వాటిని కలపరాదు అని మంత్రి తెలిపారు. సస్టేనియబుల్ ఏవియేషన్ ఫ్యూయల్ అనేది అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఇంధమని, ఏసీఏఓ గుర్తింపు దానికి ఉందనన్నారు. చాలా టెస్టింగ్ తర్వాత అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం తయారు చేస్తారన్నారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడాన్ని మానుకోవా లన్నారు. విమాన ప్రయాణికుల్లో గుబులు నింపడం తప్ప ఏమీ లేదన్నారు. ప్రయాణికుల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు.




## రెండేళ్లలో రెండింతల అభివృద్ధి.. రెట్టింపు సంక్షేమం: ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**యడ్లపాడు, ఆగస్టు 6 , ప్రభాతవార్త:** మండలంలోని తుర్లపాడు, సందెపూడి గ్రామాలలో నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. సందెపూడి, తుర్లపాడు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని, ప్రభుత్వ విజయాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రెండేళ్లలోనే రెండింతల అభివృద్ధి, రెట్టింపు సంక్షేమాన్ని సాధించామని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవమే రాష్ట్రానికి బలమని అన్నారు. రాష్ట్రానికి వచ్చిన రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు అమల్లోకి వస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు రూ.7.50 లక్షల కోట్ల ఆదాయం సమకూరుతుందని, దీంతో యువతకు ఉద్యోగాలు, ప్రజలకు మరింత సంక్షేమం అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. నియోజకవర్గంలోని ఎత్తిపోతల పథకాలను ప్రాధాన్యతా క్రమంలో ఆధునికీకరిస్తామని, జల్ జీవన్ మిషన్ (జేజేఎం) ద్వారా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపనున్నట్లు చెప్పారు. త్వరలో మూడు లక్షల కొత్త సామాజిక పింఛన్లు మంజూరు కానున్నాయని, వాటి ఎంపికలో వితంతువులకు తొలి ప్రాధాన్యత కల్పిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## మర్రిపాలెం పీఏసీఎస్‌లో రైతులకు ఎరువులు సిద్ధం

**యడ్లపాడు, ఆగస్టు 6 , ప్రభాతవార్త:** మండల పరిధిలోని మర్రిపాలెం పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేసేందుకు అవసరమైన ఎరువులు సిద్ధంగా ఉన్నాయని సొసైటీ అధ్యక్షుడు రత్తయ్య, సీఈవో గోపీకృష్ణ తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ వ్యవసాయ శాఖకు చెందిన కోఆపరేటివ్ యాప్ ద్వారా రైతుల వివరాలు నమోదు చేసి, యాప్‌లో అనుమతించిన మేరకు ఎరువుల పంపిణీ చేపడతామని వెల్లడించారు. కార్యక్రమంలో ఏవో ఎ హరిప్రసాద్, స్థానిక రైతులు పాల్గొన్నారు.



07-08pg10_07-08pg10.qxd 06/Aug/26 11:22 PM Page 1



# స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో సూరజ్‌కు తొలి స్వర్ణం


సెమ్వాల్ కాంస్యం



**న్యూఢిల్లీ:** ప్రపంచ విశ్వవిద్యాలయ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో సూరజ్ చంద్ భారతదేశానికి తొలి స్వర్ణాన్ని తీసుకొచ్చాడు. గురువారం ముంబైలో జరిగిన ప్రపంచ విశ్వవిద్యాలయ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్న తర్వాత సూరజ్ కుమార్ చంద్ భారతదేశానికి మొట్టమొదటి స్వర్ణ పతక విజేతగా నిలిచాడు. స్వదేశీ ప్రేక్షకుల ముందు పోటీపడిన సూరజ్, గంటా ఐదు నిమిషాల పాటు ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్‌లో హంగేరీకి చెందిన బెనెడెక్ టకాక్స్‌ను 5-11, 11-8, 11-5, 6-11, 11-4 స్కోరుతో ఓడించాడు. సూరజ్ తొలి గేమ్‌ను కోల్పోయి తడబడి ఆరంభం చేసినప్పటికీ, తదుపరి కోలుకుని తర్వాతి రెండు గేమ్‌లను గెలుచుకుని ఆధిక్యం సాధించాడు. ఆ తర్వాత హంగేరి ప్రత్యర్థి నాలుగో గేమ్‌ను 11-6 తేడాతో కైవసం చేసుకుని నిర్ణయాత్మక గేమ్‌కు దారితీశాడు. ఒత్తిడిలోనూ సంయమనం పాటిస్తూ, ఫైనల్ గేమ్‌లో 11-4 తేడాతో ఆధిపత్యం చెలాయించి టైటిల్‌ను కైవసం చేసుకున్న సూరజ్, గత ఎడిషన్‌లో సాధించిన పతకాన్ని మరింత మెరుగుపరుచుకున్నాడు. అలాగే సెమీఫైనల్స్‌లో బెనెడెక్ చేతిలో ఓడిపోయిన ఓం సెమ్వాల్ కాంస్యం కైవసం చేసుకోవడంతో, పురుషుల సింగిల్స్ విభాగంలో భారత్ డబుల్ పోడియంను దక్కించుకుంది. అయితే, మహిళల సింగిల్స్‌లో ఏ భారత క్రీడాకారిణి కూడా రౌండ్ ఆఫ్ 16 దాటి ముందుకు వెళ్లలేదు. నిరుపమ దుబే, షమీనా రియాజ్ మరియు పూజా ఆర్తి రఘు ముగ్గురూ రౌండ్ ఆఫ్ 16 వద్దే నిష్క్రమించారు.

# డబ్ల్యూటిటి ఛాంపియన్స్‌లో శ్రీజ తొలి విజయం




**న్యూఢిల్లీ:** 2026 డబ్ల్యూటిటి ఛాంపియన్స్‌లో శ్రీజ ఆకుల తొలి విజయాన్ని కైవసం చేసుకుంది. అయితే మణికా బాత్రా, మానవ్ థక్కర్, మనుష్ షా ముగ్గురూ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించడంతో, శ్రీజ ఒక్కతే భారత క్రీడాకారిణిగా ఈ టోర్నీలో నిలిచింది. జపాన్‌లోని యోకోహామాలో జరుగుతున్న మొదటి రౌండ్‌లో ఆస్ట్రేలియాకు చెందిన సోఫియా పోల్కనోవాను 3-2 తేడాతో ఓడించి, శ్రీజ ఛాంపియన్స్ ఈవెంట్‌లో తన కెరీర్‌లో తొలి విజయాన్ని నమోదు చేసింది. భారత ప్యాడ్లర్ తన తొలి గేమ్‌ను 911 తేడాతో కోల్పోయినప్పటికీ, పుంజుకుని తర్వాతి మూడు గేమ్‌లను 11-8, 11-6, 12-10 తేడాతో గెలుచుకుని, కేవలం 32 నిమిషాల వ్యవధిలోనే వెనుకబడిన స్థితి నుండి విజయాన్ని నమోదు చేసింది. ఆ తర్వాత, వైల్డ్‌కార్డ్ ద్వారా ప్రవేశించిన బాత్రా, చైనాకు చెందిన రెండో సీడెడ్ కువాయ్ మాన్‌తో ఏమాత్రం పోరాడకుండా 1-11, 7-11, 7-11 తేడాతో ఓడిపోయాడు. పురుషుల సింగిల్స్‌లో కూడా షా, ఠక్కర్‌లకు ఇలాంటి ఫలితమే ఎదురైంది. స్లోవేకియాకు చెందిన డార్కో జోర్గిచ్‌తో హోరాహోరీ పోరులో ఠక్కర్ 2-3 తేడాతో ఓడిపోగా, ఫ్రాన్స్‌కు చెందిన ఆరో సీడ్ అలెక్సిస్ లెబ్రన్ చేతిలో షా 3-0 తేడాతో చిత్తుగా ఓడిపోవడంతో, ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో శ్రీజ ఒక్కరే మిగిలిన భారత ఆటగాడిగా నిలిచింది.

# కొరియా మాస్టర్స్‌లో క్వార్టర్స్‌కు తన్వి

**న్యూఢిల్లీ:** భారత్ టీనేజ్ షట్లర్ తన్వి శర్మ కొరియా మాస్టర్స్ క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లగా, హోరాహోరీ పోరు తర్వాత మరో భారత్ షట్లర్ అన్మోల్ ఖర్బ్ టోర్నీ నుండి నిష్క్రమించింది. కొరియా మాస్టర్స్‌లో మహిళల సింగిల్స్‌లో గురువారం తన్వి శర్మ, అష్మిత చలిహా, రక్షిత రామ్‌రాజ్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోవడంతో ఊపు లభించింది. అయితే అన్మోల్ ఖర్బ్, మరో ఇద్దరు భారత షట్లర్లు అద్భుతమైన ప్రదర్శనల తర్వాత నిష్క్రమించారు. తన్వి శర్మ తోటి భారత క్రీడాకారిణి శ్రియాంశి వలిశెట్టిపై 21-16, 17-21, 21-13 తేడాతో విజయం సాధించి తన ఫామ్‌ను కొనసాగించింది. ఆరంభంలో వెనుకబడిన తన్వి పుంజుకుని తొలి గేమ్‌ను కైవసం చేసుకోగా, శ్రీయాంశి రెండో గేమ్‌ను గెలిచి మ్యాచ్‌ను నిర్ణయాత్మక గేమ్‌కు దారితీసింది. చివరి గేమ్‌లో, విరామం తర్వాత తన్వి పట్టు సాధించి 57 నిమిషాల్లోనే మ్యాచ్‌ను సునాయాసంగా ముగించింది. అలాగే కొరియాకు చెందిన కిమ్ మిన్‌జిపై 21-17, 21-6 తేడాతో ఆధిపత్య విజయం సాధించి అష్మిత చలిహా కూడా ముందంజ వేయగా, జపాన్‌కు చెందిన మనామి సుయిజును 22-20, 21-10 తేడాతో ఓడించిన రక్షిత రామ్‌రాజ్ క్వార్టర్‌ఫైనల్‌కు అర్హత సాధించింది.



అయితే, ఐదవ సీడ్ ఇషారాణి బరువా, మాన్సీ సింగ్ తదుపరి రౌండ్‌కు అర్హత సాధించడంలో విఫలమయ్యారు. కొరియాకు చెందిన కిమ్ మిన్ సన్‌తో జరిగిన హోరాహోరీ పోరులో ఇషారాణి 21-17, 18-21, 19-21 తేడాతో ఓడిపోగా, చైనాకు చెందిన నాల్గవ సీడ్ హాన్ క్వియాన్సీ చేతిలో మాన్సీ 12-21, 21-14, 17-21 తేడాతో పరాజయం పాలైంది. వియత్నాం ఒలింపియన్ వు థి ట్రాంగ్‌తో హోరాహోరీగా జరిగిన పోరులో 21-23, 21-15, 18-21 తేడాతో ఓటమి పాలవడంతో ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లోనే అన్మోల్ ఖర్బ్ ప్రస్థానం ముగిసింది.




# శ్రీలంక సిరీస్‌లో బెంచ్‌కే యంగ్ ప్లేయర్లు

## ఒక్క మ్యాచ్‌లోనూ నో ఛాన్స్

**న్యూఢిల్లీ:** శ్రీలంకతో జరగబోయే కీలక టెస్టు సిరీస్‌లో భారత తుది జట్టు కూర్పుపై స్పష్టత ఇచ్చింది. ఘనమైన ఫామ్‌లో ఉన్నప్పటికీ, జట్టులోని అనుభవజ్ఞుల పోటీ తట్టుకోలేక నలుగురు యంగ్ క్రికెటర్లు బెంచ్‌కే పరిమితం కానున్నారు. కనీసం ఒక్క మ్యాచ్ ఆడే అవకాశం కూడా లభించక, డ్రెస్సింగ్ రూమ్‌తోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడనుంది. శ్రీలంక పర్యటనలో మొదటి టెస్టు కోసం బిసిసిఐ అత్యంత బలమైన ప్లేయింగ్ ఎలెవన్‌ను సిద్ధం చేసింది. అక్కడి స్పిన్ పిచ్‌లు, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పక్కా వ్యూహంతో వెళుతోంది. జట్టు కలయికను సమతుల్యంగా ఉంచాలనే ఉద్దేశంతో అనుభవజ్ఞులైన ఆటగాళ్లకు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించింది. దీంతో జట్టులోకి ఎంపికైన కొందరు యువ ఆటగాళ్లకు నిరాశ తప్పడం లేదు. సీనియర్లు ఫామ్‌లో ఉండటం, ఏ ఒక్కరికీ గాయాలు కాకపోవడంతో తుది జట్టులోకి కొత్తవారికి ప్రవేశం లభించడం దాదాపు అసాధ్యంగా మారింది. ఎలాంటి అవాంఛనీయ మార్పులు లేకపోతే ఈ సిరీస్ పొడవునా నలుగురు ఆటగాళ్లు కేవలం వాటర్ బాయ్ పాత్రకే పరిమితం కావాల్సి వస్తుంది. దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన స్పిన్ బౌలింగ్‌తో ఆకట్టుకున్న మానవ్ సుథార్‌ను బ్యాకప్ స్పిన్నర్‌గా జట్టులోకి తీసుకున్నారు. లంక పిచ్‌లపై భారత ప్రధాన స్పిన్ దళం అనుభవం ముందు అతనికి చోటు దక్కడ దాదాపు అసాధ్యం. తొలి టెస్టులోనే కాకుండా సిరీస్ అంతటా అతనికి బెంచ్ తప్పేలా లేదు. మరోవైపు అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లో రాణిస్తూ ఆల్ రౌండర్ ప్రతిభను చూపించిన సారాంశ్ జైన్ పరిస్థితి కూడా ఇలాగే ఉంది. జట్టులో ఇప్పటికే తుది కూర్పు కుదిరిపోవడంతో ఈ ఇద్దరు స్పిన్నర్లు తమ వంతు అవకాశం వచ్చే వరకు నిరీక్షించక తప్పడం లేదు. ఇక యంగ్ స్పీడ్‌స్టర్ గుర్‌నూర్ బ్రార్ తన వేగంతో సెలక్టర్లను ఆకట్టుకుని జట్టులో చోటు దక్కించుకున్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్ వంటి ప్రపంచ స్థాయి బౌలర్లు జట్టులో ఉండటంతో గుర్‌నూర్‌కు అవకాశం లభించడం కష్టంగా మారింది. పేస్ విభాగంలో గట్టి పోటీ ఉండటంతో అతను మైదానంలోకి దిగే సూచనలు కనిపిస్తుండవు. టాప్ ఆర్డర్ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ పరిస్థితి కూడా భిన్నంగా ఏమీ లేదు. ఓపెనింగ్, మిడిల్ ఆర్డర్‌లో ఇప్పటికే స్టార్ బ్యాటర్లు స్థానాలు ఖాయం చేసుకోవడంతో పడిక్కల్ రిజర్వ్ బెంచ్‌పైనే కూర్చోవాల్సి వస్తుంది. ఎవరైనా ఆటగాడు గాయపడితే తప్ప అతనికి ఆడే ఛాన్స్ రాదు.

# వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు అమానత్, ఆశిష్



**న్యూఢిల్లీ:** ఈ సీజన్‌లోనే అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన భారత క్రీడాకారిణి అమానత్ కంబోజ్, ప్రపంచ అథ్లెటిక్స్ అండర్20 ఛాంపియన్‌షిప్‌లోని మహిళల డిస్కస్ త్రో ఫైనల్‌లో స్థానం దక్కించుకుంది. పురుషుల జావెలిన్ క్వాలిఫికేషన్‌లో ఆశిష్ సైతం ఫైనల్‌కు చేరుకున్నాడు. గురువారం జరిగిన క్వాలిఫికేషన్ రౌండ్‌లో యువ భారత్ ప్లేయర్ కంబోజ్ 52.58 మీటర్ల అత్యుత్తమ త్రోను నమోదు చేసింది. క్వాలిఫికేషన్ స్టాండింగ్స్‌లో ఓవరాల్‌గా ఆరో స్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించింది. పురుషుల జావెలిన్‌లో ఆశిష్ 69.87 మీటర్ల త్రోతో తన క్వాలిఫికేషన్ గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచి ఫైనల్‌కు చేరుకున్నాడు. ఓవరాల్‌గా రెండో స్థానంలో నిలవగా, ధరణిధరన్ 68.07 మీటర్ల ప్రదర్శనతో క్వాలిఫై అయ్యాడు. ఓవరాల్‌గా 12వ స్థానంలో అర్హత సాధించాడు. దక్షిణాఫ్రికా అండర్20 ఛాంపియన్ జాన్‌హెండ్రిక్ హేమన్స్ 76.02 మీటర్ల త్రోతో పురుషుల జావెలిన్ క్వాలిఫికేషన్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. అలాగే పోలాండ్‌కు చెందిన అలెక్సాండర్ వోజ్నా, చైనాకు చెందిన యాంగ్ జావోయి కూడా 69 మీటర్ల మార్కును దాటడంతో, ఫైనల్ హోరాహోరీగా సాగనుంది. మరోవైపు, పురుషుల 800 మీటర్ల పరుగులో, మొగలి వెంకట్రామ్ తన హీట్‌లో 1:52.81 సమయంతో మూడవ స్థానంలో నిలిచి సెమీఫైనల్స్‌కు అర్హత సాధించాడు. అయితే, ఉవిన్ ఆనంద్ 1:52.37 వేగవంతమైన సమయాన్ని నమోదు చేసినప్పటికీ, మరింత వేగవంతమైన క్వాలిఫైయింగ్ హీట్‌లో పోటీపడటం వల్ల సెమీఫైనల్స్‌కు అర్హత సాధించలేకపోయాడు.



# ఎల్ఐసి జూన్ త్రైమాసికంలో 23% లాభాల వృద్ధి

## కొత్తవ్యాపారంలో మెరుగైన లాభదాయకత




**ముంబయి, ఆగస్టు 6:** దేశీయ అతిపెద్ద జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో బలమైన ఆర్థిక ఫలితాలను నమోదు చేసింది. నికర లాభం వార్షిక ప్రాతిపదికన రూ.10,987 కోట్లనుంచి 23 శాతం పెరిగి రూ.13,492 కోట్లకు చేరింది. త్రైమాసికంలో నికర ప్రీమియం ఆదాయం 7 శాతం పెరిగి రూ.1.27 లక్షల కోట్లకు చేరగా, ఇతర ఆదాయం రూ.130 కోట్ల నుంచి రూ.635 కోట్లకు పెరిగింది. పెట్టుబడి ఆదాయం పెరగడం, ప్రీమియం వృద్ధి, కొత్త వ్యాపారంలో మెరుగైన లాభదాయకత సంస్థ పనితీరుకు ప్రధాన బలంగా నిలిచాయి.ఈ త్రైమాసికంలో వాల్యూ ఆఫ్ న్యూ బిజినెస్ విఎన్‌బీ 61 శాతం పెరిగి రూ.3,136 కోట్లకు చేరింది. అలాగే విఎన్‌బి మార్జిన్ 15.4 శాతం నుంచి 22.9 శాతానికి పెరగడం కొత్త పాలసీల లాభదాయకత మెరుగైనట్లు సూచిస్తోంది.మొదటి సంవత్సరం ప్రీమియం ఆదాయం కూడా 22 శాతం పెరిగి రూ.9,217 కోట్లకు చేరడం కొత్త పాలసీల విక్రయాలు బలంగా ఉన్నాయని వెల్లడించింది.సంస్థ ఆర్థిక స్థితి మరింత బలపడగా, సాల్వెన్సీ రేషియో గత ఏడాది 2.17 నుంచి 2.42కు మెరుగుపడి నియంత్రణ సంస్థ నిర్దేశించిన కనీస స్థాయికంటే ఎంతో ఎక్కువగా కొనసాగింది. పాలసీ కొనసాగింపు పరంగా పర్సిస్టెన్సీ రేషియో స్వల్పంగా 70.9 శాతం నుంచి 70.4 శాతానికి తగ్గింది. దీర్ఘకాలికంగా 61వ నెల పర్సిస్టెన్సీ రేషియో 58.3 శాతం నుంచి 61.3 శాతానికి పెరగడం పాలసీదారుల నిలకడ మెరుగుపడినట్లు సూచిస్తోంది. గురువారం ఎల్ఐసీ షేరు 1.39 శాతం తగ్గి రూ.387.55 వద్ద ముగిసింది. గత వారం రోజుల్లో 8.35 శాతం, నెల రోజుల్లో 9.68 శాతం, ఈ ఏడాది ఆరంభం నుంచి 9.11 శాతం, గత ఏడాది కాలంలో 13.18 శాతం మేర షేరు విలువ క్షీణించింది.

# లాభాల్లో ముగిసిన మార్కెట్లు

**ముంబయి, ఆగస్టు 6:** మధ్యప్రాచ్య ఉద్రిక్తతలకు దౌత్యపరమైన ఆశలు, జూన్ త్రైమాసిక కార్పొరేట్ ఫలితాలు అంచనాలకు మించి రావడంతో దేశీయ ఈక్విటీ మార్కెట్లు గురువారం వరుసగా రెండో రోజు లాభాల్లో ముగిశాయి. రోజంతా ఒడిదుడుకుల మధ్య సాగిన ట్రేడింగ్‌లో ప్రభుత్వ రంగ బ్యాంకులు , ఆయిల్ గ్యాస్ షేర్లలో బలమైన కొనుగోళ్లు సూచీలకు మద్దతునిచ్చాయి. మెటల్, ఆటో, ఐటీ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి లాభాలను పరిమితం చేసింది.రిలయన్స్ ఇండస్ట్రీస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లలో నమోదైన ర్యాలీతో నిఫ్టీ 24,600 మార్కును అధిగమించి ముగిసింది. బీఎస్ఈ సెన్సెక్స్ 373.76 పాయింట్లు పెరిగి 78,954.76 వద్ద ముగియగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ50 సూచీ 11.35 పాయింట్లు లాభపడి 24,636 వద్ద స్థిరపడింది. వరుసగా రెండు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ 1.33 శాతం, నిఫ్టీ 1.29 శాతం మేర పెరిగాయి.నిఫ్టీకి రిలయన్స్ ఇండస్ట్రీస్ 3.52 శాతం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2.84 శాతం, ఐసీఐసీఐ బ్యాంక్ 0.51 శాతం లాభాలతో మద్దతు ఇచ్చాయి. బీఎస్ఈ 150 మిడ్‌క్యాప్ సూచీ 0.01 శాతం పెరగగా, బీఎస్ఈ 250 స్మాల్‌క్యాప్ సూచీ 0.25 శాతం లాభపడింది. బీఎస్ఈలో మొత్తం 2,100 షేర్లు లాభాల్లో ముగియగా, 2,191 షేర్లు నష్టపోయాయి. మరో 209 షేర్లలో ఎలాంటి మార్పు నమోదు కాలేదు. కమోడిటీ మార్కెట్‌లో అక్టోబర్ 2026 డెలివరీ బ్రెంట్ క్రూడ్ చమురు ధర బ్యారెల్‌కు 64 సెంట్లు పెరిగి 80.09 డాలర్లకు చేరుకుంది. విదేశీ మారక మార్కెట్‌లో రూపాయి డాలర్‌తో పోలిస్తే స్వల్పంగా బలపడింది. పాక్షికంగా మార్పిడి చేయగల రూపాయి విలువ డాలర్‌కు 95.2450 వద్ద ట్రేడవగా, గత సెషన్ ముగింపు 95.0850గా నమోదైంది. ఎంసీఎక్స్‌లో డిసెంబర్ 4, 2026 డెలివరీ బంగారం ఫ్యూచర్స్ ధర 0.80 శాతం పెరిగి 10 గ్రాములకు రూ.1,50,980కు చేరుకుంది. న్యూలాండ్ ల్యాబొరేటరీస్ షేరు 8.24 శాతం ఎగిసింది.నవీన్ ఫ్లోరిన్ ఇంటర్నేషనల్ 13.27 శాతం భారీ లాభం నమోదు చేసింది.కమ్మిన్స్ ఇండియా 0.70 శాతం క్షీణించింది.జీఎంఎం ఫాడ్లర్ 14.57 శాతం జంప్ చేసింది.బయోకాన్ 2.68 శాతం పెరిగింది.కొల్టేపాటిల్ డెవలపర్స్ 10.10 శాతం ఎగిసింది.గార్వేర్ టెక్నికల్ ఫైబర్స్ 5.16 శాతం లాభపడింది.సయాజీ హోటల్స్ 0.96 శాతం తగ్గింది.వర్ల్‌పూల్ ఆఫ్ ఇండియా 2.07 శాతం పెరిగింది.భారతి హెక్సాకామ్ 2.43 శాతం నష్టపోయింది.






# బ్రిటానియా నికర లాభం రూ.591 కోట్లు

**ముంబయి, ఆగస్టు 6:** ఎఫ్ఎంసీజీ దిగ్గజం బ్రిటానియా ఇండస్ట్రీస్ తొలి త్రైమాసికంలో నికర లాభం వార్షిక ప్రాతిపదికన 13.4 శాతం పెరిగి 521కోట్లనుంచి రూ.591 కోట్లకు చేరుకుంది. మార్కెట్ విశ్లేషకులు అంచనా వేసిన రూ.606 కోట్లతో పోలిస్తే కంపెనీ లాభం తగ్గింది. కంపెనీ కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయం 8.2 శాతం పెరిగి రూ.ఐదువేలకోట్లకు చేరుకుంది. గత ఏడాది ఇదే కాలంలో ఆదాయం రూ.4,622 కోట్లు ఉండగా, విశ్లేషకుల అంచనా రూ.4,999 కోట్లుగా ఉంది. దీంతో ఆదాయం దాదాపు అంచనాలకు అనుగుణంగానే నమోదైంది. కంపెనీ నిర్వహణ లాభం 11 శాతం పెరిగి 757.2 కోట్లనుంచి రూ.840.4 కోట్లకు చేరుకుంది. మార్కెట్ అంచనా రూ.871 కోట్లుగా ఉంది. దీంతో నిర్వహణ లాభం కూడా అంచనాలను అందుకోలేకపోయింది.ఇక ఎబిడిటా మార్జిన్ 16.4 శాతం నుంచి 16.8 శాతానికి పెరిగింది. అంటే 40 బేసిస్ పాయింట్లు మెరుగుపడింది.

# హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ నాలుగో క్లౌడ్ రీజియన్ ప్రారంభం

## భారత్‌లో రూ.20.5 బిలియన్ పెట్టుబడులకు ఊతం




**హైదరాబాద్, ఆగస్టు 6:** భారత్‌లో క్లౌడ్, కృత్రిమ మేధస్సు మౌలిక వసతుల విస్తరణలో భాగంగా మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌లో తన నాలుగో క్లౌడ్ రీజియ న్‌ను ప్రారంభించింది. దేశంలో క్లౌడ్, ఏఐ రంగాల అభివృద్ధికి ప్రకటించిన 20.5 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రణాళికలో ఇది కీలక ముందడుగని కంపెనీ వెల్లడించింది.హైదరాబాద్ క్లౌడ్ రీజియన్‌ను మూడు అందుబాటు జోన్లతో నిర్మించారు. ఏఐ, క్లౌడ్ వర్క్‌లోడ్స్‌కు అత్యంత విశ్వసనీయత, నిరంతర సేవలు అందించే సామర్థ్యం ఏర్పడుతుందని మైక్రోసాఫ్ట్ తెలిపింది. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ హైదరాబాద్ డేటా సెంటర్‌లో జీరోవాటర్ కూలింగ్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది. హైదరాబాద్ రీజియన్ ప్రారంభంతో ప్రస్తుతం మైక్రోసాఫ్ట్ పుణే, చెన్నై, ముంబై, హైదరాబాద్ నగరాల్లో క్లౌడ్ రీజియన్లను నిర్వహిస్తోంది. దీంతో భారత్‌లో అతిపెద్ద హైపర్‌స్కేల్ క్లౌడ్ నెట్‌వర్క్ తమదేనని కంపెనీ పేర్కొంది. జియో భాగస్వామ్యంతో మరో రెండు డేటా సెంటర్లను కూడా నిర్వహిస్తూ దేశీయ క్లౌడ్ సామర్థ్యాన్ని మరింత విస్తరించింది. కొత్త క్లౌడ్ రీజియన్ ద్వారా డేటా ఉత్పత్తి, ప్రాసెసింగ్ జరిగే ప్రాంతాలకు సమీపంలోనే అత్యంత వేగంగా సేవలుఅందించడం సాధ్యమవుతుందని మైక్రోసాఫ్ట్ తెలి మైక్రోసాఫ్ట్ ఇండియా అండ్ సౌత్ ఏషియా అధ్యక్షుడు పునీత్ చందోక్ మాట్లాడుతూ, భారీ స్థాయి క్లౌడ్ మౌలిక వసతులు, భద్రత, నైపుణ్యాభివృద్ధి, సార్వభౌమ క్లౌడ్ సామర్థ్యాలను కలిపి భారత్‌లో ఏఐ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడమే ఈ పెట్టుబడి లక్ష్యమని తెలిపారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14